అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

బుధవారం 25-01-2023 సమగ్ర తెలుగు దినపత్రిక www.navatelangana.com

సంపుటి : 9 సంచిక : 24 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 12 పేజీలు వెల : 6.50



క్రీడాశాఖ కమిటీపై రెజ్లర్ల అసంతృప్తి

- ఏర్పాటు ప్రక్రియలో సంప్రదించలేదు
- రెజ్లర్లు వినేశ్, సాక్షి, బజరంగ్ ట్వీట్లు

వివరాలు ఆటలులో..



ఏం ఒరగబెట్టారు...

దేశాన్ని అప్పులపాలు చేసింది మోడీ ప్రభుత్వమే..

- ఏం చేశారని పాలమూరు నుంచి పోటీ చేస్తారు?
- పాలమూరు -రంగారెడ్డికి జాతీయ హోదా కల్పించారా? : మంత్రి కేటీఆర్

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి పాలమూరు జిల్లాకు మీరు ఏం ఒరగబెట్టారు.. కృష్ణా జలాల్లో ఈ జిల్లాకు దక్కాల్సిన నీటి వాటాలను తేల్చారా..? పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించారా.. అసలు మీరు ఈ జిల్లాకు ఏమి చేశారని ఇక్కడి నుంచి ప్రధాని మోడీని పోటీ చేయించాలని చూస్తున్నారని ఐటీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ బీజేపీని ప్రశ్నించారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం నిర్వహించిన ప్రగతి నివేదన సభలో మంత్రి ప్రసంగించారు.

బీజేపీ అధికారంలో ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు సరిహద్దుల్లో ఉన్న గ్రామాల కోసం పోట్లాడుతుంటే పరిస్థితులను చక్కదిద్దలేని ప్రధాన మంత్రి ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని నిలువరించేందుకు యత్నిస్తున్నారా అని ఎద్దేవా చేశారు. గతంలో ఈ దేశాన్ని 14 మంది ప్రధాన మంత్రులు పరిపాలించిన ...5లో



కివీస్‌పై క్లీన్ స్వీప్

- 3-0తో వన్డే సిరీస్ సొంతం
- శుభ్‌మన్ గిల్, రోహిత్ శతక మోత
- వన్డేల్లో ఐసీసీ వరల్డ్ నం.1 భారత్

వివరాలు ఆటలులో..





అనుకున్న టైంకు సిద్ధం చేయాలి...

నూతన సచివాలయ పనులను పర్యవేక్షించిన సీఎం కేసీఆర్

- ఫిబ్రవరి 17న ఉదయం 11:30 నుంచి 12.30 గంటల మధ్య ప్రారంభం
- ఇద్దరు సీఎంలు, ప్రకాశ్ అంబేద్కర్ రాక



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

నూతన సచివాలయ పనులు కీలకదశకు చేరుకుంటున్నాయి. ముహూర్తం ఖరారు కావడంతో యుద్ధప్రాతిపదికన పనులు సాగుతున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మంగళవారం మధ్యాహ్నం ఏకంగా ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు స్వయానా పనులు తనిఖీ చేశారు. సచివాలయ నిర్మాణ పనులను సాంతం పరిశీలించారు. గ్రౌండ్ నుంచి ఆరో అంతస్తు వరకు సీఎం వెంట పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు, ఇంజినీర్లు ఉన్నారు.

ముహూర్తం

నూతనంగా నిర్మించిన తెలంగాణ సచివాలయ భవన ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 17న ఉదయం 11:30 ...5లో



మానవతావాది చే గువేరా

అమెరికా ఎత్తులను చిత్తు చేస్తున్నాం.. దీనికి క్యూబా ప్రజల ఐక్యతే బలం


- అలైదా గువేరా, ఎస్తెఫానియాకు ఢిల్లీలో ఘనస్వాగతం



న్యూఢిల్లీ: చే గువేరా మానవత్వం కోసం నిలిచారని చేగువేరా కుమార్తె అలైదా గువేరా అన్నారు. వర్ణం, భాష, సంస్కృతి మొదలైన భేదాలు ఉన్నా మనం ఒక్కటే అనే మానవతా భావం ఉండాలని అన్నారు. ప్రపంచంలో ఎలాంటి వ్యవస్థలోనైనా సమానత్వం కోసం నిలబడాలని క్యూబా విశ్వసిస్తుందని నొక్కి చెప్పారు. చేగువేరా కుమార్తె అలైదా గువేరా, మనవరాలు ఎస్తెఫానియాకు ఢిల్లీలో ఘనస్వాగతం లభించింది. మంగళవారం నాడిక్కడ హరి కిషన్ సింగ్ సూర్జిత్ భవన్‌లో జాతీయ క్యూబా సంఘీభావ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సభ జరిగింది. వందలాది మంది 'చే' అభిమానులు విప్లవ గీతాలు ఆలపిస్తూ, నినాదాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. జేఎన్‌యూ, ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన మలయాళీలతో సహా చాలా మంది విద్యార్థులు సూర్జీత్ భవన్‌కు వచ్చి 'చే' కూతురు, మనవరాలిని కలుసుకుని పలకరించారు.

జేఎన్‌యూ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షురాలు ఐషీఘోష్ పుష్పగుచ్ఛాన్ని అలైదా గువేరాకు అందజేశారు. ఈ సందర్భంగా అలైదా కృతజ్ఞతలు తెలుపుతూ అమెరికా నిషేధం కారణంగా క్యూబా అనుభవిస్తున్న సవాళ్లను వివరించారు. క్యూబా అమెరికాతో పోరాడగలుగుతోందనీ, దానికి కారణం ఒక్కటేననీ, క్యూబా ప్రజల ఐక్యత వల్లనే అని ఆమె నొక్కి చెప్పారు. అందుకే క్యూబా ప్రజల ఐక్యతను నాశనం చేసేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని విమర్శించారు. అమెరికా ఆంక్షలను ఎదుర్కోవడానికి, అవసరమైన వస్తువులను దిగుమతి చేసుకోవడానికి క్యూబా భారీ ఖర్చులను చేయాల్సి వస్తుందని అన్నారు. క్యూబాకు సహకరించే అన్ని దేశాలు, వాణిజ్య సంస్థల పట్ల అమెరికా శత్రు వైఖరి అవలంబిస్తోందని పేర్కొన్నారు. క్యూబాకు సరఫరా చేసే నౌకలపై కూడా యునైటెడ్ స్టేట్స్ నిషేధం విధించిందని తెలిపారు. అయితే అమెరికా బెదిరింపులను పట్టించుకోకుండా క్యూబాకు సహకరించే దేశాలు ఉన్నాయనీ, క్యూబా ఆ దేశాలు, సంస్థల పట్ల విధేయతగా ఉంటుందన్నారు. క్యూబా వైద్యులు ఏ దేశానికైనా, ఏ సమయంలోనైనా సేవ చేస్తారని అన్నారు. అమెరికా భయంతో ఐదేండ్ల చిన్నారికి సులువుగా దొరికే మందు ఇవ్వడానికి ఏ దేశం సిద్ధంగా లేదని ఆమె చెప్పారు. 'ది వైర్' ఎడిటర్, ప్రముఖ పాత్రికేయుడు సిద్ధార్థ్ వరదరాజన్ మాట్లాడుతూ జీ-20కి అధ్యక్షత ...5లో

క్యూబాకి ఎల్లప్పుడూ సంఘీభావం



క్యూబా, భారతదేశం మధ్య సంఘీభావాన్ని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గుర్తుచేసుకున్నారు. అలీన ఉద్యమంలో నాయకత్వం గురించి పంచుకున్నారు. ప్రస్తుత మోడీ ప్రభుత్వం అలీన దేశాల సదస్సులో పాల్గొనకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. క్యూబాకి ఎల్లప్పుడూ సంఘీభావంగా ఉంటామన్నారు.

ఐటీ రూల్స్‌లో మార్పులపై మీడియా సంస్థల ఆందోళన

సంబంధిత వర్గాలతో చర్చించకుండా ముందుకు వెళ్లొద్దు : ఐఎన్‌ఎస్



న్యూఢిల్లీ : ఐటీ నిబంధనావళికి సవరిస్తూ మోడీ సర్కార్ విడుదల చేసిన ముసాయిదా ప్రతి మీడియా వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. మోడీ సర్కార్ చర్యను 'ద ఇండియన్ న్యూస్ పేపర్ సొసైటీ' (ఐఎన్‌ఎస్) తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రతిపాదిత సవరణలను వెంటనే నిలుపుదల చేయాలని కేంద్రాన్ని కోరింది. ఏకపక్షంగా నిబంధనల్లో మార్పులు చేయరాదని, సంబంధిత వర్గాలతో చర్చించాకే ముందుకు వెళ్లాలని కేంద్ర ఐటీ మంత్రిత్వశాఖకు తెలిపింది. ఐటీ చట్టాన్ని సవరిస్తూ ...5లో

హాస్టల్ వర్కర్లకు వేతనాలు చెల్లించాలి

- 39 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాల బకాయిలు ఇవ్వాలి : సీఐటీయూ



నవతెలంగాణ బ్యూరో -హైదరాబాద్

పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ల(పీఎంహెచ్)లో పనిచేస్తున్న వర్కర్లకు 39 నెలలుగా వేతనాలు బకాయిపడ్డాయనీ, వాటిని వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీవేజ్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయు) నేతలు టేకం ప్రభాకర్, బి. మధు, కె బ్రహ్మచారితో కలిసి ఆయన గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ డైలీవేజ్ వర్కర్లకు ఎనిమిది నెలల వరకు వివిధ జిల్లాల్లో వివిధ రకాలుగా వేతన బకాయిలున్నాయని తెలిపారు. వారికి రావాల్సిన వేతనాలను తక్షణమే విడుదల చేయాలంటూ పలుమార్లు అధికారులకు విన్నవించామని గుర్తుచేశారు. అధికారుల నిర్లక్ష్యం ఫలితంగానే పీఎంహెచ్‌ఓలలో పనిచేస్తున్న కార్మికులు మంగళవారం నుంచి విధులు బహిష్కరించి ఆందోళనలు నిర్వహిస్తున్నారన్నారు. పెండింగ్ వేతనాల విడుదలతో పాటు ...5లో

ఆస్కార్‌కి ఒక్క అడుగు దూరంలో...

- ఫైనల్ నామినేట్ లిస్ట్‌లో 'నాటు నాటు' సాంగ్‌కి చోటు





వివరాలు సినిమాలో..

బీఆర్‌ఎస్‌ను స్వాగతిస్తాం

రాజకీయాల్లో మార్పులు అవసరం

- తెలంగాణలో మా పాత్ర.. కాలమే నిర్ణయిస్తుంది
- పరిమితమైన లోక్‌సభ స్థానాల్లో పోటీ చేస్తాం
- ఆంధ్రా కంటే తెలంగాణలో పాలన భేష్
- ఏపీలో ఎన్నికల ముందే పొత్తులపై నిర్ణయం : కొండగట్టులో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్



వివరాలు 7లో



కొందరికే ఉపాధ్యాయ బదిలీలు!

ఫిబ్రవరి 1 నాటికి రెండేండ్ల సర్వీసు ఉన్నోళ్లే అర్హులు

- అందరికీ దరఖాస్తు చేసుకునే అవకాశమివ్వని ప్రభుత్వం
- టీచర్లు 8 ఏండ్లు, హెచ్‌ఎంలు 5 ఏండ్లు పనిచేస్తే స్థానచలనం తప్పనిసరి
- మార్గదర్శకాల రూపకల్పనలో విద్యాశాఖ అధికారులు
- అతి త్వరలోనే ఉత్తర్వులు విడుదల



బదిలీకి సంబంధించి రెండేండ్ల కనీస సర్వీసు నిబంధనను సడలించాలని కోరుతూ విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేనకు వినతిపత్రం సమర్పిస్తున్న యూఎస్‌పీసీ నేతలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు రంగంసిద్ధమైంది. ఇప్పటికే షెడ్యూల్ విడుదలైంది. ఇక మార్గదర్శకాల రూపకల్పనలో విద్యాశాఖ అధికారులు తలమునకలయ్యారు. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి ఒకటో తేదీ నాటికి ఒక పాఠశాలలో రెండేండ్ల సర్వీసు నిండిన వారు మాత్రమే బదిలీకి దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని ప్రభుత్వం నిర్ణయించింది. అందరికీ బదిలీ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కూడా కల్పించడంలేదు. అంటే కొందరికే బదిలీలకు దరఖాస్తు చేసుకునే అర్హులుగా ఉన్నారు. దీంతో ఉపాధ్యాయుల ఆశలను ప్రభుత్వం అడియాశలు చేసింది. సోమవారం జిల్లా విద్యాశాఖాధికారులు (డీఈవో)ల సమావేశంలో ముసాయిదా మార్గదర్శకాలను రూపొందించి వారికి ఇచ్చినట్టు తెలిసింది. బదిలీ కోసం దరఖాస్తు చేసుకునే ఉపాధ్యాయులు ఫిబ్రవరి ఒకటో తేదీ నాటికి రెండేండ్ల సర్వీసు ఉండాలని నిర్ణయించింది. ఈ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ యాజమాన్యాల వారీగా నిర్వహించనున్నట్టు ప్రకటించింది. వెబ్‌కౌన్సెలింగ్ ద్వారా బదిలీలుంటాయని స్పష్టం చేసింది. ఎన్‌సీసీ అధికారులకు మాత్రం ఆఫ్‌లైన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించే అవకాశమున్నది. ఈ ఏడాది ఫిబ్రవరి ఒకటి నాటికి ఒక పాఠశాలలో ఐదేండ్ల సర్వీస్ పూర్తి చేసిన ప్రధానోపాధ్యాయులు (హెచ్‌ఎం), ఎనిమిదేండ్లు పూర్తి చేసిన ఉపాధ్యాయులకు తప్పనిసరిగా బదిలీ ఉంటుందని ప్రకటించింది. మూడేండ్లలోపు ఉద్యోగ విరమణ పొందే హెచ్‌ఎంలు, టీచర్లకు బదిలీల నుంచి మినహాయింపు ఇచ్చింది. 50 ఏండ్లలోపు వయసు ఉండి బాలికల ...6లో



ఢిల్లీ మేయర్ ఎన్నిక మళ్లీ వాయిదా

- బీజేపీ, ఆప్ సభ్యుల నినాదాలతో సభలో గందరగోళం

వివరాలు 5లో..

నవతెలంగాణ

మోడల్ స్కూల్ టీచర్ల బదిలీల షెడ్యూల్ ప్రకటించాలి

- మంత్రి సబితకు టీఎంఎస్‌టీఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మోడల్ స్కూల్ టీచర్లకు బదిలీల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్ల సంఘం (టీఎంఎస్‌టీఏ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, ఆర్థిక మంత్రి టి హరీశ్‌రావును మంగళవారం హైదరాబాద్‌లో ఆ సంఘం అధ్యక్షులు భూతం యాకమల్లు, ప్రధాన కార్యదర్శి కె నగేష్ కలిసి వినతిపత్రం సమర్పించారు. పదేండ్లుగా ఒకే పాఠశాలలో పనిచేస్తూ మోడల్ స్కూల్ టీచర్లు కుటుంబాలకు దూరంగా ఉంటూ మానసిక క్షోభకు గురువుతున్నారని తెలిపారు. కొత్త స్కూళ్లలో కొత్త ఉత్సాహంతో పనిచేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఎన్‌టైటిల్ పాయింట్లు చేర్చాలి : టీఆర్‌టీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత బదిలీల్లో ఉపాధ్యాయులు పనిచేసిన మొత్తం సర్వీస్‌కు ఎన్‌టైటిల్ పాయింట్లు ఉండేవనీ, వాటిని ప్రస్తుత మార్గదర్శకాల్లో చేర్చాలని టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేనను ఆ సంఘం అధ్యక్షులు కావలి అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కటకం రమేష్ కలిసి వినతిపత్రం సమర్పించారు. పీఆర్సీ-2020 ప్రకారం కొన్ని గ్రామాలు, పట్టణాలలో విలీనమయ్యాయని తెలిపారు. దీంతో హెచ్‌ఆర్‌ఏ కేటగిరీ మూడు నుంచి రెండులోకి మారాయని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఎన్‌టైటిల్ పాయింట్లు పొందుపరిచేందుకు రెండురకాల దరఖాస్తులను రూపొందించాలని కోరారు.

గురుకుల నోటిఫికేషన్ జారీ చేయాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గురుకుల నోటిఫికేషన్‌ను వెంటనే జారీ చేయాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 12 వేల గురుకుల టీచర్ల పోస్టుల భర్తీ కోసం ఎనిమిది నెలల క్రితం ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చిందని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు రోస్టర్ జాబితా పేరుతో గురుకుల బోర్డ్ అధికారులు నోటిఫికేషన్ జారీ చేయకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దీంతో గురుకుల నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు తీవ్ర నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు.

రిటైర్‌మెంట్ @ 63?
ఏపీ రాష్ట్ర సర్కారు కసరత్తు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు మరోమారు పెరగనుందా? విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఈ ప్రశ్నకు సమాధానం అవుననే! ప్రస్తుతమున్న 62 సంవత్సరాల ఉద్యోగవిరమణ వయసును 63 సంవత్సరాలకు పెంచాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు ఆ వర్గాలు తెలిపాయి. ఈ మేరకు విస్తృతస్థాయిలో కసరత్తు జరుగుతున్నట్టు సమాచారం. అయితే, తుది నిర్ణయం ఇంకా తీసుకోలేదని, న్యాయపరమైన అంశాలతో పాటు, ఇతర విషయాలను పరిగణలోకి తీసుకుని పరిశీలి స్తున్నామని ఉన్నతస్థాయి అధికారి ఒకరు చెప్పారు. 'అన్ని విషయాలను లోతుగా పరిశీలించిన తరువాతే తుది నిర్ణయం ఉంటుంది.' అని ఆయన అన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత 2014 జూన్‌లో ఉద్యోగ విరమణ వయసును 58 నుంచి 60 ఏండ్లకు పెంచుతూ నిర్ణయించగా, జగన్మోహన్‌రెడ్డి సర్కారు 62 ఏండ్లకు పెంచింది. తాజాగా మరో ఏడాది పెంచాలన్న ఆలోచన వెనుక ఆర్థికాంశాలే కీలకమని భావిస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల విరమణ అనంతరం ఉద్యోగులకు కల్పించాల్సిన ప్రయోజనాలు మరో ఏడాది వరకు వాయిదా వేయవచ్చని, దీనివల్ల కొంత మేర ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని అంటున్నారు. అదే సమయంలో నిరుద్యోగుల్లో తీవ్ర వ్యతిరేకత కూడా వచ్చే అవకాశం ఉన్నందున ఆ దిశలో ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందా అన్నది చర్చనీయాంశంగా మారింది.

రాజీనామా చేయాలనుకుంటున్నా

- మహారాష్ట్ర గవర్నర్



ముంబయి : తన పదవికీ రాజీనామా చేయాలనుకు ంటున్నానని మహారాష్ట్ర గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీ ప్రకటించారు. రాజకీయ బాధ్యతల నుంచి వైదొలగాలని భావిస్తున్నట్టు ప్రధానమంత్రి నరేంద్రమోడీకి తెలిపానని కూడా వెల్లడించారు. ఈ విషయాన్ని గవర్నర్ ట్వీట్ ద్వారా తెలిపారు. 'సంఘ సంస్కర్తలు, వీర యోధులు పుట్టిన గడ్డ మహారాష్ట్ర లాంటి గొప్ప రాష్ట్రానికి రాజ్య సేవకుడి (గవర్నర్)గా సేవలందించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. ఈ మూడేళ్లలో రాష్ట్ర ప్రజల నాపై చూపించిన ప్రేమ, అభిమానాన్ని నేను ఎన్నటికీ మర్చిపోను. ఇటీవల ప్రధాని ముంబయి పర్యటనకు వచ్చిన సమయంలో ఆయనతో ఓ విషయాన్ని పంచుకున్నా. అన్ని రాజకీయ బాధ్యతల నుంచి వైదొలగాలని అనుకుంటున్నట్టు చెప్పాను. నా శేష జీవితాన్ని పుస్తకాలు చదవడం, రాయడం, ఇతర వ్యాపకాలతో గడపాలనుకుంటున్నా. ప్రధాని మోడీ నాపై ఎప్పుడూ అభిమానం చూపిస్తారు. ఈ విషయంలోనూ అలాగే స్పందిస్తారని ఆశిస్తున్నా" అని కోశ్యారీ వెల్లడించారు. మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత కోశ్యారీ అనేకసార్లు వివాదాల్లో చిక్కుకున్నారు. 2019లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తర్వాత దేవేంద్ర ఫడణవీస్‌తో తెల్లవారుజామునే ప్రమాణస్వీకారం చేయించడం, మహా వికాస్ అఘాడీ కూటమి ప్రభుత్వం నామినేట్ చేసిన 12 మంది ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను తిరస్కరించడం వంటి ఘటనలతో వార్తల్లో నిలిచారు.ఇటీవల కూడా యోధుడు ఛత్రపతి శివాజీపై వ్యాఖ్యలు చేసి తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నారు.

దగ్గు సిరప్ సంస్థలపై డబ్ల్యుహెచ్ఓ దర్యాప్తు



జెనీవా : చిన్నారుల మృతికి కారణమైన దగ్గు సిరప్‌ల తయారీ సంస్థల మధ్య ఏదైనా సంబంధం ఉందా అనే విషయం ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) దర్యాప్తు చేపడుతోంది. ఈ మేరకు చర్యలు చేపట్టాల్సిందిగా ఆయా దేశాలను ఆదేశించినట్టు మంగళవారం సంబంధిత అధికారులు తెలి పారు. చిన్నారుల మరణాలు జరగకుండా నిరోధించాల్సిన బాధ్యత ఉందని డబ్ల్యుహెచ్ఓ అధికారులు తెలిపారు. భారత్, ఇండోనేషియాల్లో తయారైన దగ్గు సిరప్‌ల కారణంగా మూడు దేశాల్లో 300 మందికి పైగా చిన్నారులు మరణించిన సంగతి తెలిసిందే. గాంబియా, ఉజ్బెకిస్తాన్, ఇండోనేషియా దేశాల్లో ఈ మరణాలు నమోదయ్యాయి. భారత్, ఇండోనేషియాలో తయారైన ఆరు ఔషధ కంపెనీలతో ఈ మరణాలు ముడిపడి ఉన్నాయనీ, దీంతో ఈ కంపెనీల మధ్య ఏదైనా సంబంధం ఉందా అని దర్యాప్తు నిర్వహిస్తున్నారు. జులై 2022లో గాంబియాలో మొదటగా మరణాలు నమోదయ్యాయి. కంబోడియా, ఫిలిప్పీన్స్, తూర్పు తైమూర్, సెనెగల్ నాలుగు దేశాలకు ఈ విచారణను విస్తరించినట్టు ఆరోగ్య సంస్థ తెలిపింది. నాసిరకం మందులు నిర్మూలించేందుకు, నియంత్రించేందుకు తనిఖీలు ప్రారంభించాలని ఆయా దేశాల ప్రభుత్వాలకు ప్రపంచ ఔషధ పరిశ్రమ పిలుపునిచ్చింది.

ఉపాధ్యాయుల పోరాట ఫలితంగానే ప్రభుత్వంలో కదలిక

టీఎస్‌యూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మాణిక్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో విస్తృత ప్రచారం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉపాధ్యాయులు చేసిన పోరాట ఫలితంగానే ప్రభుత్వంలో కొంత కదలిక వచ్చి బదిలీలు, ఉద్యోగోన్నతుల షెడ్యూల్ విడుదలవుతుందని టీఎస్‌యూటీఎఫ్ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి మాణిక్‌రెడ్డి అన్నారు. బయట ఉపాధ్యాయులు చేసే పోరాటాలకు మద్దతుగా శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకలు ఉండాలని చెప్పారు. మాణిక్‌రెడ్డి హైదరాబాద్ జిల్లాలోని నాంపల్లి, ముషీరాబాద్ మండలాల్లో మంగళవారం విస్తృతంగా పర్యటించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి తోడు తననూ శాసనమండలికి పంపితే ఉపాధ్యాయులు పిలిస్తే పలికే వాడిగా ఉంటానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. టీఎస్‌యూటీఎఫ్‌గా ఈ ఎమ్మెల్సీ ఎన్నికలను ఉద్యమంలో భాగంగానే చూస్తామని, విద్యారంగానికి సంబంధించిన విస్తృతమైన చర్చలు జరిగి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపయోగపడాలని కోరుకుంటున్నామని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సింహాచలం, జిల్లా అధ్యక్షుడు రాజారావు, ప్రధాన కార్యదర్శి శ్యామ్‌సుందర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు నరసింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శులు మధుసూదన్‌రావు, విశాలి, మండల నాయకులు సంజీవ, వంశీ, మాలతి, స్వరూప, సీనియర్ నాయకులు దేవదాను, అప్పారావు, ఉమావాణి తదితరులు పాల్గొన్నారు.

విప్లవాన్ని క్యూబా ఎప్పటికీ విడిచిపెట్టదు

మిగ్యుల్ డియాజ్ కానెల్

బ్యూనస్ ఎయిర్స్ : తమ దేశం ఎప్పటికీ విప్లవాన్ని విడిచిపెట్టదని, బెదిరింపులకు భయపడదని క్యూబా అధ్యక్షుడు మిగ్యుల్ డియాజ్- కానెల్ పేర్కొన్నారు. అర్జెంటీనా శాసనసభ్యులు, రాజకీయ, సామాజిక, కార్మిక, మరియు సంఘీభావ సంస్థల ప్రతినిధులతో రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో నిర్వహించిన సమావేశంలో డియాజ్ కానెల్ వ్యాఖ్యానించారు. సామ్రాజ్యవాద దురాక్రమణల ను ఎదుర్కొంటూనే తమకు సహకరిస్తున్న తమ సోదరులకు కృతజ్ఞతలని అన్నారు.

పరాజయాన్ని అంగీకరించదని ఎప్పటికీ తల వంచదని చెప్పారు. సామ్రాజ్య వాద దురాక్రమణలను ఎదుర్కోవడంలో తమ దేశానికి సహకరిస్తున్న తమ సోదరులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. తాము గెలవడానికి, మెరుగైన ప్రపంచాన్ని స్థాపించడానికి పోరాడుతూనే ఉంటామని, ఇందుకు మీ సహకారం కావాలని అన్నారు. మంగళవారం జరిగిన కమ్యూనిటీ ఆఫ్ లాటిన్ అమెరికన్ అండ్ కరేబియన్ స్టేట్స్ (సిఇఎల్‌ఎసి) దేశాల 7వ సదస్సులో...ప్రాంతీయ సమైక్యత, భిన్నత్వంలో ఏకత్వం, అలాగే ఈ ప్రాంతాన్ని పీస్ జోన్'గా ప్రకటించడాన్ని సమర్థించారు. తమ దేశంపై అమెరికా విధించిన నిర్బంధాన్ని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న దేశాల జాబితాలో చేర్చడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ సదస్సులో సామ్రాజ్యవాద ఆంక్షలను అధిగమించేందుకు చర్యలను ప్రతిపాదిం చాలని సూచించారు. మనల్ని మనం విముక్తి చేసుకోవాలని, సామాజిక ఉద్యమాల్లో ప్రజల క్రియాశీల భాగస్వామ్యాన్ని సాధించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

విచారణకు హాజరు కాని అవినాష్‌రెడ్డి

ఐదు రోజులు సమయం కావాలని లేఖ

- పులివెందుల్లోనే సీబీఐ బృందం
- ఎంపీని అరెస్టు చేస్తారంటూ వదంతులు

కడప : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మంగళవారం విచారణకు హాజరు కావాలని సీబీఐ అధికారులు సోమవారం నోటీసులు ఇచ్చినా కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి హాజరు కాలేదు. బిజీ షెడ్యూల్ కారణంగా విచారణకు హాజరు కాలేకపోతున్నానని, ఐదు రోజుల తర్వాత విచారణకు వస్తానని సీబీఐకి ఆయన లేఖ రాశారు. దీనిపై సీబీఐ అధికారులు ఏ విధంగా స్పందిస్తారనే ఉత్కంఠ నెలకొంది. సీబీఐ బృందం పులివెందుల్లోనే మకాం వేసి దర్యాప్తు కొనసాగిస్తోంది. హైదరాబాద్ నుంచి సీబీఐ ప్రత్యేక బృందం ఒకటి పులివెందులకు రానుందనే ప్రచారం తో రాజకీయ వాతావరణం ఒక్క సారిగా వేడెక్కింది. ఐదు రోజుల పాటు సమయం ఇవ్వకుండా విచారణకు తప్పనిసరిగా హాజరు కావాలనే పేరుతో పిలిచి అరెస్టు చేస్తారనే ప్రచారనే ప్రచారంతో అధికార వైసిపిలో ఉత్కంఠ రాజ్యమేలుతోంది. అవినాష్‌రెడ్డికి సిబిఐ నోటీసులు ఇవ్వడం, ఆయన తండ్రి వైఎస్ భాస్క రరెడ్డి కోసం ఆరా తీయడం, భాస్కర రెడ్డి అందుబాటులో లేక పోవడంతో చర్చనీయాంశంగా మారింది. కేసు హైదరాబాద్‌కు మారాక వివేకా కేసు దర్యాప్తును సిబిఐ వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో సిబిఐ బృందం కిందిస్థాయి నిందితులను కొందరిని విచారించడం, మరికొందరిని అరెస్టు చేయడం, అప్రూవర్‌గా మార్చడం, పలువురు నిందితులను కోర్టుకు హాజరు పర్చడం తెలిసిందే. తాజా విచారణ నేపథ్యంలో అవినాష్‌రెడ్డిని, ఆయన తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డిని విచారణకు పిలవడంతో దర్యాప్తు కీలక దశకు చేరుకున్నట్టు భావిస్తున్నారు.

బ్రెజిల్, అర్జెంటీనాల ఉమ్మడి కరెన్సీ చొరవను స్వాగతించిన వెనెజులా



కారకాస్ : బ్రెజిల్, అర్జెంటీనాలు ఉమ్మడి కరెన్సీ చొరవను వెనెజులా అధ్యక్షుడు నికోలస్ మదురో స్వాగతించారు. ఈ చొరవ లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాల స్వాతంత్ర్యం, ఐక్యత మరియు విముక్తికి చిహ్నమని ప్రకటించారు. దక్షిణ అమెరికా కోసం ఉమ్మడి కరెన్సీని రూపొందించడానికి చర్యలు తీసుకుంటామని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డసిల్వా, అర్జెంటీనా అధ్యక్షుడు అల్బెర్టో ఫెర్నాండేజ్‌లు సోమవారం ప్రకటించారు. వెనెజులా సిద్ధంగా ఉందని, లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాల కోసం కరెన్సీని సృష్టించే చొరవకు మద్దతు ఇస్తున్నామని తాను ప్రకటిస్తున్నానని అన్నారు. మంగళవారం అర్జెంటీనా రాజధాని బ్యూనోస్ ఎయిర్స్‌లో నిర్వహించే సిఇఎల్‌ఎసి 7వ సదస్సు శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతున్న దేశాధినేతలకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గ్రేట్ మార్చ్‌లో భాగంగా వీధుల్లో నిరసన చేపట్టిన వేలాది మంది ప్రజలను మదురో అభినందించారు. వెనెజులాపై అమెరికా విధిస్తున్న ఏకపక్ష నిర్బంధ చర్యలను వ్యతిరేకిస్తూ సోమవారం గ్రేట్ నేషనల్ మార్చ్ చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రజలు న్యాయమైన కారణంతో ర్యాలీ చేపట్టారని అన్నారు. వెనెజులాపై విధిస్తున్న ఆర్థిక సామాజిక ఆంక్షలకు వ్యతిరేకంగా, మా మాతభూమిపై నేరారోపణలు, హింసకు వ్యతిరేకంగా ఈ రోజు దేశ ప్రజలంతా ఐక్యతను సాధించడానికి శాశ్వతంగా ఉద్యమించాలని తాను పిలుపునిస్తున్నానని అన్నారు. ప్రతి ఏడాది జనవరి 23న సైనిక నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రజల- సైనిక తిరుగుబాటు చారిత్రక మేల్కొలుపుగా నిలుస్తుందని అన్నారు. అలాగే అమెరికా సామ్రాజ్యవాదం, దాని ఓటమి పాలైన తిరుగుబాటుకు వ్యతిరేకంగా వెనెజులా ప్రజలు సాధించిన విజయాన్ని కూడా గుర్తు చేస్తుందని అన్నారు.

కుప్పకూలిన నాలుగంతస్థుల బిల్డింగ్..

- శిథిలాల కింద పదుల సంఖ్యలో..!



లక్నో: ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోలో మంగళవారం సాయంత్రం ఘోరం జరిగింది. నాలుగు అంతస్తుల భవనం ఒకటి కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదంలో అరవై మంది దాకా శిథిలాల కింద చిక్కుకున్నట్టు సమాచారం. ఇప్పటికే మూడు మృతదేహాలను సహాయక బృందాలు వెలికితీశారు. వజీర్ హసన్‌గంజ్ రోడ్‌లోని ఓ నివాస సముదాయం మంగళవారం సాయంత్రం కుప్పకూలింది. ఒక్కసారిగా భవనం కూలిందని ప్రత్యక్ష సాక్ష్యులు చెప్తున్నారు. ప్రమాదం గురించి సమాచారం అందుకోగానే.. పోలీసులు, సహాయక సిబ్బంది హుటాహుటినా ఘటనా స్థలానికి చేరుకున్నారు. శిథిలాల కింద పదుల సంఖ్యలో చిక్కుకున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం అక్కడ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. మంగళవారం ఉత్తరాఖండ్ కేంద్రంగా ఢిల్లీ, ఎన్సీఆర్ చుట్టుపక్కల ప్రాంతాల్లో భూమి భారీగా కంపించిన సంగతి తెలిసిందే. రిక్టర్ స్కేల్‌పై 5.8 తీవ్రతే అయినా.. ప్రకంపనలు మాత్రం భారీగా ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ ప్రకటించింది. ఈ తరుణంలో ఈ ప్రకంపనలకు, ఈ పాత బిల్డింగ్ కూలిపోవడానికి సంబంధం ఉందా? అనే కోణంలో అధికారులు సమీక్షిస్తున్నారు. మరోవైపు సిలిండర్ పేలుడుతోనే భవనం కూలిందన్న చర్చా అక్కడ నడుస్తోంది. ప్రమాదానికి గల కారణాలపై స్పష్టత రావాల్సి ఉంది. వజీర్ హసన్‌గంజ్ రోడ్, హజ్రత్‌గంజ్ ప్రాంతమంతా పాత భవనాలకు నిలయం. ప్రస్తుతం కుప్పకూలిన భవనాన్ని అలయా అపార్ట్‌మెంట్స్ భవనంగా తెలుస్తోంది. సహాయక చర్యల నేపథ్యంలో అక్కడ హాహాకారాలు వినిపిస్తున్నాయి. నష్టం వివరాలు తెలియాల్సి ఉంది.

శ్రద్ధా హత్య కేసు..చార్జిషీట్‌లో షాకింగ్ ట్విస్ట్

న్యూఢిల్లీ : యావత్తు దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిన శ్రద్ధా హత్య కేసులో ఆరు వేల పేజీల భారీ ముసాయిదా చార్జిషీట్‌ను తయారు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ చార్జిషీట్‌లో నిందితుడు అఫ్తాబ్ పూనావాలా శ్రద్ధా తన బాయ్‌ఫ్రెండ్‌ని కలిసినందుకే హతమార్చడని పోలీసులు చార్జిషీట్‌లో పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. ఈ మేరకు సుమారు 6,629 పేజీల చార్జీషీట్‌లో శ్రద్ధా తన స్నేహితుడిని కలుసుకోవడానికి వెళ్లిందన్న కోపంలోనే అఫ్తాబ్ ఈ దారుణమైన ఘటనకు పాల్పడినట్టు పోలీసులు పేర్కొన్నారు. అఫ్తాబ్‌కి శ్రద్ధా తన స్నేహితుడిని కలవడం నచ్చలేదనీ, పైగా ఆ విషయమై తీవ్ర ఆందోళన చెందినట్టు నివేదికలో తెలిపారు. దీంతోనే ఆమెను అంత క్రూరంగా చంపేశాడని చార్జిషీట్‌లో పేర్కొనట్టు జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మీను చౌదరి వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఢిల్లీలోని మెహ్రౌలీలో ఉండే అఫ్తాబ్ తన భాగస్వామి శ్రద్ధావాకర్‌ని హత్య చేసి, 36 ముక్కలుగా నరికి వేర్వేరు ప్రాంతాల్లో పడేశాడు. ఆ తదనంతరం శ్రద్ధా కనపడకపోవడం, ఆ విషయాన్ని స్నేహితులు శ్రద్ధా తండ్రికి చెప్పడంతో.. ఆయన ఫిర్యాదు మేరకు అఫ్తాబ్‌ని అరెస్టు చేసి పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

సున్నితమైన నివేదికలను కొలీజియం బయటపెట్టడం
అత్యంత ఆందోళనకరం : న్యాయ శాఖ మంత్రి



న్యూఢిల్లీ: సున్నితమైన నివేదికలను కొలీజియం బయటపెట్టడం అత్యంత ఆందోళన కరమని కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. సుప్రీంకోర్టు కొలీజియం తీరుపై కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ), రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ (రా) సమర్పించిన సున్నితమైన నివేదికలను కొలీజియం బయట పెట్టడం అత్యంత ఆందోళనకరమని తెలిపారు. నిఘా వ్యవస్థ అధికారులు దేశం కోసం గోప్యంగా ఉంటూ పని చేస్తారని, వారు ఇచ్చే నివేదికలను బయటకు వెల్లడించే విషయంలో కొలీజియం భవిష్యత్తులో ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. దీనిపై తాను సరైన విధానంలో స్పందిస్తానని చెప్పారు. న్యాయమూర్తుల నియామకాల విషయంలో ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు కొలీజియం మధ్య ఘర్షణ వాతావరణం కొనసాగుతున్నది. సుప్రీంకోర్టు కొలీజియం తీర్మానాలు కొన్ని ఇటీవల బహిర్గతమయ్యాయి. హైకోర్టు న్యాయమూర్తుల నియామకాల కోసం సుప్రీంకోర్టు సిఫారసు చేసిన కొందరికి సంబంధించిన రా, ఐబీ నివేదికలు వీటిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఓ వార్తా సంస్థ మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం, కిరణ్ రిజిజు మాట్లాడుతూ, హైకోర్టు న్యాయమూర్తుల నియామకంపై రా, ఐబి ఇచ్చిన రహస్య నివేదికలను బయటపెట్టడం తీవ్ర ఆందోళనకరమని తెలిపారు. దీనిపై తాను సకాలంలో సరైన విధంగా స్పందిస్తానని చెప్పారు. న్యాయమూర్తులు ఎన్నికలను ఎదుర్కొనవలసిన అవసరం ఉండదని, వారిపై బహిరంగ తనిఖీ ఉండదని, అయినప్పటికీ ప్రజలు వారిని గమనిస్తూనే ఉంటారని, వారు ఇచ్చే తీర్పులనుబట్టి వారిని మదింపు చేస్తారని అన్నారు. "ప్రజలు మిమ్మల్ని మార్చలేరు. కానీ మీ తీర్పులను గమనించి, అభిప్రా యాలను ఏర్పరచుకుంటారు" అన్నారు సామాజిక మాధ్య మాల శకంలో దేనినీ దాచలేమని చెప్పారు. కొందరు ఆరోపిస్తున్న ట్లుగా ప్రభుత్వం, న్యాయ వ్యవస్థ మధ్య మహాభారత యుద్ధం జరగడం లేదన్నారు. చర్చలు, సంభాషణలు లేకపోతే ప్రజా స్వామ్యం ఎలా అవుతుందని ప్రశ్నించారు.

వసంత పంచమికి
ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

- బాసరకు 88, వర్గల్‌కు 20 బస్సుల ఏర్పాటు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వసంత పంచమి సందర్భంగా యాత్రీకుల కోసం 108 ప్రత్యేక బస్సులను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్‌ఆర్టీసీ) ఏర్పాటు చేసింది. నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసరకు 88 బస్సులు, సిద్దిపేట జిల్లాలోని వర్గల్‌కు 20 ప్రత్యేక బస్సులను నడపనుంది. బుధ, గురువారాల్లో ఈ బస్సులు తిరుగుతాయి. హైదరాబాద్ ఎంజీబీఎస్ నుంచి బాసరకు 21, జేబీఎస్ నుంచి 12, నిజామాబాద్ నుంచి 45, హన్మకొండ నుంచి 5, కరీంనగర్ నుంచి 4, జగిత్యాల నుంచి ఒక బస్సును ఏర్పాటు చేశారు. వర్గల్‌కు సికింద్రాబాద్(గురుద్వారా) నుంచి ప్రతి అరగంటకో బస్సు నడిచే విధంగా టీఎస్‌ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేశారు. సికింద్రాబాద్ గురుద్వారా నుంచి 10, జేబీఎస్ నుంచి 6, గజ్వేల్, సిద్దిపేట రెండేసి బస్సులను నడుపుతున్నారు. ఈ నెల 26న వసంత పంచమి సందర్భంగా ఈ ఏర్పాట్లు చేసినట్టు టీఎస్‌ఆర్టీసీ చైర్మెన్, బాజిరెడ్డి గోవర్దన్, మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉందనీ, దానికోసం టీఎస్‌ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్‌లో ఇతర వివరాలు చూడొచ్చని తెలిపారు.

'వందే భారత్' ఎలా ఉంది?

- ప్రయాణీకులతో ద.మ.రైల్వే జీఎమ్

అరుణ్ కుమార్ జైన్ మాటామంతి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణ అనుభవాలను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ ప్రయాణీకుల నుంచి అడిగి తెలుసుకున్నారు. రైలులో సౌకర్యాలు ఎలా ఉన్నాయి? ప్రయాణం సుఖవంతంగా ఉందా? ఆహారం నాణ్యంగా ఉందా? రైలులో ఇంకా ఎలాంటి సౌకర్యాలు కోరుకుంటున్నారు? వంటి పలు అంశాలను ఆయన నేరుగా ప్రయాణీకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విజయవాడ నుంచి సికింద్రాబాద్‌కు వందేభారత్‌లో ప్రయాణించారు. ఆయనతోపాటు సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ ఎ.కె.గుప్తా, ఇతర సీనియర్ అధికారులు కూడా ఉన్నారు. అలాగే రైలులోని ఆన్-బోర్డు సిబ్బందితో కూడా సంభాషించారు. భద్రతా సౌకర్యాలు, క్యాటరింగ్ ఏర్పాట్లు పరిశీలించారు. ఖమ్మం-వరంగల్ స్టేషన్ల మధ్య ఆయన ఇంజిన్‌లో ప్రయాణిస్తూ ట్రాక్‌ను పరిశీలించారు. సెమీ హైస్పీడ్ రైళ్లలో లోకో పైలట్లు, ఇతర సిబ్బంది అనుసరిస్తున్న భద్రతా విధానాలను తెలుసుకున్నారు. సెక్షన్ సిగ్నల్ వ్యవస్థ, ట్రాక్ సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రయాణీకుల నుంచి మంచి స్పందన లభించిందనీ, వారు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు.

రూట్ల క్రమబద్ధీకరణకు
ఐఎస్‌బీతో టీఎస్‌ఆర్టీసీ ఒప్పందం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రూట్ల క్రమబద్ధీకరణ, లాభాల గరిష్ఠీకరణపై డేటా విశ్లేషణ కోసం ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బీ)తో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్‌ఆర్టీసీ) అవగాహనా ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్‌లోని ఐఎస్‌బీ క్యాంపస్‌లో మంగళవారం టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐఎస్‌బీ డీన్ ప్రొఫెసర్ మదన్ పిల్లుట్ల సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఐఎస్‌బీ డేటా సైన్స్ విభాగ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనీష్ గంగ్వార్, టీఎస్‌ఆర్టీసీ ఐటీ చీఫ్ ఇంజనీర్ రాజశేఖర్‌లు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ డేటా విశ్లేషణ వల్ల సంస్థ పనితీరు మరింత మెరుగవుతుందని చెప్పారు. ఈ విధానం ఇతర ప్రజా రవాణా సంస్థలకు రోల్ మోడల్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టీఎస్‌ఆర్టీసీ 10 వేల బస్సులతో రోజుకు 35 లక్షల మంది ప్రయాణీకులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చుతున్నదని చెప్పారు. ప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షితమైన, మెరుగైన సేవలందిస్తోన్న టీఎస్‌ఆర్టీసీతో కలిసి పనిచేయడం గొప్ప అనుభవమని ఐఎస్‌బీ డీన్ ప్రొఫెసర్ మదన్ పిల్లుట్ల అన్నారు. టీఎస్‌ఆర్టీసీ రవాణా వ్యవస్థని పటిష్ఠ పరచడానికి డేటా విశ్లేషణ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో టీఎస్‌ఆర్టీసీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) డాక్టర్ వీ రవిందర్, ఈడీ(ఆపరేషన్స్) పీవీ మునిశేఖర్, సీటీఎం జీవన్ ప్రసాద్, సీఎస్‌వో విప్లవ్, కన్సల్టెంట్‌లు ముకుంద్, దీప, ఐఎస్‌బీ నుంచి మధు విశ్వనాథన్, సుధీర్ ఓలేటి, కుమార గురు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

రన్నింగ్ క్వాలిఫై అభ్యర్థులకు మెయిన్స్‌కు అవకాశం కోసం
ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల ఆందోళన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రన్నింగ్ క్వాలిఫై అయిన అభ్యర్థులకు మెయిన్స్ పరీక్షకు అవకాశం కల్పించాలంటూ ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. అక్కడి నుంచి ప్రగతిభవన్, డీజీపీ, టీఎస్పీఎస్సీ కార్యాలయాలను ముట్టడించేందుకు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో అభ్యర్థులు ఆందోళన కొనసాగిస్తున్నారు. అభ్యర్థుల ఆందోళనకు ఏఐసీసీ కార్యదర్శి నదీమ్ జావేద్, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు భూపతిరెడ్డి, చరణ్ కౌశిక్ యాదవ్ తదితరులు మద్దతు ప్రకటించారు. ఈ సమస్యను పరిష్కరించకపోతే దీక్ష చేస్తామని హెచ్చరించారు.

వడ్డెర వృత్తిదారుడి కుటుంబానికి
సంక్షేమ శాఖ ఆపన్న హస్తం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నిర్మల్ జిల్లాకు చెందిన వడ్డెర వృత్తిదారుడు సాయన్న ప్రమాదవశాత్తు చనిపోయాడని వడ్డెర వృత్తిదారుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విడగొట్టి సాయిలు, విగ్నేష్‌లు తెలిపారు. ఈ నేపథ్యంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్రవెంకటేశం, ఫెడరేషన్ ఎండీ మల్లయ్య భట్టు మంగళవారం సాయన్న కుటుంబానికి రూ. 50వేల చెక్కును అందజేసి ఆదుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా వృత్తిదారుల సంఘం తరుపున సంక్షేమ శాఖ అధికారులకు ఈ నేపథ్యంలో వారు కృతజ్ఞతలు తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గవర్నర్‌పేట బ్రాంచి : డి.నెం. 33-21-23, మంజు టవర్స్, ఐకాన్ పబ్లిక్ స్కూల్ ప్రక్కన, సీతారాంపురం, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002. ఫోన్ : 0866 - 2442572

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం సందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, భౌతికంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన బకాయి మొత్తము ది. 16-01-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 2,19,31,960.56/- (అక్షరాలా రెండు కోట్ల పంథొమ్మిది లక్షల ముప్పై ఒక్క వేయి తొమ్మిది వందల అరవై రూపాయల యాభై అరు పైసలు మాత్రమే) మరియు ది. 16-01-2023 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌పేట (534641) బ్రాంచి వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ఈ-వేలం తేది : 09-02-2023న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది : ఈ వేలం ప్రారంభానికి ముందు

ఋణగ్రహీత / హామీదారుల వివరములు : 1) మెస్సర్స్ ఎస్‌వివిహెచ్ లాజిస్టిక్స్, డి.నెం. 42-12-3/4, టి1, మైథిలి అపార్ట్‌మెంట్, సీతారామ్‌నగర్, పటమటలంక, విజయవాడ. 2) మెస్సర్స్ ఎస్‌వివిహెచ్ లాజిస్టిక్స్, షాపు నెం. 8, పుష్కర కాంప్లెక్స్, లారీ స్టాండ్, భవానిపురం, విజయవాడ. 3) మెస్సర్స్ ఎస్‌వివిహెచ్ లాజిస్టిక్స్, ఫ్లాట్ నెం. 1, ఫస్ట్ ఫ్లోర్, శ్రీనివాస ఎన్‌క్లేవ్, గౌరిశంకరపురం, గుడివాడ - 521301. 4) శ్రీ ఈదర లెనిన్ బాబు, హెచ్.నెం. : 52-1/4-7బి, ఫ్లాట్ నెం. 314, ఎల్‌కె టవర్స్, ఎన్‌టిఆర్ కాలనీ, వినాయక థియేటర్ దగ్గర, గుణదల, విజయవాడ - 520008. 5) శ్రీ కొట్టూరు సునీల్, డి.నెం. 8-3-222/సి/1/36, ఎ 32, ఫ్లోర్ 2, మధురానగర్, హైదరాబాద్ - 500038. 6) శ్రీమతి కొట్టూరు అమీష, భర్త: శ్రీ కొట్టూరు సునీల్, డి.నెం. 8-3-222/సి/1/36, ఎ 32, ఫ్లోర్ 2, మధురానగర్, హైదరాబాద్ - 500038. 7) శ్రీమతి గన్నె విజయలక్ష్మి, భర్త: గన్నె వెంకటరత్నం, డి.నెం. 8-3-222/సి/1/36, ఎ 32, ఫ్లోర్ 2, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్ - 500038. 8) శ్రీమతి ఈదర సునీత, హెచ్.నెం. : 52-1/4-7బి, ఫ్లాట్ నెం. 314, ఎల్‌కె టవర్స్, ఎన్‌టిఆర్ కాలనీ, వినాయక థియేటర్ దగ్గర, గుణదల, విజయవాడ - 520008.

స్థిరాస్తుల వివరములు

సెక్యూరిటీ నెం. 1 : శ్రీ గన్నె వెంకటరత్నం, తండ్రి : లేటు యగ్గయ్య గారి పేరిట తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, యల్లారెడ్డిగూడ, వార్డు నెం. 8 & బ్లాక్ నెం. 3, లక్ష్మీనగర్ కాలనీ లేఅవుట్ (ఫ్లాట్ నెం. ఎ-32, మధురానగర్ లేఅవుట్ 'ఎ' బ్లాక్, హెచ్.నెం. 8-3-222/సి/1/36 (ఎ-32), సర్వే నెంబర్లు 124 & 125 పార్టు) నందు ఫ్లాట్ నెం. 36 వద్ద ఫ్లాట్ ఏరియా 267.00 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన బిల్డింగ్ అందలి గ్రౌండ్ + 2 అప్పర్ ఫ్లోర్స్ మరియు గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ & సెకండ్ ఫ్లోర్‌కి చెందిన ప్లింత్ ఏరియా ప్రతి ఒక్క ఫ్లోర్‌కి 1183.00 చ॥అ॥. ఆస్తికి హద్దులు (మధురానగర్ లేఅవుట్) : ఉత్తరం : 60 అ॥ వెడల్పు బి.టి. రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నెం. ఎ-39కి చెందిన ఇల్లు, తూర్పు : ఫ్లాట్ నెం. ఎ-31కి చెందిన ఇల్లు (సాయి కార్తికేయ హాస్టల్), పడమర : ఫ్లాట్ నెం. ఎ-33కి చెందిన ఇల్లు.

రిజర్వుధర (రూ.) : 1,96,83,000/- ధరావత్తు ధర (రూ.) : రూ. 19,68,300/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

సెక్యూరిటీ నెం. 2 : తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, యల్లారెడ్డిగూడ, మారుతినగర్, డి.నెం. 8-3-315/6/6ఎ/6బి, వైజయంతి నిలయం నందు మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. 102కి చెందిన నివాస 2 బెడ్ రూమ్ ఫ్లాట్ దాని బిల్ట్‌అప్ ఏరియా 1050.00 చ॥అ॥ (కామన్ ఏరియా మరియు బాల్కనితో కలిపి) తో అవిభక్త వాటా 35.00 చ॥గ॥లతో కలిపి మొత్తం 337.50 చ॥గ॥లు. యజమాని ఆక్రమించిన వైజయంతి నిలయం నందు ఫ్లాట్ నెం. 5, ఫస్ట్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. 102. ఫ్లాట్‌కి హద్దులు : ఉత్తరం : శూన్యాకాశము, దక్షిణం : కారిడార్ మరియు ఫ్లాట్ నెం. 101, తూర్పు : శూన్యాకాశము, పడమర : శూన్యాకాశము.

రిజర్వుధర (రూ.) : 61,30,000/- ధరావత్తు ధర (రూ.) : రూ. 6,13,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : www.unionbankofindia.co.in నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేది నందు అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారి కాంటాక్ట్ నెం. +919137634640, బ్రాంచి Mail ID : ubin0534641@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహాబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 16-01-2023
ప్రదేశం : విజయవాడ
సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SOUTH INDIAN Bank
మేడిపల్లి బ్రాంచ్, ప్లాట్ నెం.8, అవిగా ఎన్‌క్లేవ్, ఏ.ఆర్.టి కాలనీ, మేడిపల్లి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఫోన్:040-29300107.
Phone 040 29300107, Email Id - br0743@sib.co.in

బంగారం వేలం

ఏదైతే, ఇందుమూలంగా ద సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత పొందిన గోల్డ్ లోన్‌కు సంబంధించి పొందిన బకాయిలను తిరిగి చెల్లించాలని కోరుతూ విక్రయానికి సంబంధించిన సేల్ నోటీసు(లు) పంపడం జరిగింది. రుణగ్రహీత బ్యాంక్ నుంచి పొందిన రుణాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న సంతకందారు బంగారు ఆభరణాల యొక్క ఆన్‌లైన్ వేలాన్ని "ఎక్కడ ఎలా ఉందో అలాగే" & "ఎక్కడైతే ఎలా ఉందో అలాగే" & "రికోర్స్ విధానం లేకుండా" నిర్వహించనున్నారు. ఆన్‌లైన్ విధానంలో రుణగ్రహీత గురిజ హరీష్ గౌడ్ యొక్క గోల్డ్‌లోన్ నెం.0743653000031851కు సంబంధించి http://egold.auctiontiger.net ద్వారా 31-01-2023 తేదీన మధ్యాహ్నం గం.12-00 నుంచి గం.3-00 వరకు వేలం నిర్వహించబడును.
అదనపు సమాచారం కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్)వారిని 6359575981/ 9023724780 సెల్ నెంబర్‌లలో సంప్రదించాలి.

సం/- మేనేజర్
ద సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

LOTUS CHOCOLATE COMPANY LIMITED
CIN: L15200AP1988PLC009111
Registered Office: 8-2-596, 1st Floor, 1B, Sumedha Estates, Avenue - 4, Puzzolana Towers, Street No.1, Road. No.10, Banjara Hills, Hyderabad, Telengana-500 034
Tel No.: +91 40-2335 2607 / 08 / 09; Fax No.: +91 40 2335 2610
info@lotuschocolate.com, www.lotuschocolate.com

వీడియో కాన్ఫెరెన్సింగ్ ("విసి")/ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాల ("ఓఎవిఎం") ద్వారా అసాధారణ సర్వసభ్య సమావేశానికి సంబంధించిన సమాచార ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క అసాధారణ సర్వసభ్య సమావేశం (ఇజిఎం) గురువారం, 16,ఫిబ్రవరి,2023 తేదీన ఉదయం గం. 11-30నిమిషాలకు వీడియో కాన్ఫరెన్స్ ("విసి") / దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా ("ఓఎవిఎం") ఇజిఎంలో పేర్కొన్న నియమాలకు అనుగుణంగా వాణిజ్య నిర్వహణలో భాగంగా నిర్వహించబడును ("ద నోటీస్").

కంపెనీల చట్టం, 2013 ("ద యాక్ట్")లో పొందుపర్చిన నియమాలకు అనుగుణంగా విసి/ఓఎవిఎం ద్వారా ఇజిఎం నిర్వహించబడును. దీనితో పాటు వర్తింపదగిన కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ("ఎంసిఎ సర్క్యులర్స్") జారీ చేసిన జనరల్ సర్క్యులర్ నెంబర్లు 14/2020 మరియు తేది.08 ఏప్రిల్, 2020, 17/2020, తేది.13 ఏప్రిల్, 2020, 20/2020, తేది:05, మే,2020, 02/2021, తేది:13,జనవరి,2021, 20/2021, తేది:08,డిసెంబర్,2021, 3/2022, తేది:05, మే, 2022 మరియు 11/2022, తేది:28, డిసెంబర్,2022 మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("లిస్టింగ్ రెగ్యులేషన్స్") దీనితో పాటు చదవదగిన సెబి సర్క్యులర్, తేది:05,జనవరి,2023 దీనితో పాటు చదవదగిన సర్క్యులర్ తేది:13, మే, 2022 మరియు సంబంధిత సర్క్యులర్స్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ("సెబి") కాలానుగుణంగా రూపొందించినవి (వీటన్నింటిని కలుపుకొని "ద సర్క్యులర్స్"గా పిలవాలి) ఉమ్మడి వేదిక ద్వారా సభ్యుల యొక్క భౌతిక హాజరు లేకుండా ఇజిఎం నిర్వహించబడును.

పైన పేర్కొన్న ఎంసిఎ సర్క్యులర్స్‌కు అనుగుణంగా, కంపెనీ/డిపాజిటరీ పార్టిసిపెంట్స్ ("డిపి") వద్ద అందుబాటులో ఉన్న అందరు వాటాదారుల యొక్క రిజిస్టర్డ్ ఇ-మెయిల్ అడ్రస్‌లకు ఇజిఎం నోటీసుకు సంబంధించిన ఎలక్ట్రానిక్ కాపీలను పంపడం జరిగింది. ఇజిఎం నోటీసుకు సంబంధించిన సమాచారం కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.lotuschocolate.comలో మరియు స్టాక్ ఎక్స్ఛేంజెస్ వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.comలో కూడా అందుబాటులో ఉన్నది. ఇజిఎంకు హాజరయ్యే వాటాదారులంతా విసి/ఓఎవిఎం ద్వారా సిడిఎస్ఎల్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా హాజరుకావొచ్చును. ఇజిఎంకు హాజరయ్యేందుకు అనుసరించాల్సిన పద్ధతులను ఇజిఎం నోటీసులో పొందుపర్చబడినది. విసి/ఓఎవిఎం ద్వారా ఇజిఎంకు హాజరయ్యే సభ్యులంతా సదరు యాక్ట్‌లోని సెక్షన్ 103ప్రకారం కోరం నుంచి రెకన్ చేయబడతారు.

కంపెనీలో భౌతిక రూపంలో వాటాలను కల్గివున్నవారంతా, ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్స్‌ను కంపెనీ లేదా ఆర్టీఏ వద్ద రిజిస్టర్ చేసుకోలేదో/అప్డేట్ చేసుకోలేదో వారంతా కంపెనీ వారికి ఫోలియో నెంబర్, ఇ-మెయిల్ అడ్రస్ మరియు స్వీయ ధ్రువీకరణతో కూడిన పాన్ కార్డును cs@lotuschocolate.com వద్ద లేదా సిఐఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్ rta@cilsecurities.com వద్ద పొందుపర్చి రిజిస్టర్ చేసుకోవచ్చును లేదా అప్డేట్ చేసుకోవచ్చును.

కంపెనీలో డీమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలు కల్గివున్న సభ్యులంతా ఓటింగ్ సమోదు చేసేందుకు వారి యొక్క ఇ-మెయిల్ ఐడీలను వారి యొక్క డీపీలను రిజిస్టర్ చేసుకోవాలి/అప్డేట్ చేసుకోవాలి.

కంపెనీ యొక్క సభ్యులంతా రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు నమోదు చేసుకునేందుకు నోటీసులో సూచనలు పొందుపర్చడం జరిగింది. అదనంగా, ఇజిఎం నోటీసులో పొందుపర్చిన వివరాల ప్రకారం ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేసేందుకు సౌకర్యం కల్పించబడింది. రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటింగ్ నమోదు చేసేందుకు అవసరమైన సూచనలు నోటీసులో పేర్కొనబడినవి. ఎంసిఎ సర్క్యులర్స్‌కు సమ్మతిగా సభ్యుల యొక్క ప్రయోజనార్థం ఈ ప్రకటన సమాచారం నిమిత్తం జారీ చేయబడింది.

బోర్డు ఆదేశాల మేరకు
For LOTUS CHOCOLATE COMPANY LIMITED
సం/-
సుబోధకాంత సాహూ
కంపెనీ సెక్రెటరీ & కాంప్లియన్స్ అధికారి

ప్రదేశం: హైదరాబాద్
తేది:25-01-2023

बैंक ऑफ़ इंडिया Bank of India BOI
సుల్తాన్ బజార్ శాఖ, 4-3-161, గ్రౌండ్ ఫ్లోర్, హనుమాన్ వీధి, సుల్తాన్ బజార్, హైదరాబాద్-500 001. ఇమెయిల్ ఐడి: Sultanbazar.telangana@bankofindia.co.in

అనుబంధం-4 (రూల్-8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది: 29.09.2022 నాటి డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత శ్రీ గురిజ సరేష్, తండ్రి జి. మల్లయ్య, ప్లాట్ నం.18 (ఉత్తర భాగం), సర్వే నం.92 & 93, శ్రీపాద నగర్, కుంట్లూరు గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా-501505, మరియు, శ్రీ గురిజ సరేష్, తండ్రి జి. మల్లయ్య, ఇ.నం.8-5-227/ఎ, మాధవ నగర్ కాలనీ, కర్మాన్‌ఘాట్, హైదరాబాద్-500079 మరియు శ్రీమతి గురిజ యాదమ్మ, భర్త జి. మల్లయ్య, ప్లాట్ నం.18 (ఉత్తర భాగం), సర్వే నం.92 & 93, శ్రీపాద నగర్, కుంట్లూరు గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా-501505, మరియు: శ్రీమతి గురిజ యాదమ్మ, భర్త జి. మల్లయ్య, ఇ.నం.8-5-227/ఎ, మాధవ నగర్ కాలనీ, కర్మాన్‌ఘాట్, హైదరాబాద్-500079 అనువారిని ఇంటి రుణ ఖాతా లో నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు రూ.20,00,133.47పై.లు + 30.08.2022 నుండి 7.60% వార్షికంగా నెలవారీగా వడ్డీని ఖర్చులు, చార్జీలు మొ॥వాటితోసహా సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని 21 జనవరి 2023న స్వాధీనంచేసుకొన్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీతలు/హామీదారులు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఇంటి రుణ ఖాతాలో రూ.20,00,133.47పై.లు + 30.08.2022 నుండి 7.60% వార్షికంగా నెలవారీగా వడ్డీని ఖర్చులు, చార్జీలు మొ॥వాటితోసహా చెల్లించుటకు లోబడి ఉంటుంది.

స్థిరాస్తి వివరణ: రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ హయత్‌నగర్ పరిధి, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలో రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, కుంట్లూరు గ్రామం వద్దగల శ్రీపాదనగర్ ఎక్స్‌టెన్షన్ లో సర్వే నం.లు92&93లో 137.5చ.గ.లు లేదా దీనికి సమానమైన 114.96చ.మీ.ల విస్తీర్ణంతో ప్లాట్ నం.18(ఉత్తర భాగం)గల స్థలము పై ఉన్న నివాసిత స్థలము& భవనము యొక్క ఈక్విటబుల్ మార్ట్‌గేజ్. మరియు సరిహద్దులు: ఉత్తరం-ప్లాట్ నం.19, దక్షిణం- ప్లాట్ నం.18(దక్షిణ భాగం), తూర్పు- ప్లాట్ నం.8, పడమర- 25' వెడల్పు రోడ్డు.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 21.01.2023
బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి
సుల్తాన్ బజార్ శాఖ

KVB Karur Vysya Bank Smart way to bank
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
హైదరాబాద్-ప్రగతి నగర్ బ్రాంచ్,ప్లాట్ నెం.1036&1019, ఫ్లాట్ నెంబర్లు జి1& జి4,క్రెసెంట్ టవర్స్, మెయిన్ రోడ్డు,ప్రగతి నగర్,కూకట్‌పల్లి ఎదురుగా, జెఎన్‌టియూ వీధి,హైదరాబాద్-90, తెలంగాణ.
Phone Nos: 040-23893031 & 23893030, E-mail: pragathinagar@kvbmail.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

రూల్ 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద జారీచేయబడినది

ఏదైతే, క్రింది సంతకందారు ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్-ప్రగతి నగర్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న తేది:07-10-2022 నాటికి బకాయి ఉన్న మొత్తం రూ.12,18,631.58పై (రూపాయలు పన్నెండు లక్షల పద్దెనిమిది వేల ఆరు వందల ముప్పై ఒకటి మరియు యాభై ఎనిమిది పైసలు మాత్రమే)లను తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతల అకౌంట్‌కు సంబంధించి వారిని కోరుతూ తేది: 31-10-2022 తేదీన డిమాండ్ నోటీసు జారీచేశారు. సదరు నోటీసులో రుణగ్రహీత: శ్రీ ఘంటా కిషోర్‌బాబు, తండ్రి:జి.వి.ఎస్. ప్రసాద్, ఫ్లాట్‌నెం.36,ఫ్లాట్ నెం.401,వెన్నార్ మౌంట్, విద్యానికేతన్,ప్రగతి నగర్,హైదరాబాద్-500 090,తెలంగాణ. హామీదారులు: శ్రీ జయరామ్ ముప్పనేని, తండ్రి: ఎం.సాంబశివరావు, ఫ్లాట్ నెం.233,మొదటి అంతస్తు,సర్దార్ పటేల్ నగర్, కూకట్‌పల్లి, జెఎన్‌టీయూ దగ్గర,హైదరాబాద్-500 085,తెలంగాణ వారు బకాయి ఉన్నారు.
రుణగ్రహీత, తనఖా పెట్టినవారు మరియు హామీదారులు బకాయి ఉన్న మొత్తము తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు, హామీదారు, తాకట్టుదారులు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వబడునది ఏమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప సెక్షన్(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తిని 19,జనవరి,2023 తేదీన స్వాధీనంలోకి తీసుకొన్నారు.
ప్రత్యేకంగా రుణగ్రహీత, హామీదారు, మరియు తనఖాపెట్టినవారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్-ప్రగతి నగర్ బ్రాంచ్ వారికి 07-01-2023 నాటికి బకాయి ఉన్న రూ.11,16,780.58 పైసలు (రూపాయలు పదకొండు లక్షల పదహారు వేల ఏడు వందల ఎనభై మరియు యాభై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు ఖర్చులు, చార్జీలతోపాటుగా 08-01-2023 నుండి దానిపై తదుపరి వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.
సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) యొక్క నియమాల క్రింద రుణగ్రహీత, హామీదారు మరియు తాకట్టుదారు యొక్క శ్రద్ధను కోరుతున్నారు.

షెడ్యూల్ ఆస్తి యొక్క వివరాలు:
ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.401 (ఐదో అంతస్తు) నిర్మిత విస్తీర్ణం 1080చ.అ. (కామన్ ఏరియాతో కలుపుకొని) మరియు కారు పార్కింగ్ యొక్క విస్తీర్ణం 80చ.అ. అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 25చ.గ. (పూర్తి విస్తీర్ణం 267చ.గ.) ప్లాట్ నెం.165పై నిర్మితమైన నిర్మాణం, సర్వే నెం.145 "సాయి బాలాజీ రెసిడెన్సీ" సర్దార్ పటేల్ నగర్ కాలనీ, హైదర్‌నగర్ గ్రామం, కూకట్‌పల్లి మున్సిపాలిటీ, బాలానగర్ మండలం, రంగారెడ్డి జిల్లా. మరియు దీని యొక్క హద్దులు: స్థలం యొక్క హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.158, దక్షిణం: 30'-0 వెడల్పు రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెం.166, పడమర: ఫ్లాట్ నెం.164. ఫ్లాట్ యొక్క హద్దులు: ఉత్తరం: కారిడార్, మెట్లు& లిఫ్ట్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై.

తేది:19-01-2023
ప్రదేశం: హైదరాబాద్.
సం/- అధీకృత అధికారి
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్-సంతోష్ నగర్ బ్రాంచ్

---

pnb Housing Finance Limited
రిజిస్టర్డ్ కార్యాలయం: 9వ అంతస్తు,అంత్రిక్ష్ భవన్,22, కెజి మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్:www.pnbhousing.com
బ్రాంచ్ చిరునామా: 4వ అంతస్తు,హార్లీ డేవిడ్‌సన్ షోరూమ్ పైన,రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034. ఫోన్: 040-48764567.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)

[illegible]

క్ర. సం.	లోన్ అకౌంట్ నెం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుడు పేరు	డిమాండ్ నోటీసు తేది	బకాయి ఉన్న మొత్తం	స్వాధీనతా తేది	తనఖాపెట్టిన ఆస్తి వివరాలు
1.	HOU/HYD/0720/803809 బ్రాంచ్ కార్యాలయం: బంజారా హిల్స్	కోడి రెత్న దేవకృప/ కోడి రెత్న ఉస్టర్ రాణి/ ఏంజెల్స్ హీరాలు జనరల్ స్టోర్ & కోడి రెత్న సంపత్ కుమార్	17-11-2021	రూ.36,13,359.60/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల పదమూడు వేల మూడు వందల యాభై తొమ్మిది మరియు అరవై పైసలు మాత్రమే)	19-01-2023	ఐదిమ్ నెం.01, ఫ్లాట్ నెం.301, మూడో అంతస్తు, హనుమాన్ స్వాతి, ప్లాజా, ఇంటి నెం.కొత్త నెంబర్లు 13, 431 11 301, విలేజ్ సైట్, డిలేంటీసెట్, హైదరాబాద్, తెలంగాణ-500 035.

తేది:24-01-2023 ప్రదేశం : హైదరాబాద్
అధీకృత అధికారి, పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

IN THE COURT OF HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
O.S. No. 902 of 2021

BETWEEN :
M/s. ICICI Bank Limited
Rep. by its Authorised Representative & POA Holder ...Plaintiff
AND
Rajam Mahesh Yadav ...Defendant

To,
Rajam Mahesh Yadav
S/o. Prabhakar Yadav
Flat No.6, Hari Om Colony, Kalasiguda, Risala Bazar, Near Gowtham Model School, Bollaram, Secunderabad-10.

Please take notice that the above **O.S. NO. 902 of 2021** is stand posted to 14.02.2023 at 10.30 AM for your appearance. You are here by directed by the Hon'ble court to appear before the said court on the date and time mentioned above.
If you fail to appear, then the matter will be heard in your absence.

(BY ORDER OF THE COURT)
B. PRAVEEN KUMAR
ADVOCATE
9618131713
Hyderabad
12.01.2023

BRIGHTCOM GROUP LIMITED
Regd. Office: Floor: 5, Fairfield by Marriott, Road No: 2, Nanakramguda, Gachibowli, Hyderabad – 500032, India.
Tel: +91 40 67449910, Fax: +91 22 6645 9677, www.brightcomgroup.com, email: ir@brightcomgroup.com
CIN:L64203TG1999PLC030996

ప్రకటన

సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదువగల రెగ్యులేషన్ 29ను అనుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, 31, డిసెంబర్,2022తో ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలల కాలవ్యవధి కొరకు కంపెనీ యొక్క ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను (స్టాండ్‌అలోన్& కన్సోలిడేటెడ్) ఇతర విషయాలతో పాటుగా పరిగణించుటకు మరియు ఆమోదించుటకు సంబంధించి కంపెనీ యొక్క రిజిష్టర్డు ఆఫీసు వద్ద శుక్రవారం, 03,ఫిబ్రవరి,2023న కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును. సదరు నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.brightcomgroup.com మరియు కంపెనీ యొక్క వాటాలు లిస్ట్‌చేయబడిన స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్-www.nseindia.com (నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా) మరియు www.bseindia.com (బిఎస్ఇ లిమిటెడ్) పై కూడాను అందుబాటులో ఉంటుంది.

for BRIGHTCOM GROUP LIMITED
సం/-
ఎస్.ఎల్.నారాయణ రాజు
చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్
ప్రదేశం: హైదరాబాద్
తేది:23-01-2023

GRANULES Granules India Limited
Regd. Off: 2nd Floor, 3rd Block, My Home Hub, Madhapur, Hyderabad - 500081 (TS)
Phone: +91-40-69043500 Fax: +91-40-23115145 CIN: L24110TG1991PLC012471
E-mail: investorrelations@granulesindia.com URL: www.granulesindia.com

31, డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కొరకు ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలు 31.12.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికానికి సంబంధించి 31.12.2021 ఆడిట్‌చేయనివి
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1,14,612.68	3,31,641.67	99,676.99
పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల బటంలు మరియు/ లేదా అసాధారణ బటంలకు ముందు)	16,690.10	52,318.54	13,477.99
పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల బటంలు మరియు/ లేదా అసాధారణ బటంల తరువాత)	16,690.10	52,318.54	13,477.99
పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల బటంలు మరియు/ లేదా అసాధారణ బటంల తరువాత)	12,432.87	39,699.22	10,088.06
పూర్తి సమగ్ర ఆదాయం	11,530.58	45,237.08	10,759.04
ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.1/-ల చొప్పున)	2,420.43	2,420.43	2,480.06
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ బటంలకు ముందు మరియు తరువాత) (ముఖ విలువ రూ.1/-ల చొప్పున) (వార్షికం కానిది) (రూ.లలో)			
- బేసిక్	5.11	16.10	4.07
- డైల్యూటెడ్	5.10	16.08	4.05

గమనిక:
1. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన త్రైమాసికం మరియు ముగిసిన తొమ్మిది నెలల కాలపరిమితికి సంబంధించి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనాకు పై పేర్కొన్నవి సారంశం. సదరు ఆడిట్ చేయబడని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.granulesindia.com మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా NSE: www.nseindia.com & BSE: www.bseindia.com పై కూడా అందుబాటులో ఉన్నాయి.
2. పై పేర్కొన్న ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు 23, జనవరి,2023న ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 24, జనవరి, 2023 తేదీన నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
3. ఇండియాలో సాధారణంగా ఆమోదించిన ఇతర అకౌంటింగ్ ప్రిన్సిపుల్స్ మరియు అందులో జారీచేయబడిన సంబంధిత రూల్స్‌తో చదువబడు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 క్రింద నిర్దేశించినట్లుగా కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015ను అనుసరించి పై పేర్కొన్న ఫలితాలు ఉన్నాయి.
4. స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క కీ నంబర్లు :- (రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-12-2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలు 31-12-2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31-12-2021 ఆడిట్‌చేయనివి
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1,03,239.10	2,91,732.46	88,977.85
పన్నుకు ముందు నికర లాభం	18,761.49	49,596.99	16,274.14
పన్ను తరువాత నికర లాభం	13,979.94	37,349.53	12,132.94

ప్రదేశం: హైదరాబాద్
తేది:24,జనవరి,2023
డాక్టర్ కృష్ణ ప్రసాద్ చిగురుపాటి
చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్
DIN :00020180

---

kaveri seed company limited kaveri seeds®

STATEMENT OF UNAUDITED CONSOLIDATED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED 31 DECEMBER 2022

(₹ in Lakhs)

S. No	Particulars	Quarter Ended 31-12-2022 Unaudited (Refer Note 1)	Quarter Ended 30-09-2022 Unaudited	Quarter Ended 31-12-2021 Unaudited	Nine Months Ended 31-12-2022 Unaudited (Refer Note 1)	Nine Months Ended 31-12-2021 Unaudited	Year Ended 31-03-2022 Audited
1	Total Income from Operations	14,400.39	16,708.10	12,605.15	99,667.45	90,339.72	96,998.16
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	3,988.44	1,094.84	866.27	30,014.39	23,508.69	22,275.19
3	Net Profit / (Loss) for the period before Tax (after Exceptional and/or Extraordinary items)	3,988.44	1,094.84	866.27	30,014.39	23,508.69	22,275.19
4	Net Profit / (Loss) for the period after Tax (after Exceptional and/or Extraordinary items)	3,815.33	545.89	704.50	28,853.69	22,461.99	21,279.68
	Attributable to:						
	Equity Share Holders of the Company	3,809.32	530.07	764.42	28,721.50	22,422.14	21,245.19
	Non Controlling Interest	6.01	15.81	(59.92)	132.19	39.85	34.49
5	Total Comprehensive Income for the period	2,283.14	923.76	772.14	27,667.40	21,645.58	20,575.75
	Attributable to:						
	Equity Share Holders of the Company	2,277.13	907.05	832.06	27,534.31	21,605.09	20,540.79
	Non Controlling Interest	6.01	16.71	(59.92)	133.09	40.49	34.96
6	Equity Share Capital	1,118.44	1,166.43	1,166.43	1,118.44	1,166.43	1,166.43
7	Reserve (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year.	-	-	-	-	-	1,26,910.00
8	Earnings Per Share (of Rs.2/- each) (*not annualised):						
	Basic (Rs.)	7.42*	0.28*	1.91*	50.14*	38.38*	36.37
	Diluted (Rs.)	7.42*	0.28*	1.91*	50.14*	38.38*	36.37

Additional Information related to Standalone Financial Results

(₹ in Lakhs)

S. No	Particulars	Quarter Ended 31-12-2022 Unaudited (Refer Note 1)	Quarter Ended 30-09-2022 Unaudited	Quarter Ended 31-12-2021 Unaudited	Nine Months Ended 31-12-2022 Unaudited (Refer Note 1)	Nine Months Ended 31-12-2021 Unaudited	Year Ended 31-03-2022 Audited
1	Total Income from Operations	12,348.81	8,448.65	10,208.31	93,992.56	86,044.27	91,500.02
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	3,888.01	685.88	1,099.67	28,927.70	23,072.31	21,818.04
3	Net Profit / (Loss) for the period after Tax (after Exceptional and/or Extraordinary items)	3,753.87	272.41	908.41	28,093.33	22,199.34	20,890.31

NOTES:
1. The above is an extract of the detailed format of quarterly financial results filed with the Stock Exchanges under 33 of the SEBI (Listing and disclosure requirements) Regulations, 2015. The full format of the quarterly financial results are available on the company's website: www.kaveriseeds.in
2. The above results have been reviewed by the Audit Committee and approved by the Board of Directors of the Company in their respective meetings held on January 24th, 2023.
3. The company and its subsidiaries are engaged in the business of sale of Seeds & Micronutrients and there are no other reportable segments under Ind AS 108 "Operating Segments".
4. In respect of one of the Subsidiary Company, the accumulated losses incurred of Rs. 532.52 Lakhs on December 31, 2022 (31.03.2022: Rs. 534.81 Lakhs) have resulted in the negative net worth of Rs.490.59 lakhs (31.03.2022: Rs. 492.88 Lakhs). The Subsidiary's current liabilities, as on 31.12.2022, exceed its current assets by Rs. 524.69 Lakhs (31.03.2022: Rs. 527.01 Lakhs) and turnover during the quarter and nine months ended December 31, 2022 is Rs. NIL (FY 2021-22: Rs. NIL). Due to the lack of working capital required the operations of the Subsidiary Company have been substantially curtailed and its ability to continue as a going concern is solely dependent upon the infusion of funds for its operations.
5. During the quarter the company has completed the buyback process and extinguished 23,99,831 equity shares of Rs.2/- each for an aggregate amount of Rs.12,536.81 Lakhs under stock exchange mechanism. The aggregate face value of shares brought back was Rs.48.00 Lakhs.
6. During the current period the Company has received a demand notice for Rs.7137.36 lakhs from the Income Tax Authorities for the Assessment Year 2020-21 mainly by disallowing the exemption of agriculture income claimed by the company. The company strongly believes it is entitled to the exemption of agriculture income from tax and the company has filed appeal before the respective authority by taking the appropriate counsel in this regard.

By Order of the Board
for kaveri seed company limited
Sd/-
C. Mithun Chand
Whole time Director

Place : Secunderabad
Date : 24-01-2023


Regd. Off: 513B, 5th Floor, Minerva Complex, S.D. Road, Secunderabad - 500003, Telangana, India. CIN: L01120TG1986PLC006728 www.kaveriseeds.in

సంపాదకీయం

ఈ సారైనా మొండి చేయి చూపరుగా..?

బడ్జెట్ అంటే వచ్చే లెక్క.. పోయే లెక్క మాత్రమే కాదు. ఎవరి దగ్గర్నుంచి రాబడొస్తోంది..? ఆ రాబడి లోంచి ఎవరి కోసం ఖర్చు చేస్తున్నారనేది కూడా కీలకం. 2014 తర్వాత కేంద్రం తన బడ్జెట్ల ద్వారా కార్పొరేట్లకు అర్పిస్తున్న మొత్తాలు.. ముట్టజెప్తున్న వనరులు నక్షత్ర మండలానికి చేరాయి. ఈ క్రమంలో దేశంలోని పేదలు మరింత పేదలుగా మారుతుండగా.. ధనికులు, సంపన్నులు, శతకోటీశ్వరుల అవతారమెత్తారు. కరోనా కాలంలో ప్రాణ వాయువు దొరక్క పేదలు సమిధలవగా.. ప్రధాని మోడీ దోస్తులు ప్రపంచ కుబేరుల జాబితాలో చేరిపోయారు. అదీ మన కేంద్ర బడ్జెట్ తీరు తెన్నులు. ఇప్పుడు ఇటు రాష్ట్రంలోనూ.. అటు కేంద్రంలోనూ ఆయా బడ్జెట్ల సందర్భం రానే వచ్చింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానుండగా... ఫిబ్రవరి మూడున రాష్ట్ర శాసనసభా బడ్జెట్ సమావేశాలు ఆరంభం కానున్నాయి. సాధారణ షెడ్యూల్ ప్రకారం ఈ యేడాది డిసెంబరులో మన రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించాలి. అంటే సెప్టెంబరులోనో, అక్టోబరులోనో సంబంధిత నోటిఫికేషన్ విడుదలవుతుంది. ఆ రీత్యా కేసీఆర్ నేతృత్వంలో రెండోసారి ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఇదే ఆఖరి బడ్జెట్. మరోవైపు కేంద్రంలోని పార్లమెంటుకు సైతం వచ్చే ఏడాది (2024) ఏప్రిల్ లేదా మేలో ఎన్నికలను నిర్వహించాలి. ఆ రీత్యా కేంద్రంలోని మోడీ సర్కారుకు కూడా ఈనెలాఖరులో ప్రవేశపెట్టబోయేదే పూర్తి స్థాయి బడ్జెట్. వచ్చే ఏడాదిలో ఆ ప్రభుత్వం జమా ఖర్చుల కోసం ఓటాన్ అకౌంట్ను మాత్రమే ప్రతిపాదించే అవకాశముంటుంది. ఈ క్రమంలో రాష్ట్ర, దేశ ప్రజలకు ఇవి అత్యంత ముఖ్యమైన పద్దులు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వివిధ రూపాల్లో కేంద్రం నుంచి తెలంగాణకు సుమారు రూ.59 వేల కోట్లు వస్తాయంటూ రాష్ట్ర ప్రభుత్వం లెక్కలేసుకోగా... ఇప్పటి వరకూ రూ.25 వేల కోట్లే వచ్చాయంటే కేంద్రం ఏ రీతిలో మనకు మొండి చేయి చూపిందో విదితమవుతున్నది. కేంద్ర పన్నుల వాటాలో తెలంగాణకు రూ.18 వేల కోట్లు వస్తాయని భావిస్తే... సుమారు తొమ్మిది వేల కోట్లే విదిల్చటమనేది రాష్ట్రాల పట్ల కేంద్ర సర్కార్ వైఖరిని స్పష్టం చేస్తున్నది.



ఈ పద్దులన్నీ పరిశీలిస్తే... ఏ బడ్జెట్ చూసినా ఏమున్నది గర్వకారణం.. అంచనాలు భారీగా వేసుకోవటం, ఆచరణలో చతికిలబడటం అనే చందంగా పరిస్థితి తయారైంది. ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణ విడిపోయిన తర్వాత కూడా వాస్తవాలకు అనుగుణంగా పద్దు కూర్పు ఉండటం లేదన్న విషయాన్ని గత ఎనిమిదిన్నరేండ్ల గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి. ప్రతీయేటా ప్రవేశపెట్టే బడ్జెట్లు భారీగా ఉంటున్నా, ఆ అంచనాల్లో నూటికి 50 నుంచి 60శాతానికి మించి ఆదాయం రావటం లేదన్నది కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికలు తేల్చి చెబుతున్న నిజం. ఈ ఆదాయం తగ్గుదల అనేది పేదలు, సామాన్యుల సంక్షేమ పథకాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నది. ఈ వాస్తవాన్ని గుర్తెరిగి కూడా ప్రభుత్వం పదే పదే భారీ అంకెలు, సంఖ్యలతో పద్దును నింపేస్తున్నది. వాస్తవ ఆదాయానికి భిన్నంగా అంకెలను ఎక్కువ చేసి చూపటం ద్వారా ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందంటూ కాగ్ మొట్టికాయలేసిన సందర్భాలు కోకొల్లలు. అయినా సర్కారు వారి తీరులో ఏ కోశానా మార్పు రావటం లేదు.

ఇక కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ల తీరు తెన్నులను నిశితంగా పరిశీలిస్తే... రాష్ట్రాలకు రిక్త హస్తం చూపటంలో 'తగ్గేదేలే' అనే చందంగా ఉంది వ్యవహారం. మోడీ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిదిన్నరేండ్ల కాలంలో సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ.. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ నిధులివ్వకుండా వాటి కడుపు మాడ్చుతున్న వైనం కడు బాధాకరం. ప్రస్తుతం అమల్లో ఉన్న (2022-23 బడ్జెట్, జనవరితో ముగుస్తుంది) బడ్జెట్లో కూడా తెలంగాణకు ఇదే అనుభవంలోకి రానున్నదని ఆర్థిక నిపుణులు నొక్కి చెబుతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వివిధ రూపాల్లో కేంద్రం నుంచి తెలంగాణకు సుమారు రూ.59 వేల కోట్లు వస్తాయంటూ రాష్ట్ర ప్రభుత్వం లెక్కలేసుకోగా... ఇప్పటి వరకూ రూ.25 వేల కోట్లే వచ్చాయంటే కేంద్రం ఏ రీతిలో మనకు మొండి చేయి చూపిందో విదితమవుతున్నది. కేంద్ర పన్నుల వాటాలో తెలంగాణకు రూ.18 వేల కోట్లు వస్తాయని భావిస్తే... సుమారు తొమ్మిది వేల కోట్లే విదిల్చటమనేది రాష్ట్రాల పట్ల కేంద్ర సర్కార్ వైఖరిని స్పష్టం చేస్తున్నది. రూ.మూడు వేల కోట్ల మేర రావాల్సిన జీఎస్టీ పరిహారాల్లో ఇప్పటి వరకూ రూ.రెండు వేల కోట్లే మనకొచ్చాయి. విచిత్రమేమంటే బడ్జెట్కు సంబంధంలేని ఉపాధి హామీ నిధుల విషయంలో కూడా కేంద్రం కొర్రీలేస్తోంది. ఆ నిధుల్లోంచి రూ.150 కోట్లు వినియోగించుకుని రాష్ట్రంలో ధాన్యపు కల్లాలు నిర్మించి, కూలీలకు ఉపాధి కల్పిస్తే... వాటిని తిరిగిచ్చేయాలంటూ మోడీ సర్కార్ హుకూం జారీ చేసింది. ఇలా చెప్పుకుంటూ పోతే ఒకటేమిటి అన్ని రకాలుగా మోడీ సర్కారు మనకు ధోకా ఇచ్చింది. అందువల్ల ఈనెలాఖరులో ప్రతిపాదించబోయే బడ్జెట్లోనైనా కేంద్రం రాష్ట్రానికి తగినన్ని నిధులు కేటాయించాలి. రాష్ట్ర విభజన చట్టంలోని హామీల అమలును ప్రతిబింబించే విధంగా పద్దును ప్రతిపాదించాలి. ఒకవేళ మోడీ సర్కారు ఆ రకంగా వ్యవహరించక పోతే దాని మెడలు వంచి నిధులు, గ్రాంట్లు, ఆర్థిక ప్యాకేజీలు సాధించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించాలి. ఇదే సమయంలో తాను కూడా అతి అంచనాలు, భారీ పద్దులకు పోకుండా వాస్తవాలతో కూడిన బడ్జెట్ను ప్రవేశపెట్టాలి. అప్పుడే నిజమైన ప్రజా పద్దు సాకారమవుతుంది.

జిన్, జియాన్, ఆజాదీ - ఇరాన్‌లో చరిత్ర పునరావృతం కానుందా!

గతేడాది సెప్టెంబరు నెలలో ఇరాన్లో నిర్బంధ హిజాబ్ వద్దంటూ మహిళలతో మొదలైన ఆందోళన ఇప్పుడు కొత్త స్వభావాన్ని సంతరించుకొంటోంది. కొత్త రూపాలు, పద్ధతుల్లో వందలాది పట్టణాలకు పాకింది. ప్రతి శుక్రవారం ప్రార్ధనల తరువాత నిరసనలు తెలుపుతున్నారు. రాజధాని టెహరాన్తో సహా రాత్రుళ్ల సమావేశాలను ఏర్పాటు చేసి పాలకులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. వారికి ప్రతిరూపంగా ఉన్న చిహ్నాలు, స్థలాల మీద దాడులు చేస్తున్నారు. దేశంలోని 282 పట్టణాలకు ఇవి పాకినట్లు వార్తలు. సెప్టెంబరు నుంచి వివిధ సందర్భాలలో భద్రతా దళాలు 750 మందిని చంపినట్లు, 30వేల మందిని అరెస్టు చేసినట్లు చెబుతున్నారు. దేశ అధినేత అలీ ఖమేనీ, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్జిసి), పారామిలిటరీ "బాస్జీ", వీరుగాక పోలీసు ఏజెంట్లు, గూఢచారులకు జనం నిరసన తెలుపుతున్నారు.


ఎం. కోటేశ్వరరావు

మహిళల ప్రతిఘటనతో హిజబ్ ధారణ గురించి పునరాలోచిస్తామని ప్రకటించి ఆందోళనను నీరుగార్చేందుకు చూసిన పాలకులు ఇప్పుడు కొత్త పద్ధతులను ముందుకు తెస్తున్నారు. హిజబ్లను ధరించకుండా పనిచేసేందుకు మహిళలను అనుమతించారనే పేరుతో క్వాజ్విన్ అనే పట్టణంలో ఐదు దుకాణాలను అధికారులు మూసివేశారని వార్తలొస్తున్నాయి. పార్లమెంటులోని "సాంస్కృతిక" కమిటీ సభ్యుడు హుసేన్ జలాలీ ఒక ప్రకటన చేస్తూ హిజబ్ ధరించని వారిని ముందుగా గుర్తించి ఎస్ఎంఎస్ పంపుతామని, తరువాత హెచ్చరించి, అప్పటికీ వినకపోతే అలాంటి వారి బ్యాంకు ఖాతాలను మూసివేస్తామని చెప్పాడు. మరింత ఆధునిక చట్రంలో హిజబ్ను అమలు చేస్తామని మరొకడు, జనవరి ఒకటి నుంచి బహిరంగ స్థలాల్లో అమలు చేస్తామని ఓ పోలీసు అధికారి ప్రకటించారు.

పశ్చిమాసియాలో అమెరికా, ఇతర సామ్రాజ్య వాదులను వ్యతిరేకించటంలో తిరుగులేని వైఖరితో ఉన్నప్పటికీ అంతర్గతంగా మతఛాందసాన్ని మరింత పెంచేందుకు, విమర్శకులను అణచివేసేందుకు తీసుకున్న చర్యలతో పాటు ఆర్థికంగా జనజీవితాలు ప్రభావితం కావటంతో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెరుగుతోంది. దానికి ఒక రూపమే డైనమెట్ మాదిరి పేలిన హిజాబ్ వ్యతిరేక ఆందోళన. దేశంలో తాజా నిరసనలు ప్రారంభమై ఆదివారం నాటికి 129 రోజులు. "సయద్ అలీ (ఖమేనీ)ని గద్దె దింపే సంవత్సరమిదే, నియంతకు ఉరి, ఉరితీతల పాలనకు అంతం పలకాలి, హంతక ఐఆర్జిసిని శిక్షించాలి, ముల్లాల అధికారమింకేమాత్రమూ వద్దు" వంటి నినాదాలు చేస్తున్నారు. ఐఆర్జిసి మింగిన తమ సొమ్మును తిరిగి ఇచ్చివేయాలంటూ టెహరాన్లోని న్యాయాధికారుల భవనం ముందు క్రిప్టోలాండ్ ఆన్లైన్ ఎక్సేంజ్లో పెట్టుబడులు పెట్టిన వారు ఆదివారంనాడు ప్రదర్శన జరిపారు. దాదాపు మూడులక్షల మంది దాచుకున్న పొదుపు మొత్తాలను తిరిగి తమకు ఇచ్చివేయాలని గత రెండు సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నప్పటికీ పాలకుల నుంచి ఎలాంటి స్పందన లేదు. బాధితుల్లో పెన్షనర్లు, రిటైరైన వారు ఎక్కువ మంది ఉన్నారు. దేశంలో దిగజారుతున్న కరెన్సీ రియాల్ విలువ, పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెన్షన్లు పెంచాలన్న డిమాండ్ను ప్రభుత్వం పెడచెవిన పెట్టటం కూడా వీరిని ఆందోళనకు పురికొల్పుతోంది. దేశ సామాజిక భద్రతా నిధి పెట్టుబడి కంపెనీ ఒక వైపు ప్రతి ఏటా లాభాలు పొందుతుండగా వాటిని పెన్షనర్లకు బదలాయించక పోవటం, పెంపుదల గురించి చేసిన వాగ్దానాలను విస్మరించటం, గత బకాయిలు చెల్లించక పోవటం కూడా అసంతృప్తికి దోహదం చేస్తోంది. తప్పుడు కేసులతో ఉరిశిక్షలు వేసిన తమ వారి విడుదల కోరుతూ రాజధాని టెహరాన్లో జనవరి నెలలో మూడుసార్లు కుటుంబాలు, బంధుమిత్రులు ప్రదర్శనలు జరిపారు. తమ దండ్రులను ఉరితీయ వద్దంటూ పిల్లలు ప్లకార్డులు ప్రదర్శించారు. విదేశాల్లో ఉన్న ఇరానియన్లు కూడా పలుచోట్ల ప్రదర్శనలు జరిపి తమ ప్రభుత్వం మీద వత్తిడి తేవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఇరాన్ రాజుగా ఉన్న రెజా షా పహ్లవీ కాలంలో ఇరాన్లోని చమురు సంపదను అమెరికా, బ్రిటన్ కార్పొరేట్ల పరం చేశాడు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో 1941లో సింహాసనాన్ని వదిలిన తరువాత అతని కుమారుడు మహమ్మద్ రెజా షా అధికారంలోకి వచ్చాడు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత 1952 ఎన్నికల్లో గెలిచి ప్రధానిగా అధికారానికి వచ్చిన మహమ్మద్ మొసాదిక్ భూ సంస్కరణలు, చమురు కంపెనీలను జాతీయం చేయటంతో అమెరికా, బ్రిటన్ కుట్రపన్ని ఆ ప్రభుత్వాన్ని కూల్చివేశాయి. మొసాదిక్ను గృహ నిర్బంధంలో ఉంచటంతో ఏడాదిలోనే అధికారం కోల్పోయాడు. రాజు షా ఎంతగా కసి పెంచుకున్నా డంటే 1967లో మరణించిన మొసాదిక్ను ఇంట్లోనే ఖననం చేయించాడు. తరువాత కాలంలో షాను వ్యతిరేకిస్తూ అనేక మంది ఉద్యమించినా 1979లో మతశక్తులు అధికారాన్ని కైవశం చేసుకున్నాయి. కమ్యూనిస్టులను, ఇతర పార్టీలను నిషేధించాయి. పౌరహక్కులను కాలరాశాయి. షా వ్యతిరేక ఉద్యమం లో పాల్గొన్నవారిలో ఒకరైన మరియం రజావీ (69) ప్రతిపక్షాల తరఫున అధ్యక్షురాలిగా ప్రకటించుకొని ఫ్రాన్స్లో ప్రవాస ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఆమెను, ఆమె మద్దతుదార్లను ఉగ్రవాదులుగా చిత్రించి అరెస్టుచేసిన ఫ్రెంచి పాలకులు తరువాత వదలిపెట్టారు. ముల్లాల పాలనకు చరమగీతం పాడాలన్న తమ పౌరుల డిమాండ్ను పశ్చిమ దేశాలు గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని ఆమె తాజాగా పునరుద్ఘాటించారు.

కుర్దిస్తాన్ ప్రాంతం నుంచి తన కుటుంబ సభ్యులతో కలసి టెహరాన్ వచ్చిన మాషా అమిని అనే 22ఏండ్ల యువతి హిజాబ్ సరిగా ధరించలేదంటూ గతేడాది సెప్టెంబరు 13న "ఉపదేశ దళాలు" పట్టుకొని "నైతిక పోలీసులకు" అప్పగించాయి. వారు ఆమెను దారుణంగా కొట్టటంతో పదహారవ తేదీన మరణించింది. ఈ వార్తను విన్న మహిళలు పెద్ద ఎత్తున హిజాబ్ను వదలివేస్తున్నట్లు ప్రకటిస్తూ ఆందోళనకు దిగారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏదో ఒక చోట ఆందోళన కొనసాగుతూనే ఉంది. ఇదే క్రమంలో కార్మికులు, ఇతరులు కూడా తమ డిమాండ్లతో వారితో కలిశారు. వందలాది మందిని భద్రతాదళాలు చంపినట్లు చెబుతున్న అంకెలను ప్రభుత్వం అంగీకరించటం లేదు. అధికారిక మీడియా రెండువందల మంది మరణించినట్లు వార్తలు ఇచ్చింది. తాజా ఆందోళన ఇరాన్ వ్యవస్థలో నెలకొన్న తీవ్ర వైరుధ్యాలను వెల్లడిస్తున్నది. మొత్తంగా మత ఛాందసపాలన, పాలకులు పోవాలని కోరుకుంటున్నారు. ఇది మరొక విప్లవ పోరాటం అని కొందరు వర్ణిస్తున్నారు.

వర్తమాన ఆందోళన జిన్(మహిళలు), జియాన్ (జీవితం), ఆజాదీ(స్వేచ్ఛ) అనే భావనలతో నడుస్తున్నది. ప్రపంచ గ్యాస్లో 15శాతం, చమురు సంపదలో పదిశాతం ఇరాన్లో ఉంది. ఇప్పటి వరకు తోడింది పోను 2020లో వెలికి తీసిన మాదిరే తరువాత కూడా కొనసాగిస్తే మరో 145సంవత్సరాల పాటు తోడుకోవచ్చు. ఇంత సంపద ఉండి కూడా జనం ఇబ్బందులు పడుతున్నారంటే అంతర్గత విధానాలతో పాటు అవినీతి, అవకతవకలు, 2018 నుంచి పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షలు కూడా అందుకు దోహదం చేస్తున్నాయి. 2021నాటికి జీడీపీలో అప్పు 48, నిరుద్యోగం 12, ద్రవ్యోల్బణం 30శాతానికి పెరిగింది. గతేడాది సెప్టెంబరు తరువాత కరెన్సీ విలువ 20శాతం పతనమైంది. ఇలాంటి కారణాలతో 60 నుంచి 70శాతం జనాభా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్లు అంచనా. వారిలో 18.4శాతం మంది దుర్భరదారిద్ర్యంలో ఉన్నారు. దేశంలో 60శాతం ఉపాధి అసంఘటిత రంగంలో ఉంది. చట్టాలు అమలు జరిగే స్థితి లేదు, అసమానతలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం ఏడాదికి 6,700డాలర్లు కనీసవేతనంగా ఉంది. జనాల కొనుగోలు శక్తి రోజు రోజుకూ క్షీణిస్తున్నది. నెలల తరబడి



వేతనాలు ఇవ్వని స్థితి. సంఘం పెట్టుకొనే వీల్లేదు. ఇస్లామిక్ రిపబ్లిక్కుగా ప్రకటించిన గత 43సంవత్సరాలుగా కార్మికులకు ఎలాంటి హక్కులు లేవంటే నమ్మలేని నిజం. ఆర్థికంగా దిగజారుతూ వత్తిడి తట్టుకోలేక ఇటీవల అనేక మంది బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.

ఇరాన్లోని ఇస్లామిక్ గార్డులు ప్రజావ్యతిరేకులు, జనాన్ని అణచివేస్తూ సమాజాన్ని వెనక్కు నడిపిస్తున్న మతోన్మాదులు అన్నది నిజం. వారు 1979 నుంచీ చేస్తున్నది అదే, కానీ ఐరోపా పార్లమెంటు ఇప్పుడు వారిని ఉగ్రవాదులుగా ప్రకటించాలని తీర్మానించటం జనం మీద ప్రేమ కంటే ప్రభుత్వం మీద కక్ష తీర్చుకోవటమే అన్నది స్పష్టం. గార్డుల సంగతి జనం చూసుకుంటారు. విదేశాల జోక్యం తగనిపని. మిలిటరీ, పారామిలిటరీ, పోలీసులు ఉన్నప్పటికీ, అదనపు సృష్టి ఇరాన్ గార్డులు. ఆ సంస్థకు గతంలో కమాండర్గా పనిచేసి ప్రస్తుతం పార్లమెంటు స్పీకర్గా ఉన్న గాలిబఫ్ తీర్మానానికే పరిమితమైతే సరే, అంతకు మించి ముందుకు పోతే ప్రతికూలంగా స్పందిస్తామని అన్నాడు. నవాబియాన్ అనే ఎంపీ మరొక అడుగు ముందుకు వేసి సమర్ధించిన వారిని, ఆసియాలో తమను వ్యతిరేకించే వారిని కూడా ఉగ్రవాద దేశాలుగా ప్రకటించి తమ చట్టాల ప్రకారం శిక్షిస్తామని హెచ్చరించాడు. వారి కంపెనీలు ఎక్కడ ఉన్నా ధ్వంసం చేస్తామన్నాడు. ఐరోపా దేశాలు తమ స్వతంత్రతను కాపాడుకోవాలని, అమెరికాకు తోకలుగా మారవద్దని ఇరాన్ అధికారపక్ష పత్రిక హెచ్చరించింది. 1988లో ఇరాన్లోని వేలాది మంది అసమ్మతి ఖైదీల ఉరితీతకు కారకుడనే పేరుతో స్వీడన్ కోర్టులో విచారణ జరిపి శిక్షించిన ఉదంతాన్ని పేర్కొంటూ స్వీడన్ అధికారులను తమ వారు బంధించి తీసుకువచ్చి ఇరాన్లో విచారణ జరుపుతామని మరొక పత్రిక సంపాదకుడు హెచ్చరించాడు. ఇటీవల కొంత మంది టెహరాన్లోని బ్రిటన్, ఫ్రెంచి రాయబార కార్యాలయాలపై దాడి చేశారు.

గతేడాది అక్టోబరులో క్యూబా రాజధాని హవానాలో జరిగిన ప్రపంచ దేశాల, కమ్యూనిస్టు, వర్కర్స్ పార్టీల మహాసభలో పాల్గొన్న సీపీఐ(ఎం), సీపీఐతో సహా 62దేశాల పార్టీలు ఒక ప్రకటనలో ఇరాన్ ఆందోళన కారులకు, ఇరాన్ కమ్యూనిస్టులకు మద్దతు ప్రకటించాయి. పాలకుల అణచివేతను తీవ్రంగా ఖండించాయి. "దేవుడిని వ్యతిరేకించారు, ఇస్లాంకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు, ఇస్లామిక్ రాజ్యానికి, దేశ భద్రతకు ముప్పుగా పరిణమించారు" వంటి అభియోగాలను మోపి వేలాది మందిని కోర్టులలో విచారణ తతంగం జరుపుతున్నారని ఆ ప్రకటన పేర్కొన్నది.

గతేడాది అక్టోబరులో క్యూబా రాజధాని హవానాలో జరిగిన ప్రపంచ దేశాల, కమ్యూనిస్టు, వర్కర్స్ పార్టీల మహాసభలో పాల్గొన్న సీపీఐ(ఎం), సీపీఐతో సహా 62దేశాల పార్టీలు ఒక ప్రకటనలో ఇరాన్ ఆందోళన కారులకు, ఇరాన్ కమ్యూనిస్టులకు మద్దతు ప్రకటించాయి. పాలకుల అణచివేతను తీవ్రంగా ఖండించాయి. "దేవుడిని వ్యతిరేకించారు, ఇస్లాంకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు, ఇస్లామిక్ రాజ్యానికి, దేశ భద్రతకు ముప్పుగా పరిణమించారు" వంటి అభియోగాలను మోపి వేలాది మందిని కోర్టులలో విచారణ తతంగం జరుపుతున్నారని ఆ ప్రకటన పేర్కొన్నది. ఇరాన్లో భవిష్యత్ రాజకీయాలు ఎలా ఉండాలన్నది ఇరానీయులకు సంబంధించిన అంశమని స్పష్టం చేస్తూ పశ్చిమ దేశాలూ, మధ్య ప్రాచ్యంలోని మితవాద ప్రభుత్వాలు జోక్యం చేసుకోరాదని పేర్కొన్నాయి. ఇరాన్లో చరిత్ర పునరావృతం అవుతోందా అంటే అవకాశం ఉందని చెప్పవచ్చు. గతంలో రాజు షాను ఉరితీయాలని నినదించిన వారే నేడు సుప్రీం లీడర్ అలీ ఖొమేని ఉరికోసం డిమాండ్చేస్తున్నారు. మతాధికారులు గతంలో అమెరికా, బ్రిటన్ సామ్రాజ్యవాదులకు మద్దతు పలికిన చరిత్ర ఉంది. ఒక వేళ వర్తమాన ఆందోళన వారి ఉనికినే ప్రశ్నార్ధకం చేస్తే వారు స్వచ్ఛందంగా పదవి నుంచి తప్పుకుంటారా? జనాన్ని అణిచివేసేందుకు పశ్చిమ దేశాలతో చేతులు కలుపుతారా? అన్నది ప్రస్తుతానికి ఊహాజనిమే కావచ్చు గానీ, జరిగినా ఆశ్చర్యం లేదు!

సెల్: 8331013288



ధనవంతులదేనా భారతం..!

స్విట్జర్లాండ్ దేశపు దావోస్ నగరంలో జరుగుతున్న 'వరల్డ్ ఎకనమిక్ ఫోరం-2023' అనబడే ప్రపంచ సంపన్నుల సదస్సు వేదికగా తొలిరోజు విడుదల చేసిన 'సర్వైవల్ ఆఫ్ ది రిచెస్ట్ - ది ఇండియా సప్లిమెంట్' అనబడే నివేదిక పలు ఆసక్తికర, ఆశ్చర్యకర విషయాలను వెల్లడించింది. అత్యంత సంపన్నులు, కడుపేదల మధ్య పెరుగుతున్న అగాధాలతో ప్రపంచ జనాభాలో అధికశాతం ఆకలి చావుల అంచున నిలబడ్డారని తేల్చింది. 2021లో భారత దేశంలోని ఒకశాతం సంపన్నుల వద్ద 40.5శాతం సంపద మూలుగుతుండగా, 50శాతం పేదల వద్ద 3శాతం సంపద మాత్రమే ఉందని తెలుస్తున్నది. కరోనా మహావిపత్తు ప్రారంభం నుంచి (మార్చి -2020) నవంబర్ 2022 వరకు బిలియనీర్ల సంపద 121శాతం పెరిగినట్లు (రోజుకు 3608 కోట్లు నిమిషానికి 2.5 కోట్లు) విశ్లేషించారు.

దేశంలోని 10శాతం అత్యధిక ధనవంతుల నుంచి జీయస్టీ పన్ను కేవలం 3శాతం వసూలవుతుండగా, 50శాతం దిగువ వర్గాల బడుగుల నుంచి 64శాతం వసూలు అవుతునట్లు వివరించారు. బిలియనీర్ల నుంచి 20శాతం పన్నులు వసూలు చేయగలిగితే ఆ డబ్బుతో 50లక్షల పాఠశాల ఉపాధ్యాయులకు ఒక ఏడాది వేతనాలు ఇవ్వవచ్చని అంచనా వేశారు. 2020-22 మధ్య భారత బిలియనీర్ల సంఖ్య 102 నుంచి 166కు పెరగగా, నిరుపేదల సంఖ్య మాత్రం 19కోట్ల నుండి 35కోట్లకు పెరిగినట్లు తేల్చారు. దేశంలోని 100మంది అత్యంత ధనవంతుల వద్ద 54.12లక్షల కోట్ల సంపద పోగు అయ్యిందని, ఈ సంపదతో కేంద్ర ప్రభుత్వం 18మాసాలు దేశాభివృద్ధికి కావలసిన నిధులు విడుదల చేయవచ్చని పేర్కొనబడింది. బిలియనీర్లకు నందనవనంగా నిలిచిన భారతదేశం, పేదలకు మాత్రం ఆకలి రాజ్యంగా మారినట్లు ఆక్స్ఫామ్ వ్యాఖ్యానించడాన్ని ఓ హెచ్చరికగా తీసుకోవాలి.

బిలియనీర్లు అంతులేని లాభాలతో దూసుకుపోతున్న వేళ పేదలు కనీస అవసరాలకే నానా తంటాలు పడుతున్నారు. 2018లో 190 మిలియన్ల పేదలు ఉండగా, 2022లో వారి సంఖ్య 350మిలియన్లకు ఎగబాకడం గమనార్హం. 2022లో ఐదేండ్ల లోపు పిల్లల మరణాల్లో 65శాతం ఆకలి చావులేనని తేల్చారు. ధనవంతులకే దేశ ఫలాలు అందుతున్నట్లు, పేదలు పట్టెడన్నానికి పరితపిస్తున్నట్లు విశ్లేషించారు. 2020 నుంచి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా ఒక శాతం జనాభా 66శాతం నూతన సంపదను చేజిక్కించుకున్నారని, 90శాతం దిగువ తరగతి జనాభా అతి తక్కువ (ఆరు రెట్లు తక్కువ) సంపద పొందారని వర్ణించబడింది. గత నాలుగు దశాబ్దాలుగా ఆసియా, ఆఫ్రికా, యూరోప్, అమెరికా దేశాల్లో ధనవంతులపై పన్నులు తగ్గించడంతో పాటు పేదల వద్ద సరుకుల కొనుగోలు రూపంలో పన్నులు అధికంగా పొందినట్లు వివరించారు. భారత్లో కూడా పేదలపై పన్నుల పోటు పెంచడం, ధనికులపై పన్నులు తగ్గించడం అనాదిగా జరుగుతోంది. 2019లో కేంద్రప్రభుత్వం కార్పొరేట్ పన్నులను 30శాతం నుంచి 22శాతానికి తగ్గించగా, నూతన కంపెనీలకు 15శాతం పన్నులు మాత్రమే వేశారు. కార్పొరేట్లకు తగ్గించిన పన్నుల మొత్తం దాదాపు ఒక లక్ష కోట్లుగా అంచనా వేయగా, ఈ మొత్తంతో 1.4ఏండ్లు పనికి ఆహారం పథకాన్ని నిర్వహించవచ్చని అంచనా వేశారు.

ధనికుల కన్న పేదలు కట్టే పన్నుల రేటు అధికంగా ఉండడం ఆక్షేపణీయం. నేటి ప్రభుత్వాలు కుబేరుల నుంచి అధిక సంపద పన్నులు, వారసత్వ పన్నులు వేస్తూ రాబడి పెంచకపోవడం వల్ల అసమానతలు, లింగ భేదాలను తగ్గించే ప్రయత్నాలు సఫలం కావడం లేదు. కరోనా విపత్తు కాలంలో లాభాలార్జించిన సంపన్నుల నుంచి కనీసం 30శాతానికి పైగా పన్నులు వసూలు చేయాలని 80శాతం ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కుబేరుల నుంచి కనీసం 5శాతం అధికంగా పన్నులు వసూలు చేసినా ఆ నిధులతో 200కోట్ల ప్రపంచ మానవాళిని పేదరిక ఊబిలోంచి బయటకు లాగవచ్చని అంచనా వేస్తున్నారు. ఆర్థిక అసమానతలను తగ్గించడానికి సూపర్ రిచ్ వర్గం నుంచి అధిక పన్నులు వసూలు చేయడం, పేదలపై పన్ను భారాన్ని తగ్గించడంతో పాటు ప్రజాస్వామ్య పునరుజ్జీవనానికి ప్రభుత్వాలు కృషి చేయాలని సూచనలు కూడా ఇవ్వడం ఈ నివేదిక ప్రత్యేకతని చెప్పాలి. సంపద కూడబెట్టడానికి కాదని, అర్హులకు పంచడానికని ప్రభుత్వాలు తెలుసుకోవాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి - 9949700037

ఆడబిడ్డల్ని బతకనిద్దాం

ఆడపిల్ల అంటే ఈడపిల్ల కాదు అనే సంస్కృతి సమాజంలో నెలకొనడం బాలికల పాలిట శాపంగా పరిణమించింది. తల్లి గర్భంలో పెరుగుతున్నది ఆడ శిశువు అని తెలియగానే "భ్రూణ హత్యలకు" పాల్పడటం సర్వసాధారణ మైంది. పుట్టుక నుండీ, కుటుంబం నుండే ఆడ పిల్ల నిర్లక్ష్యానికీ వివక్షతకూ గురికావడం విచారకరం. పుట్టుకముందే ఆడపిల్లలు హత్యలకు గురవుతున్నారు. ఫలితంగా రోజు రోజుకీ ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది. 2011 గణాంకాల ప్రకారం 1000 మంది పురుషులకు 940 మంది స్త్రీలే ఉన్నారు. దేశంలో 26.5శాతం బాల్యవివాహాలు జరుగుతున్నాయి. ప్రపంచంలో జరుగుతున్న బాల్యవివాహాల్లో 40శాతం మన దేశంలోనే జరుగుతున్నాయని యూనిసెఫ్ వెల్లడించింది. బాలికలకు ఉన్నత విద్య సమస్యగా మారింది. నేటికీ 40శాతం పైగా బాలికలు పదవతరగతి కంటే ముందే బడి మానేస్తున్నారు. వ్యవసాయరంగంలో అసంఘటిత రంగంలో బాలకార్మికులుగా పని చేస్తున్నారు. శ్రమ దోపిడీకి, లైంగిక దాడులకూ బలవుతున్నారు. బాలికల భద్రత, హక్కుల రక్షణ పౌరసమాజం సామాజిక బాధ్యతగా గుర్తించాలి. ఆడపిల్లలకు మగ పిల్లలతో పాటే అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలి. ఆడపిల్లల అభివృద్ధే దేశాభివృద్ధిగా భావించాలి. ప్రభుత్వాలు, పౌర సమాజాలు మహిళా సాధికారితకు ఉద్యమిం చాలి. "ఆడపిల్లను పుట్టనిద్దాం.. బతుకనిద్దాం.. చదువనిద్దాం ఎదగనిద్దాం.." అన్న నినాదం విధానమైనప్పుడే బాలికల దినోత్సవం ఆశయాలు నెరవేరుతాయి.

(నేడు జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా)

నేదునూరి కనకయ్య, 9440245771

ప్రపంచంలో భారత్ స్థానం ఎక్కడ?

2014 మే 25న అధికారానికి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నికల మ్యానిఫెస్టోలో 30 సంక్షేమ పథకాలను ప్రకటించింది. దేశంలో 2025 నాటికి జాతీయ స్థూల ఉత్పత్తి ఐదు ట్రిలియన్ డాలర్లకు పెంచుతానని ప్రకటించింది. ప్రస్తుత స్థూల ఉత్పత్తి 2.66 ట్రిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నది. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రకటించింది. ప్రతి వ్యక్తికి ఏదో ఒక బీమా పథకాన్ని అమలు చేసి రక్షణ కల్పిస్తానని జీవన్ సురక్ష, జీవన్ జ్యోతి, అటల్ పెన్షన్ యోజన లాంటి పథకాలను ప్రవేశపెట్టింది. అందరికీ ఆహారం, ఉపాధి, ఆవాసం ఏర్పాటు చేస్తానని కూడా ప్రకటించింది. ఆహార ధాన్యాల ఉత్పత్తి పెంచడానికి 2వ హరిత విప్లవం ప్రారంభించింది. ఇందుకు గానూ రూ.33,270 కోట్లు 11శాఖలకు కేటాయించింది. కానీ ఇంత వరకు హరిత విప్లవానికి సంబంధించి ఉత్పాదకత, పెరుగుదలకు గాని, అందుకవసరమైన పరిశోధనలకు గాని, తగు ఏర్పాట్లేమీ చేయలేదు. 2020 మే 14న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రూ.20లక్షల కోట్ల ప్యాకేజీని ప్రకటించి, పారిశ్రామిక, వ్యవసాయ, సేవా రంగాలను అభివృద్ధిలోకి తెస్తామని చెప్పింది. నేటికీ ప్రకటించిన రూ.20లక్షల కోట్లల్లో 20శాతం కూడా వ్యయం చేయలేదు. దేశంలో ఆకలి, ఉపాధి కొరత తీర్చడానికి ఎలాంటి ప్రయత్నం జరగలేదు. ఈ ప్యాకేజీలో కాంట్రాక్టర్లకు మాత్రం ఊరట కలిగించారు. రూ.95వేల కోట్ల బాకీలో ఉన్న విద్యుత్ డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు రూ.90వేల కోట్లు ఇవ్వడంతో పాటు, విద్యుత్ రంగాన్ని కేంద్ర జాబితాలోకి తీసుకుంటామని పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టారు. ఈ బిల్లులో సబ్సిడీలు ఇవ్వకూడదని, క్రాస్ సబ్సిడీ ఉండకూడదని, విద్యుత్ ఉత్పత్తికి జరిగిన మొత్తం ఖర్చును వినియోగదారుల నుండి వసూలు చేయాలని నిర్ణయించింది. ఈ బిల్లు ఆమోదం పొందితే తెలంగాణ రాష్ట్రంలోని 1.65 కోట్ల విద్యుత్ కనెక్షన్లల్లో కోటి కనెక్షన్లు టారీఫ్ భారాలు భరించలేక కనెక్షన్లు వదులుకోవాల్సి వస్తుంది.


సారంపల్లి మల్లారెడ్డి

స్వచ్ఛ భారత్, కాలుష్య నివారణ (గంగానది ప్రక్షాళన) తదితర ప్రణాళికలు ప్రకటించడమే తప్ప, అందుకు కేటాయించే నిధులన్నీ కాంట్రాక్టర్ల జేబుల్లోకే వెళ్ళాయి. నేడు దేశంలోకి నూనెలు, పప్పులు, ఆయుధాలు పెద్ద ఎత్తున దిగుమతులవుతున్నాయి. వీటిని తగ్గించడానికి మేక్ ఇన్ ఇండియా పేరుతో, సెల్ఫ్ రిలయన్స్ పేరుతో ఉత్పత్తిని పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపున ఉత్పత్తి రంగాలను పూర్తిగా ముఖేష్ అంబానికి, గౌతం ఆదానికి ధారాదత్తం చేస్తున్నది. రక్షణశాఖలో ప్రస్తుతం ఉన్న 49శాతం నుండి 74శాతానికి పెంచుతూ ఎఫ్డీఐ (విదేశీ ప్రత్యక్ష నిధులు)కు అనుమతిచ్చింది. విమానయాన సంస్థకు ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించి 6 విమానాశ్రయాల ప్రయివేటీకరణకు తెరతీసింది. కార్పొరేట్లకు ఆదాయం వనగూర్చే ప్రభుత్వ సంస్థలన్నింటినీ బుక్ వ్యాల్యూకు అమ్మడానికి పూనుకున్నది. ఇప్పటికే రూ.10లక్షల కోట్ల విలువ గల ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మటం జరిగింది. అలాగే 27 బ్యాంకులను 12బ్యాంకులుగా కుదించి పోగైన నిధులను ఇప్పటికే బ్యాంకులకు రూ.10లక్షల కోట్లు ఎగవేసిన పెట్టుబడిదారులకు తిరిగి అప్పులివ్వడానికి ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నది. రిజర్వు బ్యాంకును కార్పొరేట్లకు కోరిన విధానాలను రూపొందించే సంస్థగా మార్చారు. ఆ విధంగా దేశంలోని అన్ని రంగాలను ప్రయివేటీకరణ పేరుతో కార్పొరేట్లకు అప్పజెపుతున్నారు.

ప్రజల పరిస్థితి ఏమిటి?

2022 డిసెంబర్ 31 నాటికి ప్రపంచ జనాభాలో భారతదేశం మొదటిదిగా నమోదైంది. 141.7కోట్ల ప్రజలతో భారతదేశం మొదటి స్థానం పొందగా, 141.2 కోట్లతో చైనా రెండవ స్థానంలోకి చేరింది. భారత జనాభాలో అధికారికంగా ప్రకటించిన లెక్కల ప్రకారం 34శాతం అత్యంత దారిద్ర్యరేఖకు దిగువనున్నారు. వాస్తవానికి ఆహార కొరతతో ఇబ్బంది పడుతున్నవారు 80కోట్ల మంది ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఉపాధి కోసం 25 కోట్ల మంది అనునిత్యం కార్యాలయాల వెంట, కంపెనీల వెంట, భవన నిర్మాణాల వెంట తిరుగుతున్నారు. కరోనా సందర్భంగా ఉపాధి కోల్పోయి 19 కోట్ల మంది వలస కార్మికులు తిరిగి గ్రామీణ ప్రాంతాలకు చేరారు. వీరితో కలిసి గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ రంగంపై 90కోట్ల మంది ఆధారపడి బతుకులీడుస్తున్నారు. దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలో 6వ స్థానంలో ఉన్నది. మొదటి వరుసలో అమెరికా 20.89, చైనా 14.72, జపాన్ 5.06, జర్మనీ 3.85, ఇంగ్లాండ్ 2.67 ట్రిలియన్ డాలర్లతో ఉండగా, భారతదేశం 2.66 ట్రిలియన్ డాలర్లతో 6వ స్థానంలో ఉన్నది. ఇప్పటికే బీజేపీ-ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం, చైనాను అధిగమించే దిశగా భారత ఆర్థిక వ్యవస్థ ముందుకెళ్తున్నదని ప్రకటించింది. 2.66 ట్రిలియన్ డాలర్ల ఆదాయం ఉన్న భారతదేశం 14.72ట్రిలియర్ డాలర్ల చైనాతో పోటీకి వెళ్ళగలదా?

నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి బదులు కేంద్రం ఉన్న ఫ్యాక్టరీలను మూసివేసి నిరుద్యోగుల సమస్యను పెంచుతున్నది. కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టేందుకు పేరుతో లాభాలు ఆర్జిస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముతున్నది. మానవాభివృద్ధి సూచికలో భారతదేశం గతంలో 104వ స్థానంలో ఉండగా, నేడు 132వ స్థానానికి పడిపోయినట్లు 2021-22 రిపోర్టు గత సెప్టెంబర్ 8న ప్రకటించింది. 191 దేశాల్లో భారతదేశం 132వ స్థానంలో ఉన్నది. ఆకలి సూచికలో 121 దేశాల్లో భారతదేశం 107వ స్థానంలో ఉన్నది. ఆరోగ్య సూచికలో 195 దేశాల్లో భారతదేశం 66వ స్థానంలో ఉన్నది. ఆరోగ్య సూచికలో కూడా చిన్న దేశాల కన్నా వెనుకబడే ఉన్నాము. అప్పుల విషయం పరిశీలిస్తే, స్వదేశీ, విదేశీ అప్పులు కలిసి దేశం 135 లక్షల కోట్ల బాకీలో ఉన్నది. విదేశీ రుణం వరకే పరిశీలిస్తే 620.7 బిలియన్ డాలర్ల రుణంలో దిగబడి ఉన్నది. యేటా రూ.12 లక్షల కోట్లు ఈ రుణాలకు వడ్డీల క్రింద చెల్లిస్తున్నాం. రుణాలు తేవడమే తప్ప, ఇంత వరకు చెల్లింపులు ప్రారంభించలేదు. చెల్లింపులు ప్రారంభించబడితే భారత ఆర్థిక వ్యవస్థ తట్టుకోలేదు. 1947 ఆగస్టున డాలర్కు రూపాయి సమానం కాగా, నేడు డాలర్కు రూ.83కు విలువ పడిపోవడం ఇందుకు ప్రత్యక్ష నిదర్శనంగా ఉన్నది. సహజంగా అప్పులు తెస్తే,



ఆస్తుల సంపాదనకు వ్యయం చేస్తారు. కానీ భారతదేశంలో ఉత్పాదకరంగానికి కాకుండా, అనుత్పాదక రంగానికి ఆ నిధులు వ్యయం చేయడం వల్ల తిరిగి చెల్లించే ఆర్థిక స్తోమత దేశానికి లేకుండా పోతున్నది. ఏ రంగంలో చూసినా భారతదేశం 2014 నుండి 2023 జనవరి వరకు అన్ని రంగాల్లో వెనుకబాటుతనాన్నే ప్రదర్శిస్తున్నది. ఇప్పటికే ఎగుమతి, దిగుమతుల్లో రూ.10లక్షల కోట్ల లోటు ఉన్నది. రూ.35లక్షల కోట్ల దిగుమతులు కాగా, రూ.25లక్షల కోట్ల ఎగుమతులు చేస్తున్నాము. ఇందులో ఆహార

ఏ రంగంలో చూసినా భారతదేశం 2014 నుండి 2023 జనవరి వరకు అన్ని రంగాల్లో వెనుకబాటుతనాన్నే ప్రదర్శిస్తున్నది. ఇప్పటికే ఎగుమతి, దిగుమతుల్లో రూ.10లక్షల కోట్ల లోటు ఉన్నది. రూ.35లక్షల కోట్ల దిగుమతులు కాగా, రూ.25లక్షల కోట్ల ఎగుమతులు చేస్తున్నాము. ఇందులో ఆహార ధాన్యాలు రూ.5లక్షల కోట్ల వరకు దిగుమతి అవుతున్నాయి.వ్యవసాయ రంగంతో పాటు, అన్ని రంగాల్లో పరిశోధనలు మూసివేసారు. టెక్నాలజీతో సహా. ఆహారధాన్యాలను కూడా దిగుమతి చేసుకుంటున్నాం. ఇలాంటి దుస్థితి మరో ఐదు సంవత్సరాలు కొనసాగితే మనదేశం అగ్రదేశాలకు దిగుమతుల "డంపింగ్ కేంద్రం"గా మారుతుంది.

ధాన్యాలు రూ.5లక్షల కోట్ల వరకు దిగుమతి అవుతున్నాయి. సాగుభూమి 43కోట్ల ఎకరాలు ఉండగా, 9కోట్ల ఎకరాలు బీడ్లుగా మారాయి. ఉన్నత విద్య అభ్యసించినవారు ఇక్కడ ఉపాధి లేదని విదేశాలకు వెళ్లిపోతున్నారు. ఇప్పటికే దాదాపు వివిధ దేశాలకు ఐదుకోట్ల మంది వెళ్లినట్లు వలస గణాంకాలు చెబుతున్నాయి. మేధావులంతా విదేశాలకు వెళ్ళిపోవడంతో దేశాభివృద్ధికి తోడ్పడే మేధస్సు కొరత ఏర్పడింది. అందుకే వ్యవసాయ రంగంతో పాటు, అన్ని రంగాల్లో పరిశోధనలు మూసివేసారు. టెక్నాలజీతో సహా. ఆహారధాన్యాలను కూడా దిగుమతి చేసుకుంటున్నాం. ఇలాంటి దుస్థితి మరో ఐదు సంవత్సరాలు కొనసాగితే మనదేశం అగ్రదేశాలకు దిగుమతుల "డంపింగ్ కేంద్రం"గా మారుతుంది. అందువల్ల ఇప్పటికైనా ప్రణాళికా బద్ధమైన ఉత్పత్తిని, దేశంలోని మౌలిక వసతులను సద్వినియోగం చేసుకునే విధానాలను రూపొందించితే తప్ప ముందుకెళ్ళలేం. ప్రణాళికా విభాగాన్ని రద్దుపరచి నీతి ఆయోగ్ తేవడం దుష్పరిణామమే తప్ప మరొకటికాదు. తప్పుడు విధానాలు ఇలాగే కొనసాగితే భవిష్యత్ తరాలు మరింత దెబ్బతింటాయి.

సెల్:9490098666

పిల్లల్లో నైపుణ్యం పెంచడానికి..?



'స్వీయ ప్రేరణ' ఈ పదాన్ని తేలిగ్గా తీసుకుంటాం. కానీ పిల్లలు చదువుల్లో ముందుండటానికి, పెద్దయ్యాక జీవితంలో విజయం సాధించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. స్వీయ ప్రేరణ అలవరచుకున్న పిల్లలు మిగతా వారి కంటే ఎక్కువ తార్కిక శక్తిని కలిగి ఉండటమే కాక వాళ్ల నైపుణ్యాలను, జ్ఞానాన్ని మరింత ప్రభావవంతంగా ఉపయోగించుకుంటారని పరిశోధనలు చెబుతున్నాయి. పిల్లల్లో ఈ నైపుణ్యాన్ని పెంచడానికి నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం..

- సమస్య వచ్చినప్పుడు దాన్నే తవ్వుకుంటూ కూర్చోకుండా పరిష్కార మార్గాన్ని అన్వేషించేలా పిల్లల ఆలోచనా విధానాన్ని మార్చాలి. ఇలా చేయడం వల్ల జీవితం పట్ల వారిలో సానుకూల దృక్పథం అలవడుతుంది.
- ఫలితంతో నిమిత్తం లేకుండా పిల్లలు పని చేయడంలో చూపే చొరవని, వారి కష్టాన్ని గుర్తించి అభినందించండి. అలా చేయటం వల్ల వారు సమస్యలను ఎదుర్కొనే నైపుణ్యాలను సాధించడమే కాకుండా విజయం సాధించేవరకూ ప్రయత్నిస్తారు. విజయాల్ని, అపజయాలను సమానంగా స్వీకరిస్తూ జీవితంలో ముందుకు వెళ్లగలుగుతారు.
- పిల్లలకు వాళ్ల వయసుకు తగ్గ సవాళ్లు ఇవ్వాలి. దానివల్ల పోరాట పటిమ అలవడుతుంది. కచ్చితమైన, స్పష్టమైన లక్ష్యాలను ఇవ్వండి. దాన్ని నిత్యం చూసుకునేలా ఓ చార్టులా రూపొందించి ఇవ్వండి.
- పిల్లలకు ఆసక్తి ఉన్న విషయాలు నేర్చుకునేందుకు ప్రోత్సహించండి. దాంతో వారు విషయాన్ని మరింత బాగా అర్థం చేసుకుంటారు. ఉదాహరణకు వారు ఆసక్తితో ఏదైనా ప్రయత్నించాలనుకుంటే చేయనివ్వండి. దాని వెనుక ఉన్న కష్టమేంటో అర్థమవుతుంది.
- పిల్లలు ఏది చేసినా బహుమతులు ఇవ్వడం కొందరికి అలవాటు. ఇష్టపడి చేసే పనికి కూడా బహుమతులు ఇవ్వడం వల్ల ఆసక్తి తగ్గిపోతుంది. కాబట్టి కేవలం ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే బహుమతులు ఇవ్వడం ఉత్తమం.
- పిల్లలు తల్లిదండ్రుల నుంచి ఎక్కువ నేర్చుకుంటారు. కాబట్టి అమ్మానాన్నలు పిల్లలకు ఆదర్శంగా ఉండాలి. మనం చేసిన పని ఫలితం పిల్లలపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందో అంచనా వేసుకోవాలి.

ఇట్ల చేద్దాం



గుమ్మడి పేస్ట్‌కు కొద్దిగా నిమ్మరసం, రెండు చెంచాల చక్కెర జత చేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని 15 నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇది ముఖానికి మంచి టోనర్‌లా పనిచేస్తుంది. ఫలితంగా ముఖ వర్ఛస్సు ఇనుమడిస్తుంది.

శ్రామిక మహిళల భవిత ఏమిటి?

చదువు మధ్యలోనే ఆపేసిన అమ్మాయిలను తిరిగి పాఠశాలకు రప్పించాలి. ఉద్యోగాలు కోల్పోయిన యువతులకు ఉపాధి కల్పించాలి. ఆరోగ్య సంరక్షణ సేవలపై దృష్టిని పునరుద్ధరించాలి. విధాన రూపకల్పనలో ఎక్కువ మంది మహిళలను చేర్చాలి. ఇటువంటి విషయాల్లో లింగ అసమానతలను పరిష్కరించడానికి కొన్ని చర్యలు అమలు చేయాల్సిన అవసరం ఉందని ఇటీవల విడుదలైన కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆ వివరాలేంటో తెలుసుకుందాం...



మెకిన్సే జులై 2020 అధ్యయనం, జులై 2021 ILO నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 1.8 రెట్లు కంటే ఎక్కువ మంది ఉపాధి కోల్పోయారని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా శ్రామిక మహిళలపై మహమ్మారి విధ్వంసం సృష్టించిందనే వాస్తవానికి సాక్ష్యంగా ఈ నివేదికలు ఉన్నాయి. మహమ్మారి లింగ అసమానతలను మరింత పెంచింది. శ్రామికశక్తిలో ప్రపంచ మహిళల భాగస్వామ్యం 13 మిలియన్లకు తగ్గుతుందని అంచనా వేయబడింది. అయితే పురుషుల ఉపాధి కాస్త పుంజుకుంటుంది. ప్రపంచం సాధారణ స్థితికి సిద్ధమవుతున్నప్పుడు ఈ మహమ్మారి మహిళా శ్రామికశక్తిపై చూపిన ప్రభావాన్ని మనం తెలుసుకోవాలి. కోల్పోయిన అవకాశాలను తిరిగి పొందేందుకు కృషి చేయాలి.

లింగ వ్యత్యాసం

వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వారి గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ 2021 లింగ సమానత్వానికి సంబంధించి 39 సంవత్సరాల గ్లోబల్ స్టెప్ బ్యాక్‌ను అంచనా వేసింది. గత నాలుగు దశాబ్దాలుగా మనం చాలా కోల్పోయాము. మహమ్మారిని ఎదుర్కోవడానికి ప్రపంచం సన్నద్ధ మవుతున్నందున సమయంలో మహిళల ఆరోగ్యం, విద్య, ఉపాధి వెనుక భాగంలోనే ఉన్నాయి. గత రెండు సంవత్సరాలుగా లైంగిక, పునరుత్పత్తి విషయంలో జాగ్రత్తలు తీసుకునే అవకాశం లేకపోవడంతో గర్భస్రావాలు విపరీతంగా పెరిగాయి. మహమ్మారికి ముందు ప్రపంచ ఉపాధిలో 39శాతం మహిళలు సహకరించారు. అయితే 54శాతం మంది పని భారం కారణంగా ఉద్యోగాలు వదులుకున్నారు. మహమ్మారి సమయంలో వనరులకు అనాలోచితంగా ప్రాధాన్యం ఇవ్వడం మహిళల శారీరక, మానసిక క్షేమాన్ని దెబ్బతీసింది. మహిళా ఆరోగ్య సేవలు అత్యవసరమైన ఆరోగ్య సేవలు అనే వాస్తవాన్ని గుర్తుచేసింది. మహిళల ఆరోగ్యం, విద్య, ఉపాధి రంగాలలో నిర్లక్ష్యం మొత్తం కుటుంబం, సమాజ మానసిక, శారీరక శ్రేయస్సుకు హానికరం.

కోల్పోయినవి తిరిగి పొందాలి

బాలికలు, యువతులను తిరిగి పాఠశాలకు, ఉద్యోగాలకు తీసుకురావడం, ఆరోగ్య సంరక్షణ సేవలపై దృష్టిని పునరుద్ధరించడం, విధాన రూపకల్పనలో ఎక్కువ మంది మహిళలను చేర్చడం వంటి లింగ అసమానతలను పరిష్కరించడానికి కొన్ని చర్యలు అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఈ చర్యలు బాలికలు, మహిళలను శక్తివంతం చేయడానికి సహాయపడతాయి. ఇది సానుకూల మార్పులను స్వీకరించడానికి మనస్తత్వాలను మారుస్తుంది. మనందరం మరింత సమానమైన, న్యాయమైన సమాజాన్ని సృష్టించేందుకు పక్షపాతాలను తగ్గించే దిశగా కృషి చేయడం చాలా అవసరం. ఆరోగ్యం, విద్య, పిల్లల సంరక్షణ, ఉపాధికి సంబంధించి మహిళల సమస్యలను పరిష్కరించకపోతే 2030లో ప్రపంచ GDP వృద్ధి $1 ట్రిలియన్ తక్కువగా ఉంటుందని మెకిన్సే అధ్యయనం అంచనా వేసింది.

విధానాల అమలు



ప్రపంచ సమాజం పనిలో సమానత్వం వంటి కీలక లక్షణాలపై దృష్టి సారించి లింగ సమానత్వాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా పని చేయాలి. అవసరమైన సేవలకు ప్రాధాన్యం ఇవ్వడం, ఆర్థిక అవకాశాలను కల్పించడం, చట్టపరమైన రక్షణ, రాజకీయ స్వరానికి భరోసా ఇవ్వడం అవసరం. నిర్ణయాధికారంలో ఎక్కువ మంది మహిళలను చేర్చుకోవడంతో ఇది ప్రారంభమవుతుంది. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ పథకం కింద లబ్ధిదారులలో కనీసం మూడింట ఒక వంతు మంది మహిళలు ఉండాలని భారత ప్రభుత్వం ఆదేశించడం దీనికి ఒక ముఖ్యమైన ఉదాహరణ. 2020-21లో ఉపాధిహామీ కింద ఉపాధి పొందిన శ్రామిక శక్తిలో 53శాతం మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతేకాకుండా ఉపాధిహామీ అమలు చేసే స్థానిక పంచాయతీలు 50శాతం మహిళా ప్రాతినిధ్యం కలిగి ఉండాలి.

కేరళలో కుటుంబశ్రీ



కేరళలో మహిళల కోసం కుటుంబశ్రీ జీవనోపాధి కార్యక్రమం ద్వారా మహిళలకు జీవనోపాధి కార్యక్రమాలను ఎలా ప్రోత్సహించాలనే దానిపై మంచి ప్రయత్నం జరిగింది. కేరళలోని కుటుంబశ్రీ స్టేట్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ అమెజాన్ ఇండియాతో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఇందులో 2,000 మంది సూక్ష్మ మహిళా పారిశ్రామికవేత్తలు పేద పిల్లలకు పౌష్టికాహారాన్ని వండడానికి, సరఫరా చేయడానికి 242 యూనిట్లను నిర్వహిస్తున్నారు. ఈ మహిళలు 33,000 కంటే ఎక్కువ అంగన్‌వాడీలు లేదా పిల్లల సంరక్షణ కేంద్రాలకు ఆహార పదార్థాలను సరఫరా చేస్తారు. తద్వారా వార్షికంగా $1 బిలియన్ల టర్నోవర్‌ను ఉత్పత్తి చేశారు.

డిజిటల్ అక్షరాస్యత పెంచాలి

ప్రస్తుత సమాజం డిజిటల్ యుగంగా మారిపోయింది. దీనికి సాంకేతికతను ఉపయోగించుకోవడం కీలకం. కాబట్టి విద్యకు అత్యంత ప్రాధాన్యం పెరిగిపోయింది. నేటి డిజిటల్ యుగంలో మహిళలకు సమాన అవకాశాలను అందించడానికి, ఆరోగ్య సంరక్షణ, విద్య, ఉపాధికి ప్రాప్యతను పెంచడానికి డిజిటల్ అక్షరాస్యత సహాయపడుతుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద మహిళలకు డిజిటల్, ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించాల్సిన అవసరం చాలా ఉంది. దీనివల్ల సుదూర ప్రాంతాలకు కూడా తాజా సాంకేతిక పరిణామాలను ఉపయోగించుకోవచ్చు. తక్కువ ధర స్మార్ట్‌ఫోన్‌లు, స్మార్ట్ ఫీచర్ ఫోన్‌లు ఇంటర్నెట్‌కు ప్రాధాన్యం అందించడంలో, విస్తృత డిజిటల్ చేరికకు మద్దతు ఇవ్వడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి.

కొత్త పుంతలు తొక్కాలి



సాంకేతికత పట్ల అపనమ్మకం, భయం డిజిటల్ రంగంలో మహిళల స్థానాన్ని గణనీయంగా దెబ్బతీశాయి. సహాయం కోసం ఇతరులపై ఆధారపడేలా చేసింది. డిజిటల్ అక్షరాస్యత వారి పరిధులను విస్తరించడానికి, వారిని స్వావలంబన మార్గంలో ఉంచడానికి వీలు కల్పిస్తుంది. ఆన్‌లైన్ దూరవిద్య ప్రోగ్రామ్‌ల ద్వారా నైపుణ్యం పెంచడం లేదా కొత్త నైపుణ్యాలను సంపాదించడం ద్వారా వృద్ధికి కొత్త అవకాశాలను సృష్టించడంలో ఇది వారికి సహాయపడుతుంది. అందువల్ల రిమోట్ హెల్త్ కన్సల్టేషన్ ప్రోగ్రామ్‌ల ద్వారా మహిళల విద్య, ఉపాధి, ఆరోగ్య పరిధిని విస్తరించడానికి సాంకేతికతను ఉపయోగించుకోవచ్చు. మహమ్మారి అందరికీ విపరీతమైన సవాళ్లను సృష్టించింది. ముఖ్యంగా మహిళలకు. మహమ్మారి ప్రభావం నుండి మనం నెమ్మదిగా కోలుకుని, తదుపరి సాధారణ స్థితికి సిద్ధమవుతున్నప్పుడు మహిళలకు సమాన అవకాశాలు సృష్టించడానికి కొత్త పుంతలు తొక్కడం మన సామూహిక సామాజిక బాధ్యత.

అనుకున్న టైంకు సిద్ధం చేయాలి...

(మొదటిపేజీ తరువాయి)

నుంచి 12:30 గంటల మధ్య ముహూర్తం నిర్ణయించారు. ఈ భవనానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయ భవనంగా సీఎం కేసీఆర్ నామకరణం చేసిన విషయమూ విదితమే. ఆయనే ఈ భవనాన్ని ప్రారంభించనున్నారు. ప్రారంభోత్సవానికి ముందు వాస్తుపూజ, చండీయాగం, సుదర్శనయాగం నిర్వహించనున్నామని అధికారవర్గాలు తెలిపాయి.

ప్రారంభోత్సవానికి హాజరు కానున్న ముఖ్యమంత్రులు

సీఎం కేసీఆర్ ప్రారంభించే సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తమిళనాడు సీఎం స్టాలిన్, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్, బీఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్, ఇతర రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు కూడా హాజరుకానున్నారు. సచివాలయం ప్రారంభం తర్వాత పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగసభ నిర్వహించనున్నట్టు సమాచారం.

అంబేద్కర్ భవన్ పనులు...విశిష్టతలు

హుస్సేన్ సాగర్ తీరాన ఒక పక్క జ్ఞానబోధి బుద్ధుడు, మరో పక్క రాజ్యాంగనిర్మాత, కర్తవ్యదీక్షాపరుడు డా. బీఆర్ అంబేద్కర్, ఎదురుగా త్యాగాలను గుర్తుచేసే అమరవీరుల దీపకళిక నిర్మాణాలతో, దేశంలోనే కనీవిని ఎరుగని రీతిలో, అత్యంత వైభవోపేతంగా తెలంగాణ ఆత్మగౌరవాన్ని నలుదిశలా చాటేలా నిర్మితమవుతూ మరికొద్ది రోజుల్లో ప్రారంభోత్సవానికి సిద్ధమౌతున్న తెలంగాణ ప్రజా పరిపాలనా సౌధం.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయ భవనం తుదిమెరుగులు దిద్దుకుంటున్నది. సీఎం కేసీఆర్ దార్శనికత, అత్యంత సహజమైన రీతిలో, నలు దిశలనుంచి సహజమైన గాలి, వెలుతురు ప్రసరించేలా, ఆహ్లాదకరమైన వాతావరణంలో సచివాలయ సిబ్బంది విధులు నిర్వర్తించేలా దేశంలోనే అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు, గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌తో రాష్ట్ర సచివాలయం నిర్మాణవుతున్నది. సీఎం కేసీఆర్ పుట్టిన రోజు ఫిబ్రవరి 17న ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్నది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయ భవన నిర్మాణ పనుల పురోగతిని సీఎం కేసీఆర్ మంగళవారం మధ్యాహ్నం పరిశీలించారు. తుదిమెరుగులు దిద్దుకుంటున్న సచివాలయ ముఖద్వారం మొదలుకొని నలు దిక్కులా కలియతిరిగి అణువణువునూ సీఎం కేసీఆర్ పరిశీలించారు. దాదాపు రెండు గంటలకు పైగా సాగిన సచివాలయ పనుల పురోగతి పరిశీలనలో, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సహా ఇంజినీర్లు, వర్కింగ్ ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. ప్రధాన ద్వారం గుండా పనులు తనిఖీ చేపట్టారు. రక్షణ వ్యవస్థలను అమరుస్తూ తుది దశకు చేరుకున్న ప్రహారిగోడ నిర్మాణాన్ని పరిశీలిస్తూ ముందుకు సాగారు. ప్రధాన కట్టడానికి బయటి దిశగా నిర్మిస్తున్న రోడ్లనూ పరిశీలించారు. అక్కడనుంచి నేరుగా నైరుతి దిక్కుగా నడుచుకుంటూ వెళ్లిన సీఎం, అక్కడ బ్యాంకులు, క్యాంటీన్, ఏటీఎంలు, మీడియా సెంటర్ కోసం చేపట్టిన నిర్మాణాలను, సందర్శకుల కోసం నిర్మిస్తున్న వెయిటింగ్ హాళ్లను చూశారు. అక్కడి సౌకర్యాలు తదితర వివరాలను, ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సీఎం కేసీఆర్‌కు వివరించారు. సచివాలయ ఉద్యోగుల కోసం నైరుతి దిశలో కడుతున్న ప్రార్థనా మందిరాన్ని సీఎం తిలకించారు. ఆ తర్వాత పడమటి వైపు ఉన్న అంతర్గత రోడ్లు, వాటి వైశాల్యం, తుది నిర్మాణాలకు వాడుతున్న సిమెంటు తదితర నాణ్యతపై సీఎం ఆరా తీశారు. పడమటలో సచివాలయ ఉద్యోగుల



అవసరాల కోసం కడుతున్న భవనాన్ని కూడా సీఎం చూశారు. దివ్యాంగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న వసతులనూ పరిశీలించారు. వాహనాల కోసం ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రాంతాలను సీఎం సందర్శించారు. అక్కడనుంచి తిరిగి నేరుగా సచివాలయ ప్రధాన ద్వారం గుండా మెట్లెక్కి మొదటి అంతస్థుకు చేరుకున్నారు. మెట్లకు కుడి ఎడమ పక్కన ఏర్పాటు చేయాల్సిన అంశాల గురించి ఇంజినీర్లకు సూచించారు. తొలి అంతస్థు కలియదిరిగిన సీఎం లిఫ్టు ద్వారా 6వ ఫ్లోరులోని సీఎం చాంబర్‌కు చేరుకున్నారు. అక్కడ జరుగుతున్న ఫాల్స్ సీలింగ్, వుడ్ ప్యానెలింగ్, ఏసీ ఫిట్టింగులు తదితర తుది మెరుగుల పనులను సీఎం క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం, చీఫ్ సెక్రటరీ ఛాంబర్‌ను, సీఎంవో కార్యదర్శులు, పీఆర్వోలు, తదితర సీఎంవో సిబ్బంది సహా ప్రభుత్వ సలహాదారుల కోసం నిర్మించిన కార్యాలయాలను సీఎం పరిశీలించారు. సీఎం ఛాంబర్‌లో మార్పులు చేయాలని సూచించారు. అదే ఫ్లోర్ మీద ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ హాళ్లను వాటిల్లో చేపట్టిన ఫాల్స్ సీలింగ్ పనులను పరిశీలించారు. కారిడార్లలో తుది దశకు చేరుకున్న మార్బుల్ పాలిషింగ్, పెయింటింగ్ పనులు, ఎలివేషన్‌లో భాగంగా జీఆర్సీ తో చేసే కళాకతులు, చివరిదశ పనులను మరింత సజనాత్మకంగా నాణ్యతతో పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. సచివాలయంలో నిరంతరం ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే దిశగా ఏర్పాటు చేసిన సిగ్నల్ బూస్టింగ్ సిస్టమ్‌ను సీఎం తనిఖీ చేశారు. ఆరవ అంతస్తు నుంచి అటు హుస్సేన్‌సాగర్ తీరం వైపు నిర్మితమవుతునన కట్టడాలను కిటికీ నుంచి బయటికి వంగి చూసారు.

ఇంటీరియర్ డిజైన్లు, కరెంటు పనులు, ఏసీల ఫిట్టింగ్, పిల్లర్లకు, స్థంభాలకు జరుగుతున్న కళాత్మక ఆర్ట్ వర్కు పనులు, పెయింటింగ్ పనులను పరిశీలించిన సీఎం నిర్మాణ సంస్థ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ప్రీమియం మార్బుల్ స్టోనింగ్, వుడ్ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రానైట్, మార్బుల్, ఫాల్స్ సీలింగ్, జీఆర్సీ పనులు, లిఫ్టుల పనుల తీరును సీఎం అడిగి తెలుసుకున్నారు.

ఆరవ ఫ్లోర్ నుంచి లిఫ్టు ద్వారా కిందికి దిగిన సీఎం మొదటి అంతస్తుకు చేరుకున్నారు. అక్కడనుంచి మెట్లు దిగి ప్రధాన ద్వారానికి ఎదురుగా రెండు వైపుల ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫౌంటేన్లను పరిశీలించారు. ఉత్తర తూర్పు ఈశాన్య దిశగా నిర్మితమవుతున్న లాన్, రోడ్లు, పార్కింగ్‌తోపాటు గార్డెనింగ్ పనులను పరిశీలించారు. మ్యాపు ద్వారా అన్ని నిర్మాణాల తీరును పరిశీలిస్తూ, వర్క్ ఏజెన్సీలను, మంత్రిని అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి కాలి నడకన రాళ్లమీద నడుస్తూ, నిర్మాణానికి ఉపయోగించే కర్రలు, ఇనుప సామాగ్రిని దాటుతూ కలియతిరిగారు.

వీఆర్వీ టెక్నాలజీతో ఏర్పాటు చేసిన ఏసీ ప్లాంట్లు, జనరేటర్లు అత్యున్నతస్థాయి రక్షణ కోసం నెలకొల్పిన ఫైర్ ఫైటింగ్ సిస్టమ్‌ను సీఎం పరిశీలించారు. సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లను పరిశీలించారు. ల్యాండ్ స్కేప్, సివరేజ్ వర్క్స్, రెడ్ సాండ్ స్టోన్, ఫైర్ వర్క్స్, ఎలక్ట్రికల్ వర్క్ ఫ్లోర్ పనులపై ఇంజినీర్లకు మంత్రి ప్రశాంత్ రెడ్డికి సూచనలు చేశారు.

ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ వెంట రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు మధుసూధనాచారి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, ఆరూరి రమేశ్, దివాకర్ రావు బీఆర్‌ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, ఆర్ అండ్ బీ ఇంజినీర్ ఇన్ చీఫ్ ఐ గణపతిరెడ్డి, ప్రభుత్వ నిర్మాణ సలహాదారు సుద్దాల సుధాకర్ తేజ, సచివాలయ నిర్మాణ సంస్థ షాపూర్జీ పల్లోంజీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ మేయర్ ఎన్నిక మళ్లీ వాయిదా

న్యూఢిల్లీ : ఢిల్లీ మేయర్ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. మంగళవారం ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) సమావేశం కాగా, బీజేపీ, ఆప్ కౌన్సిలర్ల నినాదాలతో సభ ఉద్రిక్తంగా మారింది. ఇరు పార్టీల కౌన్సిలర్లు ఇష్టమున్నట్టుగా వ్యవహరించారు. పోటాపోటీ నినాదాలతో సభ హోరెత్తింది. దీంతో సభలో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని, ఈ తరుణంలో సభ నిరవధికంగా వాయిదా వేస్తూ ప్రిసైడింగ్ అధికారి సత్యశర్మ ప్రకటించారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక వాయిదా పడటం ఇది రెండోసారి. జనవరి 6న కూడా ఇదే రీతిలో ఎన్నిక ప్రక్రియ ఆగిపోయింది. ఆ రోజు సభ్యుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె.సక్సేనా నియమించిన ప్రిసైడింగ్ అధికారి సత్యశర్మ మొదట 10మంది నామినేటెడ్ కౌన్సిలర్స్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. అయితే మేయర్ ఎన్నికలో వారు ఓటు వేయడానికి అనుమతి లేదని ఆప్ వెల్లడించింది. క్రితంసారి వారి ప్రమాణ స్వీకారం విషయంలోనూ ఆప్ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. మేయర్ ఎన్నికను బీజేపీ అనుకూలంగా మార్చేందుకు, ఉద్దేశపూర్వకంగానే వారిని నామినేట్ చేశారని విమర్శించింది. ఇదిలాఉండగా, జనవరి ప్రారంభంలో సభలో జరిగిన రసాభాసను దృష్టిలో ఉంచుకొని ఈసారి కార్పొరేషన్ కేంద్ర కార్యాలయం వద్ద భారీ భద్రతను ఏర్పాటుచేశారు. మార్షల్స్‌ను సిద్ధంగా ఉంచారు. డిసెంబర్‌లో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆప్ విజయం సాధించింది. ఇక్కడ 15ఏండ్ల బీజేపీ పాలనను ఆప్ ఊడ్చేసింది. మొత్తం 250 వార్డుల్లో మెజార్టీ మార్క్ 126ను దాటి..134 స్థానాలను ఆప్ కైవసం చేసుకుంది. ఆప్ తరపున షెల్లీ ఒబేరాయ్ మేయర్ పదవికి పోటీ పడుతున్నారు. మొదట ఈ పదవి కోసం తాము పోటీ పడమని చెప్పిన బీజేపీ, తర్వాత మాట మార్చింది.

హాస్టల్ వర్కర్లకు వేతనాలు చెల్లించాలి

(మొదటిపేజీ తరువాయి)

జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. క్యాటరింగ్ విధానాన్ని రద్దు చేయాలనీ, గుర్తింపు కార్డులివ్వాలని విజ్ఞప్తి చేశారు. తపాలా శాఖ ప్రవేశ పెట్టిన రూ.10లక్షల ఇన్సూరెన్స్ పాలసీని ఐటీడీఏ నుంచి ప్రీమియం చెల్లించి కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల పేర్లను ఈశ్రమ్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు.

మానవతావాది చే గువేరా

(మొదటిపేజీ తరువాయి)

వహించే అవకాశాన్ని భారత్ సద్వినియోగం చేసుకోవాలనీ, క్యూబాపై అప్రజాస్వామిక, అమానవీయ ఆర్థిక ఆంక్షలను ముగించే ప్రతిపాదనను తీసుకురావాలని అన్నారు. సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా మాట్లాడుతూ క్యూబా పట్ల సంఘీభావంగా ఉండాల్సిన అవసరం ఉన్నదన్నారు. సీపీఐఎంఎల్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య మాట్లాడుతూ క్యూబాకి భారతదేశం అండగా ఉండాలన్నారు. ఆర్జేడి ఎంపీ మనోజ్ ఝూ, క్యూబా రాయబారి అలెజాండ్రో సిమాన్కాస్, నేషనల్ కమిటీ ఫర్ సాలిడారిటీ విత్ క్యూబా కన్వీనర్ ఎంఎ బేబి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డీయూటీఏ మాజీ అధ్యక్షురాలు నందితా నారాయణ్, సీపీఐ(ఎం) ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి కెఎం తివారీ, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఆర్. అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీ రూల్స్‌లో మార్పులపై మీడియా సంస్థల ఆందోళన

(మొదటిపేజీ తరువాయి)

మోడీ సర్కార్ కొద్ది రోజుల క్రితం ముసాయిదా ప్రతిని సిద్ధం చేయగా, దీనిపై మీడియా సంస్థలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఆధ్వర్యంలో నడిచే ఫ్యాక్ట్ చెకింగ్ యూనిట్ ఏదైనా వార్తను 'ఫేక్' అని నిర్ధారిస్తే..సామాజిక మాధ్యమాలు, వార్తా వెబ్‌సైట్స్ ఆ వార్తను ప్రచురించడానికి వీల్లేదని ముసాయిదా చట్టంలో నిబంధనల్ని చేర్చారు. ప్రభుత్వ వ్యవహారాలు, ఇతర సమాచారం గురించిన నివేదికల వాస్తవ కచ్చితత్వాన్ని, అత్యున్నత ప్రమాణాలు, సరైన ప్రక్రియకు అనుగుణంగా ఉండేలా ఒక యంత్రాంగాన్ని తీసుకొచ్చేందుకు సంప్రదింపులు ప్రారంభించాలని ఐఎన్‌ఎస్ అభిప్రాయపడింది. ఐటీ నిబంధనావళికి సవరణలు చేయటాన్ని 'ఎడిటర్స్ గిల్డ్', ప్రెస్ అసోసియేషన్, డిజిపబ్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, న్యూస్ బ్రాడ్‌కాస్టర్స్, డిజిటల్ అసోసియేషన్ తీవ్రంగా వ్యతిరేకించాయి. వివాదాస్పద అంశాల్ని ముసాయదా చట్టం నుంచి తొలగించాలని డిమాండ్ చేశాయి.

ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) అన్నది ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే నోడల్ ఏజెన్సీ. ప్రభుత్వ కార్యక్రమాలు, విజయాల గురించి సమాచారాన్ని వ్యాప్తి చేయటం పీఐబీ ప్రధాన విధి. ఇలాంటి సంస్థకు నకిలీ వార్తలను తొలగించే పని అప్పగించడాన్ని ఏకపక్ష నిర్ణయంగా ఐఎన్‌ఎస్ భావిస్తోంది.

గతవారం కేంద్ర ఐటీ మంత్రిత్వశాఖ ఐటీ (మధ్యవర్తి మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్, 2021కి సవరణలు చేసి ముసాయిదా ప్రతిని జారీచేసింది. పీఐబీలోని ఫ్యాక్ట్ చెకింగ్ యూనిట్‌కు 'నకిలీ వార్తల'ను గుర్తించే పని అప్పగించింది. ఇలా గుర్తించిన వార్తల్ని సోషల్‌మీడియా, న్యూస్ వెబ్‌పోర్టల్స్ ప్రచురించరాదు. ఒకవేళ ప్రచురిస్తే.. వాటిని తొలగించాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఏజెన్సీ అయిన పీఐబీకి న్యాయ అధికారం కల్పించటాన్ని ఐఎన్‌ఎస్ తప్పుబట్టింది. ఇది అత్యంత ఆందోళన కలిగించే ప్రభుత్వ చర్యగా అభివర్ణించింది. ముసాయిదా చట్టంలో పేర్కొన్న నిబంధనలు, ఇతర విషయాలు పత్రికల స్వేచ్ఛకు విఘాతమని తెలిపింది.

ఏం ఒరగబెట్టారు...

(మొదటిపేజీ తరువాయి)

కాలంలో రూ.56 లక్షల కోట్ల అప్పులు చేస్తే.. ఈ ఎనిమిదిన్నర సంవత్సరాల కాలంలోనే బీజేపీ ప్రభుత్వం రూ.100 కోట్ల లక్షల అప్పులు చేసిందని ఆరోపించారు.

బీజేపీ నేతలకు దమ్ముంటే.. పాలమూరు జిల్లా కేంద్రంలో జరుపుకుంటున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో.. కృష్ణా జలాల్లో రాష్ట్ర వాటా, పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వడంతోపాటు జాతీయ హోదా తీసుకురావడంపై తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 11 లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించగలిగామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో మనకు అనుకూలంగా ఉండే ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పనిమంతులకు పట్టం కట్టండని కోరారు. కేసీఆర్ నాయకత్వంలో తిరిగి హ్యాట్రిక్ కొట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

రైతులపై ఆదాయపు పన్ను విధించేందుకు కేంద్రం ఆలోచిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రధాని మోడీ ఆర్థిక సలహాదారు వివేక్ దేబ్‌రాయ్ ఒక జాతీయ పత్రికలో వ్యాసం రాశారన్నారు. ఈ దేశంలో రైతుల ఆదాయం రెట్టింపు అయిపోయిందని, వారిపై ఆదాయపు పన్ను వేయాలని ఆయన రాసుకొచ్చారన్నారు. ఆదాయమే లేదని ఏడుస్తుంటే.. రైతు మీద ఆదాయపు పన్ను వేయాలంటున్నరు.. దయచేసి రైతన్నలు ఆలోచించాలి అని కేటీఆర్ సూచించారు. ప్రధాని మోడీ కార్పొరేట్లకు రూ.12 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశారని, తాను చెప్పింది అబద్ధమని తేలితే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ సవాల్ విసిరారు. ఒక వేళ వాస్తవమైతే బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు అనుమతులు తెచ్చుకోవడంతోపాటు.. ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం సాగు నీటిని అందిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఎస్.రాజేందర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మారెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, డాక్టర్ వీఎం.అబ్రహం, జడ్పీ చైర్‌పర్సన్స్ కె.వనజ ఆంజనేయులు గౌడ్, సరిత, పేట మున్సిపల్ చైర్‌పర్సన్ జీ.అనసూయ, వైస్ చైర్మెన్ హరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-3 దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

- టీఎస్‌పీఎస్సీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్ -3 పోస్టులకు ఆన్‌లైన్‌లో మంగళవారం నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్ ఒక ప్రకటన విడుదల చేశారు. వాటి సమర్పణకు వచ్చేనెల 23వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు అవకాశముందని తెలిపారు. 1,363 గ్రూప్-3 పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్సీ డిసెంబర్ 30న నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. ఇతర వివరాలకు https://www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

కొందరికే ఉపాధ్యాయ బదిలీలు!

(మొదటిపేజీ తరువాయి)

పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులను తప్పనిసరి బదిలీ చేయాలని నిర్ణయించింది. బాలికల పాఠశాలలో మహిళలు ఎవరూ లేని సందర్భంలో 50 ఏండ్ల వయసు నిండిన పురుష ఉపాధ్యాయులకు అనుమతి కల్పించింది. పదోతరగతి సామర్థ్యం పాయింట్లు, సర్వీస్ పాయింట్లను ప్రభుత్వం తొలగించింది. స్పౌజ్, అవివాహిత మహిళలకు 10 అదనపు పాయింట్లు ఉంటాయి. ఎనిమిదేళ్ళలో ఒకసారి మాత్రమే వినియోగించుకోవాలని సూచించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థల ఉద్యోగులకు స్పౌజ్ వర్తింపజేసింది. ఓడీ ఉన్న ఉపాధ్యాయ సంఘాలు, గుర్తింపు పొందిన సంఘాల జిల్లా, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు 10 అదనపు పాయింట్లు ఉంటాయి. ఒకే జిల్లాలో పని చేస్తున్న వారికి మాత్రమే స్పౌజ్ పాయింట్లు వర్తిస్తాయని స్పష్టం చేసింది. ప్రధానోపాధ్యాయులకు మల్టీజోన్ స్థాయిలో, ఇతర ఉపాధ్యాయులకు జిల్లా స్థాయిలో బదిలీలు, పదోన్నతులు జరుగుతాయని వివరించింది.

కలెక్టర్ చైర్మెన్‌గా కమిటీ

మల్టీజోన్ స్థాయిలో పాఠశాల విద్యాశాఖ సంచాలకులు (డీఎస్ఈ) ద్వారా నామినేట్ చేయబడిన జాయింట్ డైరెక్టర్ స్థాయి సీనియర్ అధికారి చైర్మెన్‌గా, ఆర్జేడీ సెక్రెటరీగా, సంబంధిత డీఈఓ సభ్యునిగా కౌన్సెలింగ్ కమిటీ ఉంటుందని మార్గదర్శకాల్లో విద్యాశాఖ ప్రతిపాదించింది. జిల్లా స్థాయిలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు కలెక్టర్ చైర్మెన్‌గా, జాయింట్ కలెక్టర్ వైస్ చైర్మెన్‌గా, జెడ్పీ సీఈఓ సభ్యునిగా, డీఈఓ సెక్రెటరీగా కమిటీ ఉంటుందని తెలిపింది. జిల్లా స్థాయిలో జెడ్పీ, ఎంపీ టీచర్లకు జెడ్పీ చైర్‌పర్సన్ చైర్మెన్‌గా, కలెక్టర్ వైస్ చైర్మెన్‌గా, జాయింట్ కలెక్టర్, సీఈఓ సభ్యులుగా, డీఈఓ కార్యదర్శిగా కమిటీ ఉంటుందని వివరించింది. స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలకు డీఈఓ, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు ఆర్జేడీ బదిలీ అధికారిగా వ్యవహరిస్తారని పేర్కొంది. బదిలీ ఉత్తర్వులు పొందిన హెచ్ఎంలు, ఉపాధ్యాయులందరూ ఈ విద్యా సంవత్సరం (2022-23) చివరి పనిదినం (ఏప్రిల్ 24న) మాత్రమే ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాల నుంచి బదిలీ అయిన పాఠశాలలో చేరతారని పొందు పరిచింది. అయితే ముసాయిదా మార్గదర్శకాల్లో మార్పులుండే అవకాశం లేకపోలేదని విద్యాశాఖ అధికారులు చెప్తున్నారు. ఈనెల 27 నుంచి ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ప్రారంభం కానుంది. 28 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారు. అతి త్వరలోనే మార్గదర్శకాలతో కూడిన ఉత్తర్వులు వెలువరించేందుకు విద్యాశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

పరిశీలకుల నియామకం

బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా చేపట్టేందుకు ప్రభుత్వం వివిధ జిల్లాలకు విద్యాశాఖ ఉన్నతాధికారులను పరిశీలకులుగా నియమించింది. వికారాబాద్‌కు జి ఉషారాణి, జోగులాంబ గద్వాలకు ఎ ఉషారాణి, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాలకు ఎస్ శ్రీనివాసాచారి, జగిత్యాలకు పి రాజీవ్, కరీంనగర్, మెదక్‌కు ఎ కృష్ణారావు, మహబూబాబాద్‌కు ఎన్ఎస్ఎస్ ప్రసాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లికి పి మదన్ మోహన్, భద్రాద్రి కొత్తగూడెంకు బి వెంకటనర్సమ్మను పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

జీరో సర్వీసు టీచర్లకు అవకాశమివ్వాలి : పీఆర్టీయూ తెలంగాణ

బదిలీలకు కనీసం రెండేండ్ల సర్వీసు కాకుండా జీరో సర్వీసు ఉన్న వారికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని పీఆర్టీయూ తెలంగాణ అధ్యక్షులు ఎం చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి ఎం అంజిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జీహెచ్ఎం గ్రేడ్-2 పదోన్నతులను ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని సూచించారు. వెబ్‌ఆప్షన్లలో నాట్ విల్లింగ్ ఆప్షన్‌ను కేటాయించాలని తెలిపారు. ఎస్జీటీలకు ఒకటి కన్నా ఎక్కువ సబ్జెక్టుల్లో అవకాశం ఉన్న వారికి అందరికీ న్యాయం చేయాలని పేర్కొన్నారు.

రెండేండ్ల సర్వీసు నిబంధనను సడలించాలి : యూఎస్‌పీసీ, టీఎస్‌యూటీఎఫ్

బదిలీకి దరఖాస్తు చేసుకునేందుకు రెండేండ్ల కనీస సర్వీసు నిబంధనను సడలించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ), తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేనను మంగళవారం హైదరాబాద్‌లో యూఎస్‌పీసీ ప్రతినిధులు కె జంగయ్య, వై అశోక్ కుమార్, టి లింగారెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయులందరూ దరఖాస్తు చేసుకునే విధంగా అవకాశమివ్వాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 317 జీవో ద్వారా ఇతర జిల్లాలకు కేటాయించబడిన ఉపాధ్యాయులను అన్ని ఖాళీలా చూపకుండా పాఠశాలల అవసరం పేరుతో మారుమూల పాఠశాలలకు కేటాయించారని తెలిపారు. ఇతర జిల్లాలకు అర్ధాంతరంగా బదిలీ కావడంతో స్టేషన్ సర్వీసు పాయింట్లు కోల్పోయారని పేర్కొన్నారు. వికలాంగులు కూడా అననుకూల పాఠశాలల్లో నియమించబడ్డారని వివరించారు. ఇప్పుడు అందరికీ బదిలీ అవకాశం ఇవ్వకపోవటం అన్యాయమని ఆ ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వెబ్ కౌన్సెలింగ్ కనుక జీరో సర్వీసుతో బదిలీకి దరఖాస్తు చేసుకునే అవకాశమిచ్చినా ప్రభుత్వానికి ఆర్థికంగాగానీ, పరిపాలనా పరంగాగానీ ఏ విధమైన ఇబ్బంది ఉండదబోదని సూచించారు.

బైరి నరేష్ నిర్బంధంపై నివేదిక ఇవ్వండి : హైకోర్టు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్వామి అయ్యప్పపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే కేసులో నిందితుడు బైరి నరేష్‌కు చర్లపల్లి జైల్లో కల్పించిన వసతులపై నివేదిక ఇవ్వాలని రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రటరీని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అతడిని విడిగా సెల్‌లో ఉంచాల్సిన పరిస్థితులు ఉన్నాయా?, ఇతర విచారణ ఖైదీలు ఉండే సెల్‌లో ఉంచేందుకు అవకాశాలు ఉన్నాయా? అనే అంశాలను పరిశీలించి చేసి నివేదిక ఇవ్వాలని జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. చర్లపల్లి జైలు గదిలో అతడిని ఏకాంతంగా నిర్బంధించడం చట్ట వ్యతిరేకమంటూ బైరి నరేష్, అతని భార్య సుజాత దాఖలు చేసిన వ్యాజ్యాలపై విచారణను కోర్టు ఈ నెల 31కి వాయిదా వేసింది. రోజుకు ఒక గంట మాత్రమే సెల్ నుంచి నరేష్‌ను బయటకు పంపుతున్నారనీ, ఇతర ఖైదీలతో ఉంచకపోవడం, ఏకాంతంగా ఉంచడం అనేది హక్కుల ఉల్లంఘన అవుతాయంటూ పిటిషనర్ల తరపు లాయర్ వాదించారు అయితే మత మనోభావాల్ని దెబ్బతీసేలా నరేష్ మాట్లాడారనీ, అందరితో కలిపి ఉంచితే అతని ప్రాణాలు ముప్పు ఏర్పడే అవకాశముందని ప్రభుత్వం వాదించింది. నరేష్ మేలు కోసమే ఆ విధంగా విడిగా సెల్‌లో ఉంచాల్సి వచ్చిందని చెప్పింది. వాదనల తర్వాత వాస్తవ నివేదిక నిమిత్తం పైవిధంగా హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసి విచారణను ఈనెల 31కి వాయిదా వేసింది.

కాలిఫోర్నియాలో తుపాకీ కలకలం !

- మూడు చోట్ల కాల్పులు : 9మంది మృతి

కాలిఫోర్నియా : అమెరికాలో కాల్పుల కలకలం కొనసాగుతున్నది. తాజాగా సోమవారం వేర్వేరుగా మూడు చోట్ల జరిగిన కాల్పుల ఘటనల్లో 9మంది మరణించారు. గత శనివారం పొద్దుపోయిన తర్వాత దక్షిణ కాలిఫోర్నియాలో బాల్‌రూమ్ డ్యాన్స్ హాల్‌లో 11మందిని కాల్చి చంపిన ఘటన మరువక ముందే తాజాగా ఈ దారుణం చోటు చేసుకుంది. శాన్‌ఫ్రాన్సిస్కోకు దక్షిణంగా కోస్తా ప్రాంతంలో పుట్టగొడుగుల షెడ్‌లో, ట్రక్కుల సంస్థ వద్ద జరిగిన రెండు కాల్పుల సంఘటనల్లో ఏడుగురు మరణించారు. మూడో సంఘటనలో అయోవాలోని డెస్ మోయిన్స్‌లో ఇద్దరు టీనేజర్లు కాల్పులకు గురై చనిపోయారని పోలీసులు తెలిపారు. పుట్టగొడుగుల షెడ్ వద్ద జరిగిన కాల్పుల్లో నలుగురు చనిపోగా, ట్రక్కుల బిజినెస్ దగ్గర ముగ్గురు చనిపోయారని శాన్ మాటెవో కౌంటీ బోర్డు అధ్యక్షుడు డేవ్ తెలిపారు. ఈ ఘటనలకు సంబంధించి 67ఏళ్ళ స్థానిక నివాసి చునాలి ఝావో అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు చెప్పారు. ఝావో వాహనంలో సెమీ ఆటోమేటిక్ చేతి తుపాకిని కనుగొన్నారు. మొత్తంగా ఈ కాల్పుల ఘటనల్లో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. 'విషాదం మీద విషాదం' అంటూ కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్ ట్విట్టర్‌లో వ్యాఖ్యానించారు. యువత చిక్కుల్లో పడకుండా వుండేలా వారిని చైతన్యవంతులను చేయడానికి ఉద్దేశించిన కార్యక్రమంలో కాల్పులు చోటు చేసుకోగా, ఆ ఘటనలో ఇద్దరు విద్యార్థులు చనిపోగా, ముగ్గురు గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా వుంది.

నేపాల్‌లో భూకంపం

- ఢిల్లీ, రాజస్థాన్ సహా పలుచోట్ల భూ ప్రకంపనలు

ఖాట్మండు : నేపాల్‌లో మంగళవారం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.8గా నమోదైంది. కాగా, ఢిల్లీ, రాజస్థాన్ సహా చుట్టుపక్కల ప్రాంతాల్లో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయని అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 2.28గంటల సమయంలో నేపాల్‌లో భూకంపం సంభవించిందని జాతీయ భూకంప కేంద్రం (ఎన్‌సీఎస్) తెలిపింది. కాగా, ఈ భూకంప కేంద్రం ఉత్తరాఖండ్‌లోని పితోర్‌ఘర్‌కు తూర్పున 148కిలోమీటర్ల దూరంలో వుందని పేర్కొంది. ఢిల్లీలో కూడా భూమి కంపించిందని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. ఫ్యాన్లు, ఇంట్లో వస్తువులు కంపిస్తున్న వీడియోలను ఢిల్లీ ప్రజలు సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఈ ప్రకంపనలు దాదాపు ఒక నిముషం వరకు కొనసాగాయి. అయితే ఎక్కడా నష్టం జరిగినట్టు వార్తలందలేదు. 2400కిలోమీటర్ల విస్తీర్ణంలోని హిమాలయన్ కొలిజన్ జోన్‌లో ఈ భూకంప కేంద్రం వుందని సీనియర్ భూకంప శాస్త్రవేత్త తెలిపారు. ఈ ప్రాంతమంతా భూకంపాలు చాలా ఎక్కువగా వచ్చే ప్రాంతమని, మంగళవారం సాయంత్రం 3గంటలతో ముగిసిన గత 24గంటల్లో మొత్తంగా నాలుగు చోట్ల భూమి కంపించిందని తెలిపారు. అస్సాంలోని కేచర్ రీజియన్‌లో సోమవారం రాత్రి 7గంటలకు, భూటాన్‌లో రాత్రి 10.55గంటలకు, 12.53గంటలకు రెండు చోట్ల, నేపాల్‌లో 5.8 తీవ్రతతో భూమి కంపించిందని చెప్పారు.

అలాంటి అల్లరిమూకలకు భయపడొద్దు

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫలానా దుస్తులే ధరించాలి..ఫలానా రీతిగానే మాట్లాడాలంటూ బెదిరించే అల్లరిమూకలను చూసి మహిళలు భయపడాల్సిన అవసరం లేదని అమ్మాయిలు, మహిళలకు ఎమ్మెల్సీ కల్వకుట్ల కవిత సూచించారు. ప్రపంచవ్యాప్తంగా మహిళా జర్నలిస్టులపై అనేక రకమైన దాడులు జరుగుతున్నాయి. వాటిని తట్టుకుని నిలబడుతున్న ప్రతి జర్నలిస్ట్ మనకు స్ఫూర్తిగా నిలుస్తారని ఆమె వ్యాఖ్యానించారు. అన్ని పార్టీల్లోని మహిళా నాయకులతో స్నేహం చేయడానికి తాను ఇష్టపడుతానని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజి మాస్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా స్పియర్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అనేక మంది మహిళా జర్నలిస్టులపై దాడులు, వేధింపులు పెరిగాయని తెలిపారు. వారిని టార్గెట్ చేయడం సులభంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల భారతదేశంలోని అనేక మందిపై పెగాసస్ ఉపయోగించారని, అందులో ఎక్కువ మంది మహిళా జర్నలిస్టులే ఉన్నారని తెలిపారు. పాకిస్తాన్ లాంటి దేశాల్లో మహిళా జర్నలిస్టులు వార్తలు రాస్తే కుటుంబ సభ్యులే పరువు హత్యలు చేసిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. జర్నలిజం మహిళలకు అనుకున్నంత సులభమైన వృత్తి కాదనీ, అయితే చిత్తశుద్ధితో పనిచేస్తే ఈ రంగం ద్వారా అనేకమంది మహిళలకు సహాయ పడవచ్చుననీ వివరించారు. స్వార్థంతో కాకుండా, సమాజం కోసం చిత్తశుద్ధి, నిబద్ధతతో పని చేసినప్పుడే సవాళ్లను ఎదు ర్కోగలమని కవిత ఈ సందర్భంగా భరోసానిచ్చా రు. మహిళా జర్నలిస్టులు ప్రపంచంలోని వివిధ రకాల సంస్థలతో సంబంధాలు కలిగి ఉండాలని సూచిం చారు. ఈ ఏడాది నుండి సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ లో ఆర్థికంగా వెనుకబడిన పది మంది విద్యార్థినిలకు భారత్ జాగృతి తరుపున 'కేసీఆర్ స్కాలర్‌షిప్' అందిస్తామని ప్రకటించారు. బతుకమ్మ, భారతదేశం, ఓటు హక్కు అనే అంశాలపై మూడు సినిమాలు రూపొందించాలని విద్యార్థినీలను కోరారు.

కవితతో పలు రాష్ట్రాల రైతు నేతల భేటీ

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు , రైతు బీమా, ఉచిత కరెంట్ పథకాలు బాగున్నాయని పలు రాష్ట్రాల నేతలు కొనియాడారు. కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాల రైతు సంఘాల నేతలు మంగళవారం కవితతో భేటీ అయ్యారు. కేసీఆర్ నాయకత్వంలో పని చేయడానికి వారు సంసిద్ధతను వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశమంతా అమలు కావాలని ఆకాంక్షించారు.

బీజేపీ మతం పేరుతో రాజకీయాలు చేస్తోంది..

కులం, మతం లేని పార్టీ వైఎస్ఆర్‌టీపీ

- వివేకానంద రెడ్డి హత్య కేసును సాగదీస్తున్నారు
- 28 నుంచి ప్రజా ప్రస్థానం పాదయాత్ర పున: ప్రారంభం : విలేకర్ల సమావేశంలో వైఎస్ షర్మిల



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీజేపీ మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నదనీ, అందుకు భిన్నంగా కుల మతాలకతీతంగా వైఎస్ఆర్‌టీపీ అందరినీ కలుపుకొస్తున్నదని ఆ పార్టీ అధ్యక్షులు వైఎస్ షర్మిల చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లో ఆమె విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ కుట్రల వల్ల ఆగిన పాదయాత్రను ఈ నెల 28నుంచి ఎక్కడ ఆగిందో తిరిగి అక్కడి నుంచే ప్రారంభించనున్నట్టు తెలిపారు. కేసీఆర్‌కు రాజ్యాంగమన్నా, మహిళలన్నా గౌరవం లేదని విమర్శించారు. రాష్ట్రంలో పోడు భూముల సమస్య తీవ్రంగా ఉందని చెప్పారు. మహిళా టీచర్లు స్పౌజ్ బదిలీల కోసం చంటి బిడ్డలతో పోరాటాలు చేస్తున్నారని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ ఖమ్మం కోసం ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి రాజకీయ పునాది వేసింది వైయస్ఆరేనని చెప్పారు. ఆయనకు ఆ కతజ్ఞత ఉండాలన్నారు. వైఎస్ఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందన్నారు. ప్రాజెక్టుల కాంట్రాక్టులన్నీ ఒక్కరికే ఎందుకిస్తున్నారో చెప్పాలన్నారు. ప్రజాప్రస్థానం యాత్ర కేసీఆర్‌కు అంతిమ యాత్ర అవుతుందని హెచ్చరించారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య అత్యంత దారుణమైందన్నారు. ఆ కేసు విచారణను ఇంకెంత కాలం సాగదీస్తారని వాపోయారు. రేవంత్‌రెడ్డి ముందస్తు ఎన్నికలంటూ తన ఉనికిని చాటుకుంటున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పాలేరులోనే పోటీచేస్తానని ప్రకటించారు.

వైఎస్ షర్మిలతో పొంగులేటి భేటీ..

భారత రాష్ట్ర సమితికి దూరమవుతున్న ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిలతో భేటీ అయ్యారు. ఈ సంర్భంగా తాజా రాజకీయ పరిణామాలను చర్చించినట్టు తెలిసింది.

బిజినెస్

గూగుల్‌లో బోనస్‌ల తగ్గింపు

- గడ్డు పరిస్థితులను ఎదుర్కోవడానికే కోతలు
- గూగుల్ సీఈఓ పిచాయ్ వెల్లడి



వాషింగ్టన్ : గూగుల్ ఇప్పటికే వేలాది మంది ఉద్యోగులను ఇంటికి పంపించే పనిలో పడగా.. మరోవైపు ఉన్న సిబ్బంది బోనస్‌ల్లోనూ కోతలకు నిర్ణయం చేసింది. గూగుల్ వృద్ధి మంద గించిన నేపథ్యంలోనే ఉద్యోగుల తొలగింపు ప్రక్రియను చేపట్టాల్సి వచ్చిందని ఆ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ (సీఈఓ) సుందర్ పిచాయ్ తెలిపారు. ఇటీవల గూగుల్ మాతృసంస్థ అల్ఫాబెట్‌లో 12వేల మందికి ఉద్వాసన పలికిన విషయం తెలిసిందే. ఇది కఠిన నిర్ణయమే అయినప్పటికీ.. గడ్డు పరిస్థితు లను ఎదుర్కోవడానికి అలా చేయాల్సి వచ్చిందన్నారు. ఈ విషయంలో ముందస్తుగా స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోయి ఉంటే పరిస్థితులు మరింత దారుణంగా మారే అవకాశం ఉందన్నారు.

సోమవారం కంపెనీ ఉద్యోగులతో అంతర్గతంగా ఏర్పాటు చేసిన మీటింగ్‌లో ఈ వ్యాఖ్యలు చేశారని రిపోర్టులు వస్తున్నాయి. వ్యయాల నియంత్రణ కేవలం ఉద్యోగుల తొలగింపులతోనే ఆగిపోదని పిచాయ్ పేర్కొన్నారు. బాధ్యతాయుత నాయకత్వ హోదాల్లో పని చేస్తున్న ఉద్యోగుల బోనస్‌ల్లోనూ కోతలు పెట్టనున్నామన్నారు. ఉద్యోగులందరికీ ఈ ఏడాది బోనస్‌లు తగ్గుతాయని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు సుదీర్ఘకాలం కంపెనీలో పనిచేసి తాజాగా ఉద్యోగం కోల్పోయిన వారికి పరిహార ప్యాకేజీని సిద్ధం చేస్తున్నామన్నారు. ఆర్థిక మాంద్యం భయాలు వెంటాడుతుండటంతో ఇప్పటికే ట్విట్టర్, మెటా, అమెజాన్ లాంటి దిగ్గజ కంపెనీలు వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. రిక్రూటింగ్, కార్పొరేట్ కార్యకలాపాలు, ఇంజినీరింగ్, ప్రొడక్ట్ బృందానికి చెందిన విభాగాలతో పాటు ఇతర విభాగాల్లోనూ గూగుల్ తొలగింపులకు పాల్పడింది.

విస్తరణపై స్టెల్లా మోటో దృష్టి



బెంగళూరు : మైక్రో మొబిలిటీ రంగ స్టార్టప్ స్టెల్లా మోటో విద్యుత్ స్కూటర్ రంగ వద్ధిని ఒడిసిపట్టుకునేందుకు దేశ వ్యాప్తంగా తమ విస్తరణ ప్రణాళికలను వెల్లడించింది. జైడ్కా గ్రూపునకు చెందిన తమ సంస్థ తెలుగు రాష్ట్రాలు సహా కర్నాటక, మహారాష్ట్ర, ఢిల్లీలో విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు పేర్కొంది. డీలర్లను ఆకర్షించేందుకు దరఖాస్తు ప్రక్రియను ఆన్‌లైన్ ద్వారా సరళీకృతం చేసినట్టు పేర్కొంది. దీంతో తమ వ్యాపార భాగస్వాములకు శిక్షణ, సర్టిఫికేషన్స్, మార్కెటింగ్‌ను అందించనున్నట్లు స్టెల్లా మోటో సీఈఓ, పౌండర్ నకుల్ జైడ్కా తెలిపారు.

కావేరీ సీడ్స్‌కు రూ.38 కోట్ల లాభాలు

హైదరాబాద్: ప్రముఖ విత్తనాల కంపెనీ కావేరీ సీడ్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2022 -23) డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 313.24 శాతం వృద్ధితో రూ.37.54 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.9.08 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.102 కోట్లుగా ఉన్న కంపెనీ రెవెన్యూ.. క్రితం క్యూ3లో 20.97 శాతం పెరిగి రూ.123.49 కోట్లకు చేరాయి. కాటన్ రెవెన్యూలో 6.20 శాతం, హైబ్రిడ్ రైత్ రెవెన్యూలో 117 శాతం చొప్పున వృద్ధి చోటు చేసుకుందని ఆ కంపెనీ తెలిపింది. గడిచిన క్యూ3లో, తొమ్మిది మాసాల కాలంలోనూ మెరుగైన ఆర్థిక ఫలితాలు సాధించామని కావేరీ సీడ్స్ సీఎండీ జివి భాస్కర్ రావు తెలిపారు.

సంక్షోభంలో ట్విట్టర్

- అద్దె చెల్లించని దుస్థితి



శాన్‌ఫ్రాన్సిస్కో : ట్విటర్‌ను ఎలన్ మస్క్ స్వాధీనం చేసుకోక ముందు సాఫీగా సాగిన సంస్థ కార్య కలాపాలు ఇప్పుడు రోజుకో సమస్యను ఎదుర్కొంటుంది. తాజాగా అద్దె చెల్లించలేని దుస్థితికి చేరడంతో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుందని స్పష్టమవుతోంది. శాన్‌ఫ్రాన్సిస్కోలోని 1355 మార్కెట్ స్ట్రీట్‌లోని ట్విట్టర్ ప్రధాన కార్యాలయ అద్దెను చెల్లించలేక పోతోంది. 4,60,000 చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని అద్దెకు తీసు కుంది. దీనికి డిసెంబరు నెలకుగానూ 3.36 మిలియన్ డాలర్లు, జనవరి నెలకు 3.42 మిలియన్ డాలర్ల చొప్పున అద్దె చెల్లించాల్సి ఉంది. కాగా.. అద్దె చెల్లింపుల్లో ఈ సంస్థ విఫలమైంది. దీంతో ఆ భవన యాజమాని శ్రీ నైన్ మార్కెట్ స్క్వేర్ ఎల్ఎల్‌సి సోమవారం కోర్టులో కేసు వేశారు. ఇతర దేశాల్లోనూ అద్దెలు చెల్లించడానికి ఎలన్ మస్క్ నిరాకరిస్తున్నారని రిపోర్టులు వస్తున్నాయి.

15 రోజులకు ఓ కొత్త విమానం

- ఆకాశ ఎయిర్ వెల్లడి

ప్రతీ 15 రోజులకు ఒక కొత్త విమానాన్ని జోడించుకోవడం ద్వారా మెట్రో, చిన్న నగరాలకు కనెక్టివిటీని పెంచుకోనున్నామని ఆకాశ ఎయిర్ సహ వ్యవస్థాపకులు, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ ప్రవీణ్ అయ్యర్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆ సంస్థ సహ వ్యవస్థాపకుడు బెల్సన్ కౌటినోతో కలిసి ఆయన మాట్లాడుతూ.. కొత్తగా తమ నెట్‌వర్క్‌లో 13వ గమ్యస్థానం హైదరాబాద్ నుంచి రోజువారీ విమాన సేవలను ప్రారంభించినట్టు తెలిపారు. జనవరి 25 నుంచి హైదరాబాద్ - బెంగళూరు, హైదరాబాద్ - గోవా మధ్య కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు.

దీంతో 21 రూట్లలో వారానికి 575 విమానాలకు చేరినట్లయ్యిందన్నారు. ద్వితీయ, తృతీయ శ్రేణీ నగరాలపై దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు. ప్రస్తుతం తమ వద్ద 14 విమానాలు ఉన్నాయని.. 2023 మార్చి ముగింపు నాటికి 18కి చేరనున్నాయన్నారు.

సైబర్ సెక్యూరిటీలో 10వేల మందికి ఒప్పో శిక్షణ

న్యూఢిల్లీ : ఎంఈఐటీవై కామన్ సర్వీసెస్ సెంటర్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్టు ఒప్పో ఇండియా తెలిపింది.

దీని ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన మహిళలకు సాధికారత కల్పించడానికి ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ మద్దతుతో ఒప్పో ఇండియా, సీఎస్‌సీ అకాడమీ సంయుక్తగా సైబర్ సాంగిని ప్రోగ్రామ్‌ను ప్రారంభించినట్లు పేర్కొంది. సైబర్ సెక్యూరిటీ, సైబర్ వెల్‌నెస్‌లో 10,000 మంది మహిళలకు ఇందులో శిక్షణ ఇవ్వనున్నట్టు పేర్కొంది.



మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఫిబ్రవరి 6న చలో అసెంబ్లీ
- ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు
- 31న రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మిషన్ భగీరథ సంస్థలో కాంట్రాక్ట్ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని, వీరి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐక్య కార్యాచరణ కమిటీ(జేఏసీ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ప్రభుత్వాన్ని అనేక పర్యాయాలు అడిగినా సమస్యలు పరిష్కరించనందున ఫిబ్రవరి 6న చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించనున్నట్టు కార్మికుల జేఏసీ ప్రకటించింది. మంగళవారం హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో జేఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వంగూరి రాములు (సీఐటీయూ), ఎం.నరసింహ (ఏఐటీయూసీ), కె.సూర్యం (ఐఎఫ్‌టీయూ) మాట్లాడారు. మిషన్ భగీరథలో నిర్విరామంగా పనిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి అనేక అవార్డులు, పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తున్న కార్మికులు కనీస వేతనాలకు నోచుకోకుండా దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని తెలిపారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి గతంలో అనేక విజ్ఞప్తులు చేసినా పట్టించుకోవడం లేదని, మెగా ఎల్అండ్‌టీ లాంటి బడా సంస్థలు కార్మికులను దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నాయే తప్ప వారి శ్రమకు తగిన ఫలితం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 31న నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. అలాగే, కార్మికులు వేలాదిగా తరలివచ్చి ఫిబ్రవరి 6న జరిగే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తద్వారా కార్మికులను దోచుకుంటున్న సంస్థలకు కనువిప్పు కలిగించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 20వేల మంది కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నా ప్రభుత్వం వీరిపై శ్రద్ధ చూపటం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకుని కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ, వారాంతపు సెలవులు, పండుగ, జాతీయ, ఆర్థిక సెలవులు లాంటి మౌలిక సదుపాయాలు కల్పించకపోతే భవిష్యత్తులో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మద్దెల రవి (బీఆర్ఎస్‌కేవీ), నాయకులు జె.బాబురావు, రమేష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల 9, 10 తేదీల్లో మహాధర్నా

- తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9, 10 తేదీల్లో హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్టు ఆ సంఘం గౌరవ అధ్యక్షురాలు ఎస్వీ రమ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమ మాట్లాడుతూ ఐకేపీ వీఓఏలకు నెలకు కేవలం రూ.3,900 ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు రోజుకి ఆన్‌లైన్ పనుల పేరుతో పని భారం పెంచుతూ వీఓఏలను ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రేడింగ్ విధానాన్ని తీసుకొచ్చి ఇచ్చే అతి తక్కువ వేతనాన్ని కూడా ఇవ్వడం లేదని తెలిపారు. ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించిన దానికి కట్టుబడి వారికి వేతనాలు పెంచి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలనీ, బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. లేకపోతే మహాధర్నా తప్పదని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వీఓఏలు ఆ కార్యక్రమానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రాజ్ కుమార్, నగేష్, కోశాధికారి సుమలత, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, రాష్ట్ర ఆఫీస్ బేరర్లు రమేశ్, వెంకటయ్య, వసియా బేగం, సుమతి, శరత్ కుమార్, శ్రీనివాస్, తిమ్మప్ప, మస్తఫా, మల్లయ్య, ఈశ్వరమ్మ ఆంజనేయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లోకేష్ 'యువగళం' పాదయాత్రకు మద్దతుగా నేడు టీటీడీపీ బైక్ ర్యాలీ

నవతెలంగాణ - హైదరాబాద్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టనున్న "యువగళం" పాదయాత్రకు టీటీడీపీ పూర్తి మద్ధతును ప్రకటించింది. లోకేష్ బుధవారం మధ్యాహ్నం 1:25 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరుతున్న నేపథ్యంలో టీటీడీపీ బైక్ ర్యాలీ నిర్వహించనుంది. నేరుగా తన తాత స్వర్గీయ ఎన్టీఆర్ ఘాట్‌ను చేరుకుని నివాళులు అర్పించి ఆశీస్సులు తీసుకుంటారు. లోకేష్ వెంట హైదరాబాద్‌లోని ఆయన స్వగృహం నుంచి ఎన్.టి.ఆర్ ఘాట్, శంషాబాద్ వరకు బైక్ ర్యాలీ చేపట్టనున్నారు. స్వర్గీయ ఎన్టీఆర్‌కు లోకేష్ నివాళులు అర్పించే కార్యక్రమంలో తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానే శ్వర్, రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జీ కంభం పాటి రామ్మోహన్‌రావు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొంటారు.

రైల్ వికాస్ నిగమ్‌లో వైద్యశిబిరం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా సికింద్రాబాద్‌లోని రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్వీఎన్ఎల్)లో రెడ్‌క్రాస్ ఆధ్వర్యాన మంగళవారం ఉచిత వైద్యం, రక్తదాన శిబిరం నిర్వహించారు. పలువురు ఉద్యోగులు, ఉన్నతాధికారులు ఈ సేవల్ని వినియోగించుకున్నారు. కొందరు ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేయగా, మరికొందరు అవయవదానానికి అంగీకరిస్తూ, దరఖాస్తులు సమర్పించారు. వీరందరికీ ఆర్‌వీఎన్ఎల్ సికింద్రాబాద్ ప్రాజెక్ట్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ మున్నాకుమార్ అప్రిసియేషన్ సర్టిఫికెట్లు అందచేశారు.

జోడోయాత్రలో ఊర్మిళా మతోండ్కర్

జమ్ము : కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ నేతృత్వంలో భారత్ జోడో యాత్ర జమ్ములో కొనసాగుతున్నది. మంగళవారం ఉదయం జమ్ములోని గారిసన్ పట్టణం నగ్రోటా నుంచి ప్రారంభమైన జోడోయాత్రలో బాలీవుడ్ నటి, రాజకీయ నేత ఊర్మిళా మతోండ్కర్ పాల్గొన్నారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య ఊర్మిళా, రాహుల్‌పాటు ప్రముఖ రచయిత పెరుమాళ్ మురుగన్, జమ్ముకాశ్మీర్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వికార్ రసూల్ వానీ, మాజీమంత్రి అబ్దుల్ హమీద్‌తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు, మద్దతుదారులు యాత్రలో పాల్గొన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ఆరు నెలలకే ఊర్మిళ 2019 సెప్టెంబర్‌లో కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అనంతరం 2020లో శివసేనలో చేరారు. కన్యాకుమారిలో ప్రారంభమైన జోడో యాత్ర జనవరి 30న శ్రీనగర్‌లోని షేర్ ఎ కశ్మీర్ క్రికెట్ స్టేడియంలో నిర్వహించనున్న భారీ ర్యాలీతో ముగియనుంది.



చైతన్యవంతమైన
పాటలు సమాజానికి మేలు

- 'ఏమైపోతుంది దేశం' ఆల్బమ్ ఆవిష్కరణలోతమ్మినేని

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రజల్లో చైతన్యం నింపే పాటలు సమాజానికి ఎంతో అవసరమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ప్రజలందరూ సమానం అనే భావన పెంపొందించేలా సామాజిక స్పృహ రగిలించే పాటలు మరిన్ని రావాల్సిన అవసరముందని ఆకాంక్షించారు. వైభవ్ ట్యూన్స్ రూపొందించిన 'ఏమైపోతుంది దేశం' ఆల్బమ్‌ను మంగళవారం హైద్రాబాద్‌లోని ఎంబీభవన్‌లో తమ్మినేని ఆవిష్కరించారు. దేశంలోని ప్రస్తుత పరిస్థితులకు 'ఏమైపోతుంది దేశం' పాట అద్దం పడుతుందని చెప్పారు. పాట రచయిత అజయ్ కుమార్, సింగర్ కోట అంజితోపాటు వైభవ్ ట్యూన్స్ బృందాన్ని తమ్మినేని అభినందించారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ సీజీఎం పి. ప్రభాకర్, సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, టీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిగ రఘు, ఈ.చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి భట్టిపాటి రాజశేఖర్, రాష్ట్ర నాయకులు బీవీఎన్ పద్మరాజు, అనంతోజు మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలను కట్టడి చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. ఈశ్వరరావు
- నిమ్స్ ఆస్పత్రిలో నిరసన



నవతెలంగాణ- బంజారాహిల్స్

నిబంధనలు లేకుండా చలామణి అవుతున్న ఏజెన్సీలను కట్టడి చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నిమ్స్ ఆస్పత్రి సెక్యూరిటీ అధ్యక్షులు కె. ఈశ్వరరావు, సిటీ కార్యదర్శి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి డిమాండ్ చేశారు. హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో మహిళా సెక్యూరిటీ గార్డులను వేధిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిమ్స్ సెక్యూరిటీ గార్డ్స్ సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్మినెంట్ సెక్యూరిటీ రామారావు మహిళా సెక్యూరిటీ గార్డులను వేధిస్తున్నారని చెప్పారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో గతంలో అతనిపై ఫిర్యాదు చేశామని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులకు జీవోలు 43, 60 ప్రకారం.. ప్రతి ఏడాదీ వేతనాలు పెంచాలని, ప్రస్తుతం వారికి రూ. 13 వేల నుంచి రూ.14 వేలు రావాల్సి ఉందన్నారు. కానీ ఇప్పటికీ వారికి రూ.9 వేల వేతనం మాత్రమే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో నుంచే బట్టలు, షూస్ పేరుతో కోతలు విధిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చైర్మెన్‌గా ఉన్న ఆస్పత్రిలోనే ఇటువంటి సమస్యలు ఉంటే ఎలా అని ప్రశ్నించారు. కార్మికులకు ప్రతి ఏటా 12 సెలవులతోపాటు పండుగ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఆర్గనైజింగ్ సెక్రటరీ శశికళ, నిమ్స్ కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.నర్సింహులు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, సీఐటీయూ ఉపాధ్యక్షులు జి.కిరణ్, ఏ ఎం.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బతుకులు ఆగమైతున్నయ్ సారూ..

- కలెక్టర్, అధికారుల కాళ్లపై పడ్డ మంచిప్ప నిర్వాసితులు
- పాత డిజైన్ ప్రకారమే పనులు చేయాలని డిమాండ్



నవతెలంగాణ-మోపాల్

రీ డిజైన్ పేరుతో వేలాది ఎకరాలకు ముంపు వాటిల్లడంతో తమ బతుకులు ఆగమైతున్నాయని, తమ పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుందని మంచిప్ప నిర్వాసితులు వాపోయారు. పనులు ఆపించాలని, పాత డిజైన్ ప్రకారం పనులు చేయించాలని కలెక్టర్ నారాయణరెడ్డి, అధికారుల కాళ్లపై పడి వేడుకున్నారు. నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం ముదక్‌పల్లిలో కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించేందుకు వెళ్తున్న కలెక్టర్ వాహనశ్రేణిని మంగళవారం భూ నిర్వాసితులు అడ్డుకొని తమ గోడు వెళ్లబోసుకున్నారు. కాళేశ్వరం కొండెం చెరువు రిజర్వాయర్ ముంపు గ్రామ కమిటీ సభ్యులపై నమోదు చేసిన హత్యాయత్నం కేసులు వెంటనే ఎత్తివేయాలని, అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని కోరారు. తహసీల్దార్ శ్రీలత మాట్లాడుతూ.. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని, కలెక్టర్ వాహనాన్ని అడ్డుకోవద్దని సూచించారు. కలెక్టర్ తన వాహనం నుంచి దిగివచ్చి బాధితులతో మాట్లాడారు. 14 మందిపై కేసులు నమోదు చేసి ఇద్దరిని అరెస్టు చేసి జైలుకు పంపించారని, 3.5 టీఎంసీల రిజర్వాయర్ పనులు వెంటనే నిలిపేయాలని బాధితులు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తూ ఆయన కాళ్లపై పడి వేడుకున్నారు. తానూ రైతు బిడ్డనేనని రైతుల సాధక బాధకాలు తనకు తెలుసని కలెక్టర్ బాధితులను సముదాయించేందుకు ప్రయత్నించారు. నిర్వాసితులపై హత్యాయత్నం కేసులు నమోదు చేసిన విషయాన్ని తెలుసుకుంటానని, తప్పు చేస్తే శిక్ష తప్పదని, లేకుంటే వదిలేస్తారని వివరించారు. పాత డిజైన్ ప్రకారమే పనులు చేపడుతున్నారని, కొత్త డిజైన్‌పై నిర్వాసితుల డిమాండ్లను ప్రభుత్వానికి నివేదించి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు ముంపు బాధితులు మంచిప్ప గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సర్పంచ్, ఉప సర్పంచ్ పాలకవర్గం తమ పదవులకు రాజీనామా చేయాలని, అరెస్టయిన వారిని వెంటనే విడుదల చేసేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు.

వాతావరణ సమతుల్యాన్ని పరిరక్షించాలి

- ఎంపీ రవిచంద్ర

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వాతావరణ సమతుల్యాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. మరిన్ని మొక్కల్ని నాటడం ద్వారా మనతో పాటు భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. టీఆర్ఎస్ ఎంపీ సంతోష్ కుమార్ ఉద్యమస్ఫూర్తితో 17 కోట్ల మొక్కల్ని నాటించడం అభినందనీయమన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా వద్దిరాజు..మంగళవారం హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్కులో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆధ్వర్యంలో మొక్కల్ని నాటారు. మానవాళిని పట్టి పీడిస్తున్న భూతాపం, వాతావరణ కాలుష్యాన్ని పారదోలాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేబీఆర్ పార్కు వాకర్స్ అసోసియేషన్ ప్రముఖులు,అటవీ శాఖ సిబ్బంది ఎంపీ రవిచంద్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

సీఎంను తీసుకొచ్చి పోడు పట్టాలిప్పిస్తాం

- తెలంగాణ వచ్చిన తర్వాతే గిరిజనుల అభివృద్ధి
- జీఓ నెం.3పై సుప్రీంలో రివ్యూ పిటిషన్ వేశాం
- మంత్రులు సత్యవతి రాథోడ్, ఇంద్రకరణ్‌రెడ్డి స్పష్టం



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, ఇంద్రవెల్లి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తీసుకొచ్చి పోడుభూమి సాగుదారులకు హక్కుపత్రాలు ఇప్పిస్తామని గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులకు 10శాతం రిజర్వేషన్లు అమలు చేయడంతో 9వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. జీఓ నెం.3ని పునరుద్ధరించాలని సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేశామని, మరోసారి సమీక్షించాలని కోరుతామని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా జాతర సందర్భంగా మంగళవారం అధికారికంగా గిరిజన దర్బార్ నిర్వహించారు. అంతకుముందు మంత్రులు నాగోబా ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రులకు ఆదివాసీ సంప్రదాయం ప్రకారం గిరిజనులు ఘనస్వాగతం పలికారు. దర్బార్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వం ఉన్నా ఆదివాసీ, గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషిచేస్తుందని తెలిపారు. కానీ రాజకీయం చేయడం సరికాదని హితవు పలికారు. తెలంగాణ వచ్చిన తర్వాతే అన్ని రకాలుగా గిరిజనుల అభివృద్ధి జరుగుతోందన్నారు. రూ.321కోట్లతో గిరిజన ఆవాసాలకు కరెంటు సౌకర్యం వంటివి కల్పించినట్టు తెలిపారు. గిరి వికాసం కింద ఏటా రూ.100కోట్లు ఇస్తున్నామని, కరెంటు సౌకర్యం లేని చోట సాగునీటికి సోలార్ సిస్టమ్‌తో సరఫరా చేస్తున్నామన్నారు. రూ.40కోట్లతో జోడేఘాట్‌ను అభివృద్ధి చేశామని, కేస్లాపూర్‌లో నాగోబా ఆలయంలో రూ.10కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. మరో రూ.12కోట్ల ప్రతిపాదనలకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఆదివాసీ గూడేలకు కనెక్టివిటి రోడ్ల కోసం 2022-23 బడ్జెట్‌లో రూ.340 కోట్లు కేటాయించామని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. ములుగులో గిరిజన యూనివర్సిటీ కోసం భూసేకరణ చేసి కేంద్రానికి పంపించినా అక్కడి నుంచి స్పందన లేదన్నారు. దేశంలో 12కోట్ల గిరిజనుల జనాభా కోసం కేంద్రం రూ.800కోట్లు కేటాయిస్తే.. రాష్ట్రంలో 40లక్షల మంది గిరిజనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.12.50కోట్లు ఖర్చు పెడుతోందని చెప్పారు. దీన్నిబట్టి ఎవరు పేదల పక్షాన ఉన్నారో తెలుసుకోవాలన్నారు.

మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ.. పోడు భూములకు సంబంధించి కమిటీల పరిశీలన పూర్తయిందని త్వరలోనే ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు అందజేస్తామని చెప్పారు. కేస్లాపూర్‌కు వచ్చిన కేంద్ర మంత్రి అర్జున్‌ముండా, ఎంపీలు బండి సంజయ్, సోయం బాపురావు ఆలయానికిగానీ, గిరిజనులకుగానీ ఒక్క రూపాయి అయినా ప్రకటించారా అని ప్రశ్నించారు. గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో కృషిచేస్తోందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధ్యక్షుడు రాథోడ్ జనార్దన్, కోవ లక్ష్మి, ఎమ్మెల్యేలు రేఖానాయక్, రాథోడ్ బాపురావు, కోనేరు కోనప్ప, ఎమ్మెల్సీలు దండె విఠల్, రఘోత్తంరెడ్డి, డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఐటీడీఏ పీఓ వరుణ్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు రిజ్వాన్‌భాషాషేక్, నటరాజ్, జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీ గోడం నగేష్, ఆలయ చైర్మెన్ మేస్రం తుకారాం, సర్పంచ్ రేణుకా నాగ్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల గుడిసెలు కూల్చివేత

- ఏండ్లుగా ఇక్కడే ఉన్నాం : బాధితులు
- గచ్చిబౌలిలోని ఇంద్రనగర్‌లో ఘటన
- ఫుట్ పాత్‌పై ఉన్నారనే తొలగించాం : జీహెచ్ఎంసీ అధికారులు



నవతెలంగాణ-మియాపూర్

పేదలు నివసించే గుడిసెలపై జీహెచ్ఎంసీ అధికారులు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. తెల్లవారుజామునే జేసీబీలతో పేదల గుడిసెలను నేలమట్టం చేశారు. బాధితులు లబోదిబోమని మొత్తుకున్నా కనికరించలేదు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే గుడిసెలను కూల్చివేసిన ఈ ఘటన రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలిలోని ఇంద్రనగర్‌లో మంగళవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలిలోని ఆర్బీఆర్ కాంప్లెక్స్ పక్కన వందల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. సుమారు 20 ఏండ్లుగా వారు ఇక్కడే ఉంటున్నారు. వీరికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే జీహెచ్ఎంసీ అధికారులు జేసీబీలతో గుడిసెలను కూల్చి వేశారు. మహానగరంలో ఇంటి అద్దె కట్టుకోలేని స్థితిలో ఇలాంటి జీవనం కొనసాగిస్తున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను ఉన్న ఫళంగా ఖాళీ చేయమని అధికారులు చెప్పడం చాలా అన్యాయమన్నారు. తమకు ఏమాత్రం సమాచారం ఇవ్వకుండా ఉదయాన్నే తమ గుడిసెలపై దాడికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు, ముసలివాళ్లు ఉన్నారని, ఒక్కసారిగా అధికారులు తమ గుడిసెలు తొలగించడం ద్వారా తాము ఎక్కడికి వెళ్లాలని మొర పెట్టుకున్నారు. తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

ఫుట్‌పాత్‌పై ఉన్నారని తొలగించాం : జీహెచ్ఎంసీ అధికారులు

ఫుట్‌పాత్‌పై ఉన్నారని అనేకసార్లు తమకు ఫిర్యాదులు అందడంతో గుడిసెలు తొలగించాం. అనేకసార్లు వీరికి నోటీసులు ఇచ్చాం. అయినప్పటికీ ఖాళీ చేయకపోవడంతో గుడిసెలు తొలగించాం.

ఒక్కసారిగా ఖాళీ చేయించడం అన్యాయం : కొంగర కృష్ణ, సీపీఐ(ఎం) మండల నాయకులు

గచ్చిబౌలిలో ఏండ్లుగా గుడిసెలు వేసుకుని జీవిస్తున్న వారిని ఒక్కసారిగా ఖాళీ చేయించడం అన్యాయం. వీరికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయకుండా గుడిసెలు కూల్చి వేయడం దారుణం. బాధితులకు న్యాయం చేయాలి. లేదంటే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతాం.

ఆగస్టు నుంచి కరీంనగర్ మెడికల్ కాలేజీలో ప్రవేశాలు

- ప్రస్తుతం రూ.7కోట్లతో తాత్కాలిక భవన నిర్మాణ పనులు
- త్వరలోనే శాశ్వత భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమిపూజ
- పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

కరీంనగర్ జిల్లాకు మంజూరైన మెడికల్ కాలేజీలో వచ్చే ఆగస్టు నుంచి ప్రవేశాలు ఉంటాయని, ప్రస్తుతం రూ.7కోట్లతో పాత భవనాన్ని మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకొస్తున్నామని, త్వరలోనే శాశ్వత భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి కేసీఆర్ చేత భూమిపూజ చేయిస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్ర సమీపంలో కొత్తపల్లి మండల కేంద్రంలోని విత్తన శుద్ధి క్షేత్రంలో మెడికల్‌కాలేజీ భవన నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్‌లో రెండు ప్రయివేటు వైద్య కళాశాలలున్నా.. పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం మరో మెడికల్ కాలేజీని ఈ జిల్లాకు మంజూరు చేసిందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పలు దఫాల్లో కరీంనగర్ జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు వీలైనంత త్వరగా వైద్య కళాశాల పనులు ప్రారంభించి ప్రవేశాల కోసం సిద్ధం చేయాలని ఆదేశించారని తెలిపారు. ఆ మేరకు కొత్తపల్లిలోని విత్తన శుద్ధి క్షేత్రంలోని గోదాం లో తాత్కాలిక భవన నిర్మాణానికి రూ.7కోట్ల నిధులు మంజూరు చేశారని చెప్పారు. మొత్తం నాలుగు గోదాములతోపాటు 25 ఎకరాల స్థలాన్ని వైద్య కళాశాల కోసం కేటాయించినట్టు తెలిపారు. తరగతి గదులు, లైబ్రరీ, అనాటమీ ల్యాబ్, బయో కెమిస్ట్రీ ల్యాబ్, ఫిజియోలజీ ల్యాబ్, అడ్మిషన్ బ్లాక్ తాత్కాలిక భవన నిర్మాణ పనులు చేపట్టి వచ్చే ఆగస్టులో 100 మంది విద్యార్థులతో ప్రవేశాలు ప్రారంభించనున్నామని వివరించారు. శాశ్వత భవన నిర్మాణం ప్రస్తుతం టెండర్ దశలో ఉందని, అది పూర్తవగానే ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా భూమి పూజ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, కరీంనగర్ మేయర్ సునీల్ రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మెన్ రుద్రరాజు, జిల్లా కలెక్టర్ కర్ణన్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపా రాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రెడ్డవేని మధు, అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను స్వాగతిస్తాం

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి



రాజకీయాల్లో మార్పులు అవసరం.. బీఆర్ఎస్ పార్టీ రాకను స్వాగతిస్తున్నాను. అదే సమయంలో తెలంగాణలో మా పార్టీ పాత్రను కాలమే నిర్ణయిస్తుంది. ఇప్పటికైతే ఇక్కడ 7 నుంచి 14 స్థానాల్లో.., పరిమితమైన లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయాలనుకుంటున్నాం. బలమైన నియోజకవర్గాల్లో 'నేనూ పర్యటిస్తాను' అని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యానించారు. మంగళవారం జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఆయన అనంతరం తన ప్రచార రథం 'వారాహి'కి పూజలు చేశారు. అనంతరం ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్నారు. కొండగట్టు సమీపంలోని బృందావన్‌గార్డెన్‌లో మీడియాతో మాట్లాడారు.

తెలంగాణ పోరాటాల గడ్డ అని, తాను ఒక ఆశయం కోసం పోరాడుతున్నానని, అందుకు ఇక్కడి ఉద్యమాలే స్ఫూర్తినిచ్చాయని పవన్ అన్నారు. తెలంగాణలో జనసేన పాత్రపై ప్రశ్నించగా.. ఇక్కడ పోటీ ఖాయమనే సంకేతాన్ని స్పష్టం చేశారు. 7 నుంచి 14 స్థానాల్లో... పరిమితమైన లోక్‌సభ స్థానాల్లో పోటీకి సిద్ధమని ప్రకటించారు. తెలంగాణలో బీజేపీతో జనసేనకు పొత్తు ఉండదని, కానీ తన మద్దతు ఉంటుందని తెలిపారు. తెలంగాణలో ఎవరైనా తమతో పొత్తుకు వస్తే సంతోషమని, సొంతంగా గెలిచేస్థాయి లేనప్పుడు పోటీ చేయొద్దని భావిస్తానని చెప్పారు. అదే సమయంలో ఇక్కడ మా పార్టీ అభ్యర్థులు నిలబడే ఒకట్రెండు బలమైన స్థానాల్లో తాను ప్రచారానికి వస్తానని తెలిపారు. కనీసం పట్టుమని పది మందిమైనా తెలంగాణ అసెంబ్లీలో జనసేన తరపున ఉండాలి అని కోరుకుంటున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణలో పాలన బాగుందన్నారు. ఆంధ్రా, తెలంగాణ సమస్యలు వేర్వేరని, రెండింటినీ పోల్చలేమని చెప్పారు.

ఏపీలో పొత్తులపై ఎన్నికలప్పుడే స్పష్టత వస్తుందన్నారు. కొత్తగా పొత్తులు కోరి వచ్చే వారితో కలిసి వెళ్తామని, పొత్తులు కుదరకపోతే ఒంటరిగానే పోటీ చేస్తామని చెప్పారు. అక్కడి ఎన్నికల్లో తమ పార్టీ పాత్రను, ఇతర పార్టీలతో పొత్తులను 2024 ఏడాది నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. బీజేపీ ఏపీ మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ జనసేనలో చేరుతారా? అన్న ప్రశ్నకు.. తమ మిత్రపక్షమైన బీజేపీలో ఉన్న ఆయన గురించి తాను ఎక్కువగా వ్యాఖ్యానించబోనని దాటవేశారు.

రోడ్డుపై ఆగిపోయిన పవన్ వాహనం

కొండగట్టులో 'వారాహి' వాహనానికి పూజ అనంతరం తిరిగి వెళ్తున్న క్రమంలో పవన్ వాహనం నాచుపల్లి క్రాస్ రోడ్డు వద్ద పంక్చర్ అవ్వడంతో రోడ్డుపైనే నిలిచిపోయింది. సుమారు 10 నిమిషాల పాటు పవన్ కారులోనే వేచి ఉన్నారు. భద్రత, పోలీసుబలగాలు అప్రమత్తమై కారుకి రక్షణ కల్పించారు. దీంతో కాసేపు ట్రాఫిక్ జామ్ అయింది. వెంటనే సిబ్బంది టైర్ మార్చడంతో బయల్దేరారు.

పవన్ టూర్‌లో కార్యకర్తల అసహనం

పవన్ కళ్యాణ్ కొండగట్టుకు రాక సందర్భంగా స్థానిక బృందావన్ రిసార్ట్‌లో సమావేశానికి పెద్దఎత్తున కార్యకర్తలు తరలివచ్చారు. అయితే, కొందరికి మాత్రమే ఎంట్రీ పాస్‌లు ఇచ్చారు. మీడియా ప్రతినిధులకూ పాస్‌లు ఇవ్వలేదు. దీంతో పోలీసులు పాస్‌లు ఉన్న వారినీ, మీడియాను సమావేశానికి హాజరు కానివ్వలేదు. ఇదే సమయంలో ఎంట్రీపాస్‌లు ఉన్న తమను ఎందుకు అనుమతించడంలేదని కొందరు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. చివరికి పవన్ అక్కడికి చేరుకోవడంతో కొందరికి మాత్రమే అనుమతి ఇచ్చారు. దీంతో పోలీసుల తీరుపైనా, కార్యక్రమ నిర్వహణపైనా కార్యకర్తలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

ఏసీడీ చార్జీల ఎఫెక్ట్..

- విద్యుత్ అధికారుల నిర్బంధం



నవతెలంగాణ-తాడ్వాయి

ఏసీడీ పేరుతో అధిక కరెంట్ బిల్లులు వేస్తూ ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆరోపిస్తూ విద్యుత్ అధికారులను గ్రామస్తులు బంధించారు. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని బ్రాహ్మణపల్లి మంగళవారం విద్యుత్ అధికారులను పంచాయతీ కార్యాలయంలో బంధించారు. ఇష్టారీతిగా బిల్లులు వేస్తే ఎలా కట్టాలని ప్రశ్నించారు. ఏసీడీ బిల్లులపై ఉన్నతాధికారులు వచ్చి వివరణ ఇచ్చే వరకూ వదిలిపెట బోమని స్పష్టంచేశారు. అనంతరం ఫోన్‌లో సముదాయించడంతో అధికారులను వదిలిపెట్టారు. ఏసీడీ బిల్లులు కట్టబోమని, కట్టాలని ఒత్తిడి తీసుకురావొద్దని గ్రామస్తులు హెచ్చరించారు.

3 లక్షలు ఇస్తే 3 నిమిషాల్లో ఫేక్ సర్టిఫికెట్

- ఫెయిల్, డ్రాపౌట్ అయిన వారే టార్గెట్
- నకిలీ సర్టిఫికెట్‌ల తయారీ ముఠా అరెస్ట్



నవతెలంగాణ-హయత్‌నగర్

చదువులో డ్రాపౌట్, ఫెయిలైన విద్యార్థులను టార్గెట్ చేసుకుని సుమారు 3 నుంచి 4 లక్షల రూపాయలకు పలు యూనివర్సిటీల పేరుతో నకిలీ సర్టిఫికెట్‌లు తయారు చేస్తున్న ముఠాను ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు, చైతన్యపురి పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. చింతల్‌కు చెందిన ప్రధాన నిందితుడు ఆకుల రవి అవినాష్ అలియాస్ పరారీలో ఉన్నాడు. మంగళవారం ఎల్బీనగర్ సీపీ క్యాంప్ కార్యాలయంలో నిందితుల వివరాలను రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్‌సింగ్ చౌహాన్ మీడియాకు వెల్లడించారు. నల్లగొండ జిల్లా రామన్నపేటలోని కొక్కిరేనికి చెందిన చింతకాయల వెంకటేశ్వర్లు శంషాబాద్‌లోని విజ్ఞాన్ జూనియర్ కాలేజ్ నిర్వాహించేవారు. దానితో నష్టం రావడంతో సులువుగా ఎలా డబ్బులు సంపాదించాలని ఆలోచించాడు. ప్రధాన నిందితుడు అజయ్‌తో పాటు కేతెపల్లికి చెందిన కొండ్రు నవీన్ కుమార్, రాజేంద్రనగర్‌కు చెందిన గండికోట జ్యోతి రెడ్డి, మేడ్చల్‌కు చెందిన గోపిణిగారి విశాల్, చైతన్యపురికి చెందిన పెద్దకోట్ల అభిలాష్ కుమార్, శాలిగౌరారానికి చెందిన బిళ్లకంటి కళ్యాణ్, ఆసీఫ్‌నగర్‌కు చెందిన సోనుపారి విజయ్ కుమార్‌తో చేతులు కలిపాడు. కళాశాలలో చదివి డ్రాపౌట్, ఫెయిలైన వారిని టార్గెట్ చేసుకుని సర్టిఫికెట్లు ఇస్తామని నమ్మించేవారు. కొందరు ఏజెంట్లను పెట్టుకుని.. రూ. 3 లక్షల నుంచి రూ. 4 లక్షలకు నకిలీ సర్టిఫికెట్‌లు అందజేసేవారు. చైతన్యపురిలో నివాసం ఉంటున్న ఒక వ్యక్తికి నకిలి సర్టిఫికెట్ గురించి సమాచారం వచ్చింది. ఈ మేరకు పోలీసులకు సమాచారం చేరవేశారు. దాంతో నిఘా పెట్టి ఏడుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి 86 నకిలీ సర్టిఫికెట్‌లు, 86 రబ్బరు స్టాంప్‌లు, 10 ఫోన్లు, 4ఎస్ఎస్‌సీ మెమోలు, 71 ఇంటర్మీడియట్ సర్టిఫికెట్‌లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో ఎల్బీనగర్ జోన్ డీసీపీ సన్ ప్రీత్ సింగ్, క్రైమ్ డీసీపీ శ్రీ బాల, ఎస్ఓటీ డీసీపీ మురళీధర్, ఎల్బీనగర్ ఏసీపీ శ్రీధర్ రెడ్డి, ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భోజనానికి రూ.10 ఎలా సరిపోతుంది

- మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్ పెంచాలి
- ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-మెహిదీపట్నం

బయట హోటల్లో ఒకపూట భోజనానికి రూ.60 ఉంటే.. హాస్టల్ విద్యార్థులకు రూ.10 ఎలా సరిపోతుందని ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్ పెంచాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం నాయకులు అంజి, నీలా వెంకటేష్, గుజ్జ కృష్ణ నాయకత్వంలో విద్యార్థులు మంగళవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని తెలుగు సంక్షేమ భవన్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. ఐదేండ్ల కిందటి ధరల ప్రకారం నిర్ణయించిన మెస్ చార్జీలు, స్కాలర్ షిప్‌నే ప్రభుత్వం నేటికీ కొనసాగిస్తున్నదన్నారు. దాంతో హాస్టల్, గురుకుల పాఠశాల విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడుతున్నారని ఆరోపించారు. ఆహారంలో గుడ్లు, పాలు, పండ్ల వంటి పౌష్టిక ఆహార పదార్థాలను తీసివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల, మంత్రుల, శాసనసభ్యుల వేతనాలు మూడు రేట్లు పెంచిన ప్రభుత్వం.. విద్యార్థుల మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్ పెంచడానికి మాత్రం చేతులు రావడం లేదని విమర్శించారు. బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తే ప్రభుత్వానికి రూ.150 కోట్ల కంటే ఎక్కువ ఖర్చు కాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని విద్యార్థుల మెస్ చార్జీలను, స్కాలర్‌షిప్ పెంచాలని డిమాండ్ చేశారు. ఇంజినీరింగ్, పీజీ తదితర కోర్సులు చదివే బీసీ విద్యార్థుల పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలని కోరారు. లేనిచో ప్రభుత్వంపై పోరాటం తప్పదని హెచ్చరించారు.

రాష్ట్ర బడ్జెట్లో 5శాతం నిధులు కేటాయించాలి

- 30న కలెక్టరేట్ల ముందు ధర్నాలు
- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య వెల్లడి



నవతెలంగాణ - వనపర్తి

రాష్ట్ర బడ్జెట్లో వికలాంగులకు 5శాతం నిధులు కేటాయించాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం ప్రభుస్వామి అధ్యక్షతన వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వనపర్తి జిల్లా విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసరా పెన్షన్లకు ఆదాయ పరిమితి విధించే జీవో 17ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న వికలాంగులకు పరికరాలు, రుణాలు, పెండింగ్‌లో ఉన్న వివాహ ప్రోత్సాహకాలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈనెల 30న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించనున్నట్టు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఎనిమిదేండ్లలో ప్రవేశపెట్టిన బడ్జెట్లలో వికలాంగుల సంక్షేమం కోసం నిధులు కేటాయించ లేదన్నారు. ఆసరా పింఛన్ల మంజూరుకు ఆదాయ పరిమితి విధిస్తూ 2014లో జీవో నెంబర్ 17 విడుదల చేసిందన్నారు. దీంతో ఈ జీవోను 2022 అక్టోబర్ నుంచి అమలు చేయడం ద్వారా అర్హులైన అనేకమంది పింఛన్లు రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన వారి పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల నిరుద్యోగ వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి అవసరమైన నిధులు వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం గుర్తించిన 21 రకాల వైకల్యాలకు ధ్రువీకరణ పత్రాలను తక్షణమే మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.మధుబాబు, జిల్లా గౌరవ అధ్యక్షులు బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అష్టలక్ష్మి వాకర్స్ క్లబ్ అధ్యక్షుడిగా సురేందర్ గుప్తా



నవ తెలంగాణ -సరూర్ నగర్

అష్టలక్ష్మి వాకర్స్ క్లబ్ అధ్యక్షుడుగా మంచుకొండ సురేందర్ గుప్తా నియామకమయ్యారు. మంగళవారం ఆర్కేపురంలోని వాసవి కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో సురేందర్ గుప్త చేత జిల్లా గవర్నర్ టి.చక్రపాణి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.క్లబ్ కార్యదర్శిగా సాగాల పురుషోత్తం, కోశాధికారిగా ఉప్పల శ్యాం కుమార్‌లు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పీఐపీలు రామానందం, నాగభూషణం, ఏవీపీ మాధవరావు, శ్రీనివాసాచారి, ప్రసాద్, సాయిబాబా, జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, పీఆర్‌ఓ మహేంద్ర కుమార్ రెడ్డి, డిప్యూటీ గవర్నర్, జోన్ చైర్ పర్సన్స్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



రాచకొండ సీపీ డీఎస్ చౌహన్ మంగళవారం చైతన్యపురి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం సిబ్బంది విధులు, బాధ్యతలను అడిగి తెలుసుకున్నారు. వారు చేసే పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సన్ ప్రీత్ సింగ్, ఏసీపీ శ్రీధర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, ఎస్సైలు, ఇతర సిబ్బంది, తదితరులు ఉన్నారు.

(నవ తెలంగాణ, సరూర్‌నగర్)

కలం యోధుల సంక్షేమమే లక్ష్యం

- త్వరలోనే అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు లేదా ఇండ్ల స్థలాలు
- బ్రేకింగ్ న్యూస్‌ల కోసం కాకుండా ప్రజల హితం కోసం మీడియా పనిచేయాలి
- డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్



సమాజ హితమే లక్ష్యంగా అవిశ్రాంతంగా శ్రమిస్తున్న కలం యోధుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ-2023 ఆవిష్కరణ చెంగిచర్లలోని జీజీ గార్డెన్స్‌లో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా సామాజిక స్పృహతో పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని తెలంగాణ సర్కార్ ఎన్నో చర్యలు తీసుకుంటుందన్నారు. రేయనకా, పగలనకా కష్టపడుతూ అనుక్షణం వృత్తి ధర్మంతో, నిబద్ధతతో పని చేస్తున్న జర్నలిస్టులు అనేక మందికి సొంతిళ్లు లేవని, కిరాయిలు కట్టలేక, భార్యాపిల్లలను సాకలేక సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టులకు త్వరలోనే ఇండ్లు ఇప్పిస్తానని, మేడిపల్లి మండలంలో అర్హులైన జర్నలిస్టుల లిస్టు ఇవ్వాలని సూచించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సిద్ధంగా సర్కార్ ఉందని మంత్రి అన్నారు. తమ ప్రభుత్వం జర్నలిస్టులను అమితంగా గౌరవిస్తోందని, మీడియాతో కుటుంబ సభ్యుల కంటే సన్నిహితంగా ఉంటున్నామని మల్లారెడ్డి అన్నారు. ఏళ్ల తరబడి నానుతున్న కాచివాని సింగారం పట్టాల సమస్యను కూడా పరిష్కరిస్తామన్నారు. కొందరు జర్నలిస్టుల మధ్య అంతర్గత కలహాలు, విభేదాలతో ఓ వర్గంపై మరో వర్గం ఫిర్యాదులు చేసుకుంటూ నష్ట పరచుకుంటున్నారని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. సంఘాలు, వర్గాలు అంటూ విభేదాలు విడనాడి ఐక్యతతో ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. అయితే కొన్ని చానళ్లు, పత్రికలు రేటింగ్, సర్క్యులేషన్ పెంచుకోవడానికి బ్రేకింగ్ న్యూస్, మసాల కోసం వాస్తవాలు తెలుసుకోకుండా ప్రసారం చేయడం, ప్రచురించడం తగదని సూచించారు. వ్యతిరేకతతో వ్యక్తిగత ప్రతిష్ట దిగజార్చి ఇబ్బంది పెట్టకుండా, నిజానిజాలు అవగాహన చేసుకుని సానుకూలతతో ప్రచురించాలని, ప్రసారం చేయాలని సూచించారు. మేడిపల్లి ప్రెస్‌క్లబ్ జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడుతూనే అనేక కార్యక్రమాలతో ముందుకెళ్తుందని మంత్రి ప్రశంసించారు. ప్రభుత్వపరంగా దశాబ్దాల నుంచి నలుగుతున్న పీఎంసీ మేడిపల్లి ఎస్సీల భూమల సమస్యను సీఎం కేసీఆర్, మున్సిపల్ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసికెళ్లి శాశ్వత పరిష్కారం చూపిన ఘనత తమ సర్కారుదేనన్నారు. వీటితో పాటు బోడుప్పల్ సర్వే నంబరు 62 సమస్య క్లియర్ చేశామని, 63లోని 350 ఎకరాల భూమిలో త్వరలోనే హెచ్ఎండీఏ ల్యాండ్ పూలింగ్ స్కీం అమలు చేయనున్నట్లు తెలిపారు. సీలింగ్ భూముల్లో ఇండ్ల రెగ్యులరైజేషన్‌ను సైతం ప్రభుత్వం జీవో తీసుకొచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.

అధికారంలో ఉన్న వారు జర్నలిస్టుల సంక్షేమం గురించి ఆలోచించాలి: వజ్రేష్

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తమ జీవితాలను ఫణంగా పెట్టి పోరాటం సాగించిన జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొండి చెయ్యి చూపిందని టీ.పీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. అర్హులైన వారందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు అందించేందుకు మంత్రి మల్లారెడ్డి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీర్జాదీగూడ, బోడుప్పల్ మేయర్లు జక్క వెంకట్ రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గ దయాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ బోడుప్పల్ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పీర్జాదీగూడ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, సీపీఎం మేడిపల్లి మండల కార్యదర్శి ఎస్.సృజన, సీపీఐ నాయకులు అర్.కిషన్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి.లక్ష్మణ్, బీజేపీ అధ్యక్షుడు గోనే శ్రీనివాస్, బీజేవైఎం అధ్యక్షుడు పవన్‌రెడ్డి, టీయూడబ్ల్యూజే-ఐజేయూ జాతీయ కమిటీ సభ్యులు ఎం.వెంకట్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కల్యాకరి రాములు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.బాల్ రాజు గౌడ్, డి.వెంకట్ రాంరెడ్డి, మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంకూరి మురళి, ప్రధాన కార్యదర్శి కల్యాకరి ఎల్లయ్య, కోశాధికారి సీహెచ్ శ్రీధర్‌రెడ్డి, కో ఆర్డినేటర్ వి.సుందర్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

పొంగిపొర్లుతున్న డ్రయినేజీ నీరు

పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

సంతోష్ నగర్-నవ తెలంగాణ



దుర్గంధం డ్రైనేజీ మెయిన్ హోల్‌లో కలపకుండా కాలనీలో రోడ్డు పొడవునా దుర్వాసనతో ముక్కు మూసుకోవాల్సిందే. మురుగునీరు పొంగిపొర్లకుండా మరమ్మతు చేయాలని స్థానికులు కోరుతున్నారు. మలక్‌పేట నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని సార్ లూయిస్ బ్రెయిలీ పార్క్ వద్ద అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ కేంద్రం హై స్కూల్ ముంతాజ్ కాలేజ్ వెళ్లే విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నచిన్న వాణిజ్య సమస్త వ్యాపారస్తులు, కాలనీ నుంచి రావడం పాదచారులు, వాహనదారులు, విద్యార్థులు డ్రైనేజీ పొంగి పొర్లడం వల్ల వచ్చే వ్యర్థాలతో దుర్వాసన వస్తోంది. ఎక్కడికక్కడ చిన్నచిన్న వాణిజ వ్యాపారస్తులు దుర్వాసనతో కాలనీలలో జనాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 25రోజులనుండి డ్రైనేజీ మురికి నీరు పొర్లుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. నెలల తరబడి మురుగు పొంగిపొర్లుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు వాపోతున్నారు. డ్రైనేజీ సమస్యపై అనేకసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకునే దాఖలాలు లేవని బస్తీ వాసులు ఆరోపిస్తున్నారు. వాటర్ వర్కర్స్ పరిధిలోని ఆయా ప్రాంతాలలో నిత్యం డ్రైనేజీ మురుగునీరు రోడ్డుపై పొంగి పొర్లుతోంది. డివిజన్ పరిసర ప్రాంతాల్లో నిత్యం ప్రదక్షిణలు చేసినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోలేదని ఆయా ప్రాంతాల వాసులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు ఇక్కడి నుండి వేల సంఖ్యలో ప్రయాణిస్తుంటారు. పదుల సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్నాయి. ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్నా ఇక్కడి అధికారులు పట్టించుకోవడం లేదని ఆయా ప్రాంతాల నివాసులు పేర్కొంటున్నారు. ఎప్పుడు చూసినా అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని దీంతో ఎవరికి ఫిర్యాదు చేయాలో అయోమయంగా ఉందని మరికొందరు పేర్కొంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారులు అందుబాటులో ఉండటం లేదని ఇక్కడి కిందిస్థాయి సిబ్బంది తమకేమీ తెలియదని తప్పించుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మామూలు సమయంలో నిత్యం పొంగి పొర్లుతూ రోడ్లపై దుర్గంధం వెదజల్లుతూ జలాశయాలను తలపిస్తున్నాయి. వర్షాలు కురిస్తే వరదనీటితో పొంగిపొర్లి డ్రైనేజీ మ్యాన్ హోల్ మూతలు సైతం పోతాయని అలాంటి సమయాలలో రాకపోకలు సాగించడానికి భయాందోళనలకు గురవుతున్నారని అటు ప్రజలు ఇటు వాహనదారులు వాపోతున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు స్పందించి తూతూమంత్రంగా చర్యలు చేపడుతున్నారని ప్రాణాలు పోతే తప్ప వాటర్ వర్కర్స్ అధికారులకు పట్టదా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం ఈ మార్గంలో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. డ్రైనేజీ పొంగి పొర్లుతుండటంతో పనులు నిలిచిపోయాయి. వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా వాటర్ వర్కర్స్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పొంగిపొర్లుతున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల వాసులు కోరుతున్నారు.

రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- బీజేపీ, కాంగ్రెస్‌ల నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-బడంగ్ పేట్



సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ అభివృద్ధి సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమన్నారు. కేవలం సబితా ఇంద్రారెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని గ్రహించి మంత్రి సమక్షంలో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జల్‌పల్లి మున్సిపాలిటీలోని శ్రీరామ కాలనికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన యువ నాయకులు యంజాల అర్జున్ ఆధ్వర్యంలో 40 మంది యువకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో కాలనీల అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. ఒక మహిళా మంత్రిగా నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయల నిధులతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జల్‌పల్లి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి, జల్‌పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు దూడల శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చందనం రాజేష్, కౌన్సిలర్స్ కె.లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్ తదతరులు పాల్గొన్నారు.

మైనార్టీ బాలికల గురుకులంలో దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ-నాగోల్

నాగోలు డివిజన్లోని బండ్లగూడలో గల తెలంగాణ రాష్ట్ర మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ పి.వినీల ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల, కళాశాలలో చేరగోరే విద్యార్థులు ముస్లిం, మైనార్టీ, క్రైస్తవ, జైన, బుద్ధ, పార్సి, హిందూ విద్యార్థులు ఈనెల 15వ తేదీ నుండి 30వ తేదీలలోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఇంటర్మీడియట్లో సీఇసీ, హెచ్ఈసీ గ్రూపులకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

తాళం వేసిన ఇండ్లే టార్గెట్

- జైలుకెళ్లి వచ్చినా మారని దొంగ బుద్ధి
- ఆరుగురు అరెస్ట్...
- 32,83,000 విలువ గల బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం..



నవతెలంగాణ-హయత్ నగర్

తాళం వేసి ఉన్న ఇండ్లను ఎంచుకుని పోలీసులకు చిక్కి జైలుకు వెళ్లాక కూడా వారి బుద్ధి మారలేదు. రెక్కీ నిర్వహించి చోరీలకు పాల్పడుతున్న ఆరుగురు నిందితులను భువనగిరి జోన్ సీసీఎస్, మోత్కూర్ పోలీసులు కలిసి వారిని అరెస్ట్ చేసినట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్ తెలిపారు. మంగళవారం ఎల్బినగర్‌లో ఉన్న సీపీ క్యాంప్ కార్యాలయంలో నిందితుల వివరాలు మీడియాకు వెల్లడించారు. వలిగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన బొడిగే అశోక్ అలియాస్ డీఎస్పీ అశోక్, అతని స్వస్థలం లింగరాజుపల్లి, ఆత్మకూర్ మండలం యాదాద్రి భువనగిరి జిల్లా. అతను పాత నేరస్తుడు. చోరీ కేసులో జైలుకు వెళ్లాడు. జైల్లో ఉన్నన్ని రోజులు కొందరిని స్నేహితులుగా చేసుకుని వారిని సైతం నేరాలకు ఉసిగొల్పి చోరీలకు ఎంచుకునేవాడు. అతనితో పాటుగా నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తికి చెందిన గుండెబోయిన చంద్రం, అదే ప్రాంతానికి చెందిన నూతి సతీష్ అలియాస్ సత్తి అలియాస్ సత్యం, అదే ప్రాంతానికి చెందిన బైరావోని స్వామి, అతని స్వస్థలం వలిగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా. బాదే బాలక్రిష్ణ, సప్పిడిగూడెం, నార్కెట్ పల్లి మండలం, నల్లగొండ జిల్లాకు చెందిన గందసిగి ఉపేందర్, బొడిగే అశోక్, చంద్రం, నూతి సతీష్‌లు దొంగతనాల కేసులో హయత్‌నగర్ పోలీసులు 2007లో అరెస్ట్ చేసి జైలుకు పంపారు. విడుదలయ్యాక కూడా వారిలో ఎలాంటి మార్పు రాలేదు. మళ్లీ ఆ ముగ్గురిని చోరీ కేసులో నల్గొండ పోలీసులు అరెస్ట్ చేశారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మోత్కూర్, ఆత్మకూర్, వలిగొండ, అడ్డగుడూరు, రామన్నపేట, యాదగిరిగుట్ట, రాజాపేట పోలీస్‌స్టేషన్ పరిధిలతో పాటుగా నల్గొండ, మహబూబాబాద్ జిల్లాల్లో కూడా 2020లో పైన తెలిపిన నిందితులు నేరాలకు పాల్పడ్డారు. అశోక్, చంద్రలు 2022లో మునుగోడు పోలీసుస్టేషన్ పరిధిలో జైలుకు వెళ్లారు. మొత్తం వీరంతా కలిసి 34కేసులకు సంబంధించి రూ.32లక్షలు విలువ గల విలువైన వస్తువులను వారినుంచి స్వాధీనం చేసుకున్నారు. ఆయన వెంట భువనగిరి డీసీపీ నారాయణరెడ్డి, చౌటుప్పల్ ఏసీపీ ఉదయ్ రెడ్డి, భువనగిరి సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు సైదయ్య, దేవేందర్, చందు, శ్యామ్‌లు ఉన్నారు.

పట్టా భూమిపై ప్రభుత్వాధికారుల పెత్తనం

నవతెలంగాణ- ఘట్కేసర్



పట్టా భూముల్లో ప్రభుత్వ అధికారులు ఇష్టారాజ్యాంగ సమీకృత మార్కెట్ ఏర్పాటు చేయొద్దని బాధితులు కోరారు. ఈసందర్భంగా పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని వికలాంగుల కాలనీ వద్ద నిర్మిస్తున్న సమీకృత మార్కెట్‌ను ప్రభుత్వ భూమితోపాటు పక్కనే ఉన్న పట్టా భూమిలో నిర్మిస్తున్నారని బాధితులు శ్రీనివాస్ గౌడ్, పద్మావతి ఆరోపించారు. మంగళవారం అన్నోజిగూడలోని సర్వే నంబర్ 16లో వారికి చెందిన స్థలంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వే నంబర్ 14లోని ప్రభుత్వ భూమితో పాటు సర్వే నంబర్ 16లోని 900 చదరపు గజాల తమ ఖాళీ స్థలాన్ని ఆక్రమించి మార్కెట్‌ను పోచారం పురపాలక సంఘం నిర్మిస్తోందన్నారు. తమ జాగాను వదిలిపెట్టి ప్రభుత్వ భూమిలోనే మార్కెట్ నిర్మించుకోవాలన్నారు. 1987 నుండి ఇప్పటి వరకు అన్ని లింక్ డాక్యుమెంట్లు, ఓనర్షిప్ డీడ్ ఉన్నప్పటికీ తమ స్థలంలోని బేస్మెంట్‌ను తొలగించి మార్కెట్ నిర్మాణం కోసం గుంతలు తవ్వారని వాపోయారు. పనుల ప్రారంభ దశలోనే రెవెన్యూ, మున్సిపల్, కలెక్టర్ కార్యాలయాల్లో అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేసినా అధికారుల వైఖరిలో మార్పు రాకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. కంచే చేను మేసినట్లు ప్రభుత్వమే తమ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించిందన్నారు. సమస్యను చైర్మన్ కొండల్‌రెడ్డి దృష్టికి తీసుకెళితే భూమి మీదైనప్పటికీ రెవెన్యూ అధికారులు మార్కెట్ నిర్మాణం కోసం ఈ స్థలమే చూపించారని సమాధానమిచ్చినట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలన్నారు.

బ్రీత్ ఫ్రీయాత్రను ప్రారంభించిన సిప్లా లిమిటెడ్

నవతెలంగాణ-హైదరాబాద్ :కొత్త సంవత్సరంలో రోగి సంరక్షణకు కొనసాగించిన దృష్టితో ప్రారంభించి, సిప్లా లిమిటెడ్ తన రోగులకు ఔట్ రిచ్ కార్యక్రమం - బ్రీత్ ఫ్రీ యాత్రను ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు అస్థమా లేదా సీఓపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్) వంటి శ్వాసకు సంబంధించిన తీవ్రమైన సమస్యలను పరీక్షల ద్వారా గుర్తించేందుకు. సహకరిస్తుంది. ఈ సందర్భంగా క్లినికల్ డైరెక్టర్, హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ అండ్ సీనియర్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్, డా.జయచంద్ర అక్కరాజు మాట్లాడుతూ... తీవ్రమైన శ్వాస సంబంధిత రోగమైన ఆస్థమాను పూర్తిగా నయం చేయడం సాధ్యం కానప్పటికీ పరిస్థితిని నియంత్రించడం సాధ్యమవుతుందన్నారు. ప్రారంభంలోనే రోగ నిర్ధారణతో. అలాగే సకాలంలో వైద్య చికిత్సలను అందించడం ద్వారా సహజమైన జీవితాన్ని గడపడం అదేమైనప్పటికీ పలుసార్లు చిన్న పట్టణాల్లో ఉండే రోగులు తమకు కావలసిన వైద్య చికిత్సల విషయంలో నిర్లక్ష్యం చూపిస్తారన్నారు. లేదా ఆస్థమాకు సంబంధించిన రోగ లక్షణాలపై వారికి అవగాహన కలిగి ఉండరన్నారు. ఈ కారణాలను దృష్టిలో ఉంచుకుని బ్రీత్ యాత్ర వంటి కార్యక్రమాల ద్వారా రోగ పరీక్ష, రోగికి వైద్య సలహాల ద్వారా వైద్య సహకారాన్ని అందిస్తోందన్నారు.

నిబద్ధతను పునరుద్ఘాటించిన శాంసంగ్

నవతెలంగాణ-హైదరాబాద్ : కృత్రిమ మేధస్సు, బిగ్ డేటా అండ్ కోడింగ్ అండ్ ప్రోగ్రామింగ్ వంటి భవిష్య టెక్ డొమైన్స్ లో యువతకు అదనపు నైపుణ్యాలు బోధించడానికి, వారికి సంబంధిత ఉద్యోగ కల్పనలో సహాయపడటానికి శాంసంగ్ ఇండియా తమ శాంసంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ సీఎస్ఆర్ ప్రోగ్రాంను తెలంగాణా, హైదరాబాద్ లో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్, కరీంనగర్ లో ఎస్ఆర్ఆర్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ లో, దేశంలో యువత, పవరింగ్ డిజిటల్ ఇండియా కు సాధికారత కల్పించే తమ మిషన్ లో తెలంగాణాలో, దేశంలో, భారత ప్రభుత్వంతో పాటు శక్తివంతమైన భాగస్వామిగా శాంసంగ్ తమ నిబద్ధతను పునరుద్ఘాటించింది. ఈసందర్భంగా నైరుతి ఆసియా శాంసంగ్ కమ్యూనికేషన్స్ అండ్ సీఎస్ఆర్, ప్రధాని అధికారి పార్థ్ ఘోష్ మాట్లాడుతూ...తమ అంతర్జాతీయ సిటిజన్ షిప్ చొరవ, శాంసంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్, భారతదేశపు అభివృద్ధి ఎజెండాతో సన్నిహితంగా అనుసంధానం చేయబడిందన్నారు. ఈ చొరవ ద్వారా, యువతకు సాధికారత కల్పించాలని, భవిష్య టెక్ డొమైన్స్ లో అవకాశాలు కల్పించాలని, భారతదేశపు అభివృద్ధి గాథను ప్రోత్సహించాలన్నారు. పవరింగ్ డిజిటల్ ఇండియాకు నిబద్ధతను శక్తివంతం చేయాలని కోరుకుంటున్నామన్నారు.

అమెరికన్ ఎక్స్ప్రెస్ బ్యాంకింగ్ కార్పొరేషన్, ఇండియా హెడ్గా అనురాగుప్తా

నవతెలంగాణ-హైదరాబాద్ : అమెరికన్ ఎక్స్ప్రెస్ బ్యాంకింగ్ కార్పొరేషన్, భారతదేశంలోని వైస్ ప్రెసిడెంట్ హెడ్గా అనురాగ్ గుప్తా నియామకాన్ని ప్రకటించింది. దీని ద్వారా కొనుగోలు నెట్వర్క్ కార్డ్ జారీ రెండింటినీ తీసుకువచ్చింది. అనురాగ్ తన కొత్త పదవిలో అమెక్స్ వ్యాపారి కవరేజీని, భారతదేశంలో బ్యాంక్ భాగస్వామ్యాల ద్వారా అమెరికన్ ఎక్స్ప్రెస్ కార్డ్లను జారీ చేసే నెట్వర్క్ ను విస్తరించే బాధ్యతను పొందాడు. తన నియామకం గురించి అనురాగ్ గుప్తా మాట్లాడుతూ... తనకు ఈ అవకాశం వచ్చినందుకు సంతోషిస్తున్నానన్నారు. భారతదేశం డిజిటల్ చెల్లింపుల్లో అపూర్వమైన వృద్ధిని సాధిస్తోందన్నారు. తాను దేశంలో అవకాశాల కోసం ఎదురు చూస్తున్నానన్నారు. కొనుగోలు జారీ చేసే వైపు రెండింటిలోనూ మార్కెట్లో తమ పరిధిని విస్తరింపజేస్తున్నానన్నారు. తమ ప్రస్తుత భాగస్వాములతో సంబంధాలను మరింతగా పెంచుకోవడం, పోర్ట్ఫోలియోలను మరింత చొచ్చుకుపోయేలా చేయడం, కొత్త ఉత్పత్తులను ప్రారంభించడం దీనికి తోడు వాటాదారులందరికీ మరింత పరిమాణాన్ని అందించడంపై తాను పని చేస్తానన్నారు. 18సంవత్సరాలుగా అమెరికన్ ఎక్స్ప్రెస్లో భాగంగా భారతదేశంలో, ఇతర ప్రపంచ మార్కెట్లలో వివిధ వ్యాపారాలు, విధులు, పాత్రల్లో పని చేశానని అనురాగ్ గుప్తా వెల్లడించారు.

డైమండ్ బెల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డులు దక్కించుకున్న మహీంద్రా విద్యార్థులు

నవతెలంగాణ-హైదరాబాద్ : ప్రతిష్టాత్మకమైన డైమండ్ బెల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ డిసెంబర్ 2022లో మహీంద్రా యూనివర్శిటీకి చెందిన విద్యార్థులు బహుళ అవార్డులను పొందారు. ఫిల్మ్ ఫెస్టివల్‌లో మహీంద్రా విశ్వవిద్యాలయం నుండి అనిరుద్ధ శ్రీహరి, ప్రణవ్ బళ్లారి, యుగేష్ కట్టా, సాత్విక్ మంగిపూడి, హేమల్ తుమ్మపూడి, రోహన్ రెడ్డి, ప్రభాత్ రెడ్డి, ధృవ్, వరుణ్ ఐమన్‌లు విజేతలుగా నిలిచారు. విద్యార్థులు తమ క్యాంపస్ క్రియేషన్స్ క్లౌడ్స్ ఆఫ్ ఆగస్ట్ మరియు తను అను కోసం గుర్తింపు పొందారు. ఈ రెండు అవార్డుల షార్ట్ ఫిల్మ్‌ల చిత్రీకరణ పూర్తిగా మహీంద్రా యూనివర్సిటీ క్యాంపస్‌లో



జరిగింది.ఆగస్ట్ ఆఫ్ క్లౌడ్స్ కోసం ఉత్తమ భారతీయ షార్ట్ ఫిల్మ్‌గా విద్యార్థులు స్పెషల్ జ్యూరీ అవార్డును గెలుచుకోగా, తను అను రూపొందించినందుకు ఉత్తమ విద్యార్థి షార్ట్ ఫిల్మ్‌కి అత్యుత్తమ అచీవ్‌మెంట్ అవార్డుకు విద్యార్థులు విజేతలుగా ప్రకటించారు.

మత విద్వేషాలు రెచ్చగొట్టడమే బీజేపీ నైజం

మాజీ ఎంపీ అజీజ్ పాషా ● లెనిన్ నగర్‌లో సీపీఐ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-మీర్ పేట్



దేశంలో ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయం చేయడమే బీజేపీ నైజం అని మాజీ రాజ్యసభ సభ్యులు అజీజ్ పాషా అన్నారు. మంగళవారం లెనిన్ నగర్‌లో సీపీఐ మండల నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ హిందూ ముస్లింల మధ్య చిచ్చుపెట్టి మత విద్వేషాలతో పరిపాలన సాగిస్తుందన్నారు. దేశ ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీ ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా ఉన్న ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు, కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పడం తప్ప మరొకటి లేదని విమర్శించారు. ఉపాధి అవకాశాలు లేక ఓ పక్క పేదరికం పెరిగిపోతుంటే నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. దీంతో దేశ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నా, నిరుద్యోగం పెరుగుతున్నా పట్టించుకోని ప్రధాని అదాని, అంబానీల శ్రేయస్సు కోసం తపన పడుతున్నారన్నారు. త్వరలోనే ప్రజలు బీజేపీకి గట్టి గుణపాఠం చెబుతారన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో సైతం బీజేపీని నిలువరించేందుకు వామపక్ష కూటములు ఒక్కటిగా ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బీజేపీ ఓటమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల నుండి జీవనోపాధి కోసం వచ్చిన ప్రజల సమస్యలపై ముందుండి పోరాటాలు చేయాలని సూచించారు. సీపీఐకి మీర్‌పేట్‌లో పూర్వవైభవం తీసుకురావడం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ నాయకులు పల్ల వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్ల నర్సింహరెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్ రాజు, సీపీఐ రాష్ట్ర నాయకులు పర్వతాలు, శ్రామిక మహిళా సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలు కమలారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రయ్య, మహేశ్వరం నియోజకవర్గ సీపీఐ కన్వీనర్ దత్తు నాయక్, మండల కార్యదర్శి వెంకటరమణారెడ్డి, నాయకులు నరేందర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల కరువు భత్యం జీవో విడుదల పట్ల హర్షం

నవతెలంగాణ- వనస్థలిపురం

ధరలతో సతమతమవుతున్న పెన్షనర్ల ఇబ్బందులు గ్రహించి ప్రభుత్వం ఒక విడత కరువు భత్యాన్ని విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 10ను విడుదల చేసినందుకు సీఎంకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల జేఏసీ ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం వనస్థలిపురంలో ఏర్పాటుచేసిన కోర్ కమిటీ సమావేశంలో జేఏసీ చైర్మన్ కె.లక్ష్మయ్య మాట్లాడారు. ఈ సమావేశంలో కో చైర్మన్లు ఎం.సూర్యనారాయణ, కృష్ణమూర్తి, ఏ.రాజేంద్ర బాబు, ఎం.భరత్‌రెడ్డి, సెక్రెటరీ జనరల్ టి.సుభాకరరావు, వైస్ చైర్మన్ ఎస్.జ్ఞానేశ్వర్, కోశాధికారి విఎస్ వివి కృష్ణప్రసాద్, సెక్రెటరీలు ఎన్‌వి.నర్సింగరావు, తులసి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అనాథలను మానవతా హృదయంతో ఆదుకోవాలి:గట్టు గిరి

నవతెలంగాణ, బడంగ్ పేట్



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలోని మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో ఉన్న అనాథలకు నిత్యావసర సరుకుల కొరత తీవ్రంగా ఉందని మానవతా హృదయంతో దాతలు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని మాతృ దేవోభవ అనాథ ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో ప్రస్తుతం 112 మంది అనాథ, మానసిక వికలాంగులు ఆశ్రయం పొందుతున్నారు. మతిస్థిమితం కోల్పోయి రోడ్లపై తిరిగే మానసిక వికలాంగులను గుర్తించి వారందరిని ఒక దగ్గరకు చేర్చి వారికి భోజనం, వైద్యాన్ని అందించి వారిని మాములు



మనుషులుగా మార్చి వారి కుటుంబసభ్యుల చెంతకు చేర్చి వారికి పునర్జన్మ కల్పిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆశ్రమంలో నిత్యావసర సరుకుల కొరత వలన ఆశ్రమవాసులకు రెండు పూటల భోజనం మాత్రమే అందిస్తున్నామని, మూడు పూటల భోజనాన్ని అందించలేకపోతున్నామని, దాతలు స్పందించి నిత్యావసర సరుకులైన బియ్యం, పప్పులు, నూనె, కారం, చింతపండు తదితర సరుకులను అందచేసి ఆదుకోవాలని కోరారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం.. పుట్టినరోజులు, పెళ్లిరోజులు, జయంతి, వర్ధంతి ఇతర కార్యక్రమాలు ఉన్నప్పుడు ఆశ్రమంలో అభాగ్యుల మధ్యన జరుపుకొని అనాథలకు స్వయంగా మీ చేతులతో అన్నదాన కార్యక్రమన్ని నిర్వహించాలని కోరారు.

సివరేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-కంటోన్మెంట్

మోండా డివిజన్ పరిధిలో రైల్ నిలయం వద్ద ఉన్న అంబేద్కర్ నగర్‌లో రూ. 42 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సివరేజ్ లైన్ పనులకు మంగళవారం ఎమ్మెల్యే సాయన్న శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొండా డివిజన్ అంబేద్కర్ నగర్‌లో ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరిస్తూ వస్తున్నట్టు వివరించారు. కార్పొరేటర్ కొంతం దీపిక, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

కంటి వెలుగు.. జీవితానికి కొత్త వెలుగు

- కమిషనర్ రామలింగం



నవతెలంగాణ-జవహర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ముమ్మరంగా సాగుతున్నదని, కంటి వెలుగుతో పేదల భవిష్యత్తుకు ప్రభుత్వం కొత్త వెలుగు నింపుతుందని కమిషనర్ రామలింగం అన్నారు. మంగళవారం కార్పొరేషన్‌లోని అంబేద్కర్‌నగర్‌లో ఆర్యవైశ్యసంఘం భవన్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించారు. కమిషనర్ మాట్లాడుతూ కంటి పరీక్షలు చేసుకోక చాలా మంది ప్రజలు కంటి చూపును కోల్పోయే ప్రమాదం ఉందని, అలాంటి వారికి కంటి వెలుగు కార్యక్రమం గొప్ప వరం లాంటిదన్నారు. కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్, అంబేద్కర్ నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నంగునూరి అశోక్, ఆరోగ్య విస్తరణ అధికారి షౌకత్‌అలీ, బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

తెలంగాణలో పెద్ద ఎత్తున ఎవెన్యూ ప్లాంటేషన్

- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుల బృందంతో సమావేశంలో సీఎస్ శాంతికుమారి
- రాష్ట్రంలో పథకాల అమలు తీరును పరిశీలించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుల బృందం



నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్ర ప్రభుత్వం ద్వారా నగరాలలో మౌలిక సదుపాయాలు, ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించే పథకాల అమలు తీరును పరిశీలించేందుకు హైదరాబాద్‌కు వచ్చిన కేంద్ర పట్టణాభివృద్ధి, హౌసింగ్ వ్యవహారాలపై నియమించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు చైర్‌పర్సన్ లాలన్‌సింగ్ నేతృత్వంలో సోమవారం నగరంలో కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరును సమీక్షించారు. సోమవారం నగరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్లమెంటరీ స్థాయి సంఘం కమిటీ సభ్యులు గృహనిర్మాణం, స్వచ్ఛ భారత్, అమృత్, హెచ్ఆర్ఎంఏ, జలమండలి, వివిధ బ్యాంకు అధికారులతో సమీక్షించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు, ప్రగతిని పార్లమెంటరీ కమిటీ సభ్యులకు సీఎస్ శాంతికుమారి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం సీఎస్ వివరిస్తూ తెలంగాణలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలతో పాటు ఎవెన్యూ ప్లాంటేషన్ పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. తద్వారా గణనీయంగా అటవీ విస్తీర్ణానికి దోహద పడిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రీనరీ గణనీయంగా పెరిగిందన్నారు. ఏడు శాతం అదనంగా పెరిగినట్లు, ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా ప్రకటించినట్టు సభ్యులకు శాంతికుమారి వివరించారు.

ఇంక్రిమెంటల్ గ్రీన్ కవరేజ్ కింద అర్బన్ ఫారెస్ట్ బ్లాక్ కింద 177 అర్బన్ రిజర్వ్ ఫారెస్ట్ బ్లాక్‌లను ప్లాంటేషన్ చేపట్టి రూ. 20 కోట్ల ప్లాంటేషన్ పూర్తి చేయడం జరిగిందన్నారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమం ద్వారా రాష్ట్రం హరిత తెలంగాణగా మారిందన్నారు. అర్బన్ ఫారెస్ట్ పునరుద్ధరణ, స్వయం సహాయ సంఘాలకు బ్యాంకు లింకేజీ పెద్ద ఎత్తున అందిస్తున్నామని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు తీరుకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తుందని సీఎస్ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో మున్సిపల్ శాఖ చేపడుతున్న పనులను మున్సిపల్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పార్లమెంట్ కమిటీ సభ్యులకు వివరించారు. అరవింద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర మున్సిపల్ చట్టం ద్వారా అర్బన్ లోకల్ బాడీల సంఖ్యను 68 నుండి 142కు పెంచామని తెలిపారు. పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా సువిశాల రోడ్లు, ఎల్ఈడీ లైట్లు, వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లు, శ్మశానవాటికలు, ఓపెన్ జిమ్స్, స్టేడియంలు, గ్రీనరీ, ఆన్లైన్ బిల్డింగ్ పర్మిషన్‌లు, అర్బన్ ఫారెస్ట్ డెవలప్మెంట్, స్మార్ట్ సిటీగా వరంగల్, కరీంనగర్ తీర్చిదిద్దడం, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లకు బ్యాంకు లింకేజీ, డబుల్‌బెడ్ రూమ్ కేటాయింపు తదితర పథకాల పురోగతిని వివరించారు. ప్రభుత్వం పక్కా ప్రణాళికతో గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలు అభివద్ధి పథంలో పయణిస్తున్నాయని పేర్కొన్నారు. సఫాయి కర్మచారి, స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు రాష్ట్రానికి పెద్ద ఎత్తున వస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ దానకిషోర్ మాట్లాడుతూ కాంప్రహెన్సివ్ సీవరేజ్ మాస్టర్ ప్లాన్ అనుసరించి ఆగస్టు నాటికి 100శాతం సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను పూర్తి చేస్తామన్నారు. ప్రధానమంత్రి స్వనిధి కింద వీధి వ్యాపారులకు అందిస్తున్న రుణాలపై వివరాలను బ్యాంకర్లు వివరించారు.

మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ ఎల్బీనగర్ నుంచి మియాపూర్ వరకు, జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ వరకు, నాగోల్ టు రాయదుర్గం వరకు, ఎలివేటెడ్ మెట్రో నిర్మాణాన్ని చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులతో రాయదుర్గం నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు మెట్రో రైల్ నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. మెట్రో రైల్ పొడిగింపు కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 254 కోట్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కోరారు. జీహెచ్ఎంసీ కమిషనర్ డీఎస్. లోకేష్‌కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సెక్రటరీ నీతూ ప్రసాద్, ట్రాన్స్‌పోర్ట్, రోడ్లు భవనాల శాఖ సెక్రటరీ శ్రీనివాసరాజు, జీహెచ్ఎంసీ హౌసింగ్ ఓఎస్డీ సురేష్‌కుమార్, వివిధ బ్యాంక్ ఉన్నతాధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

మార్కెటింగ్ ఆలోచన అభివృద్ధి చెందాలి

- రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ లింబాద్రి
- కేజీఆర్ కళాశాలలో జాతీయస్థాయి సెమినార్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మార్కెటింగ్ ఆలోచన విధానాలు మరింతగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి అన్నారు .మంగళవారం నాగారం మున్సిపాల్టీ రాంపల్లి గ్రామంలోని కేజీఆర్ కళాశాలలో 'మారుతున్న మార్కెటింగ్ ధోరణులు' అనే అంశంపై జాతీయస్థాయి సెమినార్‌ను కళాశాల చైర్మెన్ కె.గోవింద్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో మార్కెటింగ్ పద్ధతులను మార్పులకు అనుగుణంగా మార్చుకోవాలని, గ్రామీణ మార్కెట్‌లో మార్కెటింగ్ విధానాలను అభివద్ధి చేయాలన్నారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ ప్రొఫెసర్ విద్యాధర్ రెడ్డి మాట్లాడుతూ మార్కెటింగ్ ప్రవేశించని ప్రదేశము లేదని.. వ్యక్తిగత మార్కెటింగ్ అత్యంత ప్రధానమైనదన్నారు. దేశంలో భిన్న సంస్కృతులు, మతాలు, భాషలు ఆహార పద్ధతులు వస్త్ర విధానము మొదలైన పరిస్థితుల్లో మార్కెటింగ్ విధానమును ఇతర దేశాలతో పోలిస్తే భిన్నమైనదన్నారు. మార్కెటింగ్‌లో నిన్న, నేడు, రేపు అనే అంశాలపై చర్చించారు. ఉన్నత విద్యలో బోధన, పరిశోధన, విస్తరణ అనే విధులను ఉన్నత విద్యాసంస్థలు నిర్వహించాలన్నారు. కళాశాల చైర్మెన్ కే గోవింద్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల స్థాపన విస్తరణ భవిష్యత్తు కార్యకలాపాలను వివరించారు. విస్తరణలో భాగంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నామని కళాశాల డైరెక్టర్, సెమినార్ చైర్మెన్ ప్రొఫెసర్ పీవీ రమణరావు తెలిపారు. అనంతరం మార్కెటింగ్ ధోరణులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కే నితిన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి, కేరళ కేంద్రీయ, మహాత్మా గాంధీ, పాలమూరు, తెలంగాణ విశ్వవిద్యాలయాల నుంచి విద్యార్థులు పరిశోధకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అర్హులైన పేదలందరికీ కల్యాణ లక్ష్మి

- ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



నవతెలంగాణ-నేరేడ్ మెట్

అర్హులైన పేదలందరికీ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని ప్రభుత్వం అందచేస్తుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం ఆయన కార్పొరేటర్లతో కలిసి ఆనంద్ బాగ్‌లోని తన క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్స్ పరిధిలోని 105 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అంతే గాకుండా ఇంటర్ క్యాస్ట్ చెక్కులను ఆరుగురికి (ఒక్కొక్కరికి రూ 2.5 లక్షలు చొప్పున), సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ 18 లక్షల చెక్కులను మరో 30 మందికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా వినూత్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి తహసీల్దార్ వెంకటేశ్వరులు, ఆర్ఐ వినిత, కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, సునీత రాము యాదవ్, మీనా ఉపేందర్ రెడ్డి, రాజ్యలక్ష్మి, సబితా అనిల్ కిషోర్, జితేంద్ర నాథ్, మాజీ కార్పొరేటర్ జగ దీష్ గౌడ్, సర్కిల్ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్, గుండా నిరాం జన్ రాముయాదవ్, అమీనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

నవతెలంగాణ-బేగంపేట

బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ జి.శంకర్ రాజు, బేగంపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ డి.ఆనంద్, వారి సిబ్బంది పి.రాజేష్, సి.సుమన్ కుమార్, శ్రావణ్ సేఫ్టీ ట్రైనర్, కుమారి భార్గవి, సేఫ్టీ ట్రైనర్ గీతాంజలి హైస్కూల్, వెస్ట్ మారేడ్ పల్లి, గ్రేడ్-2, విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బేగంపేటలోని హీరో ట్రాఫిక్ ట్రైనింగ్ పార్కు వద్ద. ఈ సందర్భంగా ఏసీపీ జి.శంకర్రాజు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలను వివరించారు. కదులుతున్న బస్సు నుంచి ఎప్పుడూ ఎక్కవద్దు, దిగవద్దు అన్నారు. రోడ్లపై ఆడుకోవద్దని, తప్పనిసరి గుర్తులు, హెచ్చరిక సంకేతాలు, సమాచార సంకేతాలు తెలుసుకోవాలని సూచించారు. రోడ్డు దాటేటప్పుడు ఎల్లప్పుడూ పోలీసుల సహాయం తీసుకోవాలన్నారు. విద్యార్థుల సందేహాలను నివత్తి చేశారు.మొత్తం 50 మంది విద్యార్థులు, సిబ్బంది సెషన్ కు హాజరయ్యారు.



గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ హరీశ్
- గణతంత్ర దినోత్సవ వేడుకలపై జిల్లా అధికారులతో సమీక్ష

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని నూతన కలెక్టరేట్ ప్రాంగణంలో ఈనెల 26న గణతంత్ర దినోత్సవ వేడుకలను పండగ వాతావరణంలో అంబరాన్నంటేలా ఘనంగా నిర్వహించాలని ఈ విషయంలో అధికారులందరూ సమన్వయంతో తమ బాధ్యతలను నిర్వర్తించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హరీశ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ పతాకం ఏర్పాటు నుంచి సభావేదిక అలంకరణ, ప్రొటోకాల్ ప్రకారం వీఐపీలు, మీడియా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులకు అవసరమైన షామియానా (టెంట్లు) కుర్చీలు, కూర్చునేందుకు అవసరమైన ఏర్పాట్లు, తాగునీరు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఆహ్వాన పత్రికలు పంపిణీ వంటి అన్ని రకాల అంశాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కలెక్టర్.. అధికారులకు వివరించారు. దీంతో పాటు పెరేడ్ మైదానంలో షామియానా, కుర్చీలు, బ్యారికేడ్స్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని, అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి విద్యాశాఖ అధికారులు ఏర్పాటు చేయాలని సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను శామీర్‌పేటలోని నూతన కలెక్టరేట్ ప్రాంగణంలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్నందున అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఈ విషయంలో అన్ని శాఖల అధికారులు వారికి అప్పగించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, లా ఆఫీసర్ చంద్రావతి , ఏసీపీ రామలింగరాజు, కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వర్లుతో పాటు, జిల్లా అధికారులు , ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దళితుల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి



- ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-కాప్రా

దళితుల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలో దళిత బంధు పథకం లబ్దిదారులు ఏర్పాటు చేసిన గోల్డ్ స్టోన్ సిమెంట్ బ్రిక్స్, కాంక్రెట్ యూనిట్‌ను ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీల సంక్షే మానికి నిధులు కేటాయించి ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఉప్పల్ నియోజక పరిధిలో ఎస్సీలకు దళిత బంధు అందేంచేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం లబ్దిదారులు కడియాల సునీత, కే.వీఎల్ఎన్ రావులు కుషాయిగూడ ఎస్సై సాయికుమార్, నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు దప్పు గిరి బాబు, కడియాల జనార్ధన్, అయిలయ్య, కడియాల బాబు, వేణుగోపాల్ రెడ్డి, రెడ్డి నాయక్, వంశీ రాజ్, భరత్ రాజ్, యాదగిరి, చంద్రమౌళి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్ డివిజన్‌కు చెందిన రేవతి గత కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకుంది. మంజూరైన రూ. 24 వేల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి తన నివాసంలో అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో హెచ్‌బీ కాలనీ ఫేస్-2 సంక్షేమ సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను



ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు మంగళవారం ఆవిష్కరించారు. సంక్షేమ సంఘం అధ్యక్షులు చంద్రమో హన్, సెక్రటరీ ఉల్లెం బాలరాజు, కోశాధికారి ఉంగరాల ఈశ్వర్, సలహాదారు వేంకటాచారి, ఉంగరాల నాయుడు, పీఎస్ జగదీష్, వెంకటేష్, సురేష్, భువనచంద్ర, నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లల పట్ల వివక్ష విడనాడాలి

- సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మురళీమోహన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

బాలికల పట్ల ఏ రూపంలోనూ వివక్షత ఉండరాదని, ఆడపిల్లలను ప్రోత్సహించి వారికి అన్ని అవకాశాలు కల్పిస్తేనే వారి భాగస్వామ్యంలోనే దేశ పురోగతి ఆధారపడి ఉంటుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కే. మురళీమోహన్ అన్నారు. బాలికల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని వివరించారు. హైదరాబాద్ బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బాల్యమిత్రా నెట్వర్క్, న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ బాలికా దినోత్సవం కార్యక్ర మంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కే. మురళీమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తల్లిదండ్రులు బాలికల పట్ల వివక్షత చూపకూడదని, అబ్బాయిని అమ్మాయి ని ఒకేలా చూడాలని అన్నారు. ఆడపిల్లలకు చిన్న వయసు లోనే పెండ్లి చేయటం చట్టరీత్యా నేరమన్నారు. ఎవరైనా ఆడపిల్లల పట్ల అవమానకరంగా ప్రవర్తిస్తే శిక్షలు కఠినంగా ఉంటాయని పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఆడపిల్లలు అన్ని సవాళ్లను ఎదుర్కొని ధైర్యంగా ముందుకు సాగాలని ఉన్న అవకాశాలను ఉపయోగించుకొని ఉన్నత స్థానాలు చేరుకోవాలని బాలికలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గౌరవ అతిథి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్‌పర్సన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలల హక్కుల కోసం, బాలికల రక్షణ కోసం కమిషన్ పనిచేస్తుందని వివరించారు. కార్యక్రమంలో బాల్యమిత్ర నెట్వర్క్ అధ్యక్షులు అంబిక మాట్లాడుతూ తమపై ఎలాంటి దాడులు దౌర్జన్యాలు జరిగిన బాలికలు ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాల న్నారు. యాక్షన్ ఎయిడ్ ప్రతినిధి వందన ఎస్ఆర్డి హెూమ్స్ శివరాణి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

మలక్ పేట ప్రభుత్వ పాఠశాలలో న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమంలో న్యాయమూర్తి కే మురళీమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని బాలికలను ఉద్దేశించి ప్రసంగించారు పలు చట్టాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-అంబర్‌పేట



అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ లో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను స్థానిక బస్తీవాసులతో కలిసి పరిశీలించిన అనంతరం కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బస్తీ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్వరగా సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ ప్రజలు వెంకటేష్, భాస్కర్, రూబీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లవంగు అంజనేయులు, ఆమనూరి సతీష్, రామారావు యాదవ్, మహేష్ ముదిరాజ్, పాక నర్సింగ్, జమీల్, హైమద్, సంతోష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

ఓయూ యూజీ రెండో అంతస్తు నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ-ఓయూ



ఓయూ వీసీ ప్రొ.డి.రవీందర్, ఓఎస్డీ బి.రెడ్యా నాయక్ మంగళవారం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్, సైఫాబాద్, ఓయూ యూజీ రెండో అంతస్తు నిర్మాణ పనులను, దానితో పాటు మహిళా హాస్టల్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొ.జె.లక్ష్మణ్ నాయక్, వైస్ ప్రిన్సిపల్ ప్రొ.ఎస్.లక్ష్మి భవాని, వైస్ ప్రిన్సిపాల్ (హాస్టల్స్) డా. వి. జగదీశ్వర్, ప్రొ. వై జయప్రకాష్ రావు, కెమిస్ట్రీ శాఖ ప్రొఫెసర్, డా. ఎస్. వెంకట్రమణ, కో-ఆర్డినేటర్, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు, ఎం.బాలకృష్ణ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పాల్గొన్నారు.

ఆడపిల్లలు ఆత్మరక్షణ, నైపుణ్యాలను అలవరచుకోవాలి

- షీ-టీమ్స్ అదనపు డీసీపీ శిరీష రాఘవేంద్ర

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆడపిల్లలు కేవలం జాగ్రత్తగా ఉండడమేకాక ఆత్మరక్షణ నైపుణ్యాలను అలవరచుకోవాలని షీ-టీమ్స్ అదనపు డీసీపీ శిరీష రాఘవేంద్ర సూచించారు. జాతీయ బాకల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ జిల్లా సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల సెయింట్ పీటర్స్ హైదర్‌గూడలో ఆడపిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి, మానసిక ఒత్తిడిని తగ్గించడానికి రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్షా ప్రశిక్షణ (ఆత్మరక్షణ) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశిస్తూ ఆమె మాట్లాడారు. నేటి సమాజ స్థితిని వివరించారు. ఎవరైనా ఇబ్బందికరంగా ప్రవర్తిస్తే తమకు నమ్మకస్థులైన



వారికి చెప్పాలని తద్వార ప్రమాదాన్ని అరికట్టవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మరక్షణ టెక్నిక్‌లను పలువురు విద్యార్థినులు ప్రదర్శించారు. అంతకుముందు చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉన్నత పాఠశాల విద్యార్థినులకు నెల పాటు ఆత్మరక్షణ విధానాలలో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి హిమాయత్‌నగర్ జోన్‌లోని మూడు ప్రభుత్వ పాఠశాలల నుంచి దాదాపు 300 విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహలక్ష్మి రామన్ గౌడ్, రాష్ట్ర జెండర్ కో-ఆర్డినేటర్ శిరీష, డిప్యూటీ విద్యాశాఖాధికారిణి విజయలక్ష్మి, జిల్లా జెండర్ కో-ఆర్డినేటర్ రజిత, మండల విద్యా శాఖ అధికారులు లక్ష్మణ్‌సింగ్, నిజాముద్దీన్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, దుర్గారాణి, నవీన, నీరజ పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



- హైదరాబాద్ నగర సీపీ సివి.ఆనంద్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించాలని హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సివి.ఆనంద్ ప్రజలకు సూచించారు. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్ మెంట్ కౌన్సిల్ (ఈపిడిసి) రూపొందించిన నూతన సంవత్సరం 2023 క్యాలెండర్‌ను సివి.ఆనంద్ చేతుల మీదుగా తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు అనేక పర్యావరణ సమస్యలు మానవాళిని ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా సమస్యలు రూపుమాపేందుకు మొక్కలు నాటడం, చెట్ల సంరక్షణ, పరిసరాల పరిశుభ్రతకు నడుం బిగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ తరం తీసుకునే బాధ్యతే రేపటి తరాల బంగారు భవిష్యత్తుకు బాటలు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ గౌరవ అధ్యక్షులు ఉప్పల వెంకటేష్ గుప్తా, వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.సి.హెచ్.రంగయ్య తతితరులు పాల్గొన్నారు.

కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా లేబర్ కోడ్‌లు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

29 కార్మిక చట్టాలను ఏకీకతం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లలోని అనేక నిబంధనలు కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ యూసఫ్ అన్నారు. స్వేచ్ఛ, న్యాయంగా జీవించడానికి కష్టపడే వ్యక్తుల జీవితాలు, హక్కులను దోచుకోవడానికే ఈ నాలుగు లేబర్ కోడ్‌లను కార్పొరేట్ అనుకూల మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 4వ రాష్ట్ర మహా సభలు మంగళవారం హిమాయత్‌నగర్ లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని వివిధ ప్రభుత్వ హాస్పిటల్స్ నుంచి దాదాపు 200 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వల్ల ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో క్రమమైన ఉపాధి దొరకదనీ, ఇది అత్యంత అభ్యంతరకరమన్నారు. శ్రామిక శక్తిని దోచుకోవడమేనని అన్నారు. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణకు కట్టుబడిన మోడీ ప్రభుత్వం తమ కార్పొరేట్ మిత్రుల వ్యాపార సంస్థలు అధిక లాభాలను పొందేందుకు భారతీయ శ్రామికవర్గాన్ని పావుగా వాడుకుంటుందనీ, దీంతో కార్మికుల వృత్తి, భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఉద్యోగులు పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మించాలన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ మాట్లాడుతూ చట్టాలను క్రోడీకరించే పేరుతో యజమానులకు అనుకూలంగా కార్మికుల హక్కులను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. కనీసం అసంఘటిత రంగంతో సహా కార్మికులందరికీ కనీస వేతనాలు అందించడంలో మోడీ సర్కార్ పూర్తిగా విఫలమైందన్నారు. కనీస వేతనం అనేది పని చేసే ప్రతి ఒక్కరి హక్కు అని గుర్తించకుండా, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్‌లో సుదీర్ఘ చర్చల తర్వాత వచ్చిన కనీస వేతనాన్ని కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా పక్కన పెట్టిందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బాలయ్య, తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం.సి.ఎస్.రాజు, ఎం. యాదయ్య, పి.నరసయ్య, పి.వెంకట్ రావు, ప్రధాన కార్యదర్శులు భీమ్ రావు పాటిల్, సత్యనారాయణ, ఉప ప్రధాన కార్యదర్శులు వి.వేణుకుమార్, శ్రీనివాసచారి, కార్యదర్శులు శ్రీనివాస్, పి.ఇందిరా, శ్రీలక్ష్మి, కరుణాకర్ పాల్గొన్నారు.

34 వేల మందికి రీడింగ్ కంటి అద్దాల పంపిణీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు 98,499 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. అందులో 41,075 మంది పురుషులు, 53,022 మంది మహిళలకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు 34 వేల మందికి రీడింగ్ అద్దాలు పంపిణీ చేయగా 46,901 మందికి ఎలాంటి కంటి జబ్బులు లేవని గుర్తించారు. 17,101 మందికి ప్రిస్క్రిప్షన్ కంటి అద్దాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నారు. మంగళవారం జరిగిన కంటి వెలుగు కార్యక్రమంలో 26,404 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 8,609 మందికి రీడింగ్ అద్దాలు పంపిణీ చేశారు.

డిప్యూటీ మేయర్‌ను కలిసిన సివిల్ సప్లయి అధికారి

నవతెలంగాణ-ఓయూ



సికింద్రాబాద్ జోన్‌కు నూతనంగా నియమతులైన అసిస్టెంట్ సివిల్ సప్లయి ఆఫీసర్ ఆఫీసర్ సరస్వతి నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిని తార్నాకలోని తమ క్యాంపు కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి ఇన్‌స్పెక్టర్ ఇమ్రాన్, అధికారులు పాల్గొన్నారు.



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పటేల్ జన్మదిన సందర్భంగా ఆయనకు పూల మొక్క అందించి శాలువాతో ఘనంగా సన్మానిస్తున్న బీఆర్ఎస్ ఉద్యమ నాయకుడు ఆర్ వి మహేందర్ కుమార్, తదితరులు. నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



గోషామహల్ డివిజన్‌లోని చందన్వాడి, దుర్గామత టెంపుల్ వద్ద రూ.15 లక్షలతో సివరేజ్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న గోషామహల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రాజాసింగ్, డివిజన్ కార్పొరేటర్ లాల్‌సింగ్, క్రిష్ణ, మహేష్, గున్వంత్ బీరదర్, సోంరాజ్, సుధాకర్‌గౌడ్, రాజా జోహరి, ప్రదీప్ సింగ్, అక్షయ్, దీపక్, కార్యకర్తలు పాల్గొన్నారు. నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి అనీ, అందుకు అధికారులు దృష్టి సారించాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని నరేంద్రనగర్‌లో రూ.25 లక్షలతో నూతనంగా వేయనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం డివిజన్‌లో పర్యటించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నరేంద్ర నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న షెడ్డు నిర్మాణ పనులను స్థానికులతో కలిసి పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. నరేంద్ర నగర్ లోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించగా అక్కడి ప్రజల కోరినట్టు ఆలయ విస్తరణ, పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు. కాలనీలో వీధి దీపాలను ఏర్పాటు చేయాలనీ, డ్రయినేజీ సంబంధిత సమస్యలు ఉన్నాయనీ, విద్యుత్ వైర్లను సరి చేయించాలని కోరగా..



సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ, సువర్ణ, వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గా, వాటర్‌వర్క్స్ ఏఈ మాజీద్, ఎలక్ట్రికల్ డీఈ రమణారెడ్డి, ఏఈ శ్రీనివాస్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సిద్దార్థ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి, లవంగు ఆంజనేయులు, రాగుల ప్రవీణ్‌పటేల్, శ్రీనివాస్‌గుప్తా, మహేష్ ముదిరాజ్, సంతోష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

అంధత్వాన్ని దూరం చేసేందుకు కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టామనీ, సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం కోఠి విక్టోరియా ప్లే గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రికి పూల బొకేను కింగ్ కోఠి క్లస్టర్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ పద్మజ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహక, పీహెచ్ఎన్ విజయమ్మ, ఎల్‌టీ సునీల్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలందరూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొత్తం 117 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 69 మంది క్లాసులోని అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డిడి నాయక్. నాంపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వర్, స్థానిక కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్, మాజీ కార్పొరేటర్ మమత సంతోష్ గుప్తా, బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్ సింగ్ రాథోడ్., ఆర్‌వి.మహేందర్ కుమార్, నందకిషోర్ వ్యాస్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, ఆర్ఎ.వినోద్ కుమార్ పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో డిజిటల్ షాప్ యాప్

నవతెలంగాణ-బంజారాహిల్స్

రైతులు తాము పండించిన ఆర్గానిక్ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయేందుకు డిజిటల్‌షాప్ పేరుతో రేస్‌విన్ మార్ట్ అనే మొబైల్ తయారు చేయడం అభినందనీయమని సైబరాబాద్ ఏసీపీ శివ భాస్కర్ అన్నారు. జూబ్లీహిల్స్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన రేస్‌విన్ మార్ట్ మొబైల్ అప్లికేషన్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. దళారులు, మధ్యవర్తులు లేకుండా రైతులకు లాభం చేకూరేలా టెక్నాలజీని ఉపయోగించడం నిజంగా సంతోషించే విషయమన్నారు. రేస్‌విన్ మార్ట్ అప్లికేషన్ సీఈవో వెంకట్ మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో చాలా మంది ఆన్‌లైన్ వేదికగా షాపింగ్‌లు చేస్తున్నారనీ, రిటైలర్లు, ఈ-కామర్స్‌ల మధ్య గ్యాప్‌ను భర్తీ చేసేందుకు ఈ ప్లాట్‌ఫామ్ ఎంతో దోహదపడుతుందన్నారు. రూపాయి పెట్టుబడి అవసరం లేకుండా వీధుల్లో ఉండే చిన్న చిన్న వ్యాపారులు, చిన్న దుకాణదారులు డిజిటల్ షాప్ రేస్‌విన్‌మార్ట్ యాప్‌ను ప్రమోట్ చేస్తూ లాభాలను ఆర్జించవచ్చునని తెలిపారు.



రేస్‌విన్ మార్ట్ యాప్ ద్వారా 2 వేలకు పైగా వస్తువులను నేరుగా వినియోగదారులు కొనుగోలు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ-కామర్స్ సంస్థలు, బ్రాండ్ స్టోర్లు వచ్చిన తర్వాత రిటైలర్లు ఎంతో ఇబ్బందులు పడుతున్నారనీ, వారిని ప్రోత్సహించేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ యాప్ ద్వారా మార్కెట్‌లో లభ్యమయ్యే అన్ని రకాల బ్రాండెడ్ వస్తువులు దొరుకుతాయని తెలిపారు. తొలుత తెలుగు రాష్ట్రాల్లో దీన్ని ప్రారంభించామనీ, త్వరలోనే దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో, ప్రాంతీయ భాషల్లో ఈ యాప్‌ను ప్రారంభించబోతున్నట్టు తెలిపారు.

మహేంద్రహిల్స్ గురుకుల విద్యాలయానికి డస్ట్‌బిన్‌లు విరాళం



నవతెలంగాణ-అంబర్‌పేట

గురుకుల విద్యాలయాల్లో చదువుకుంటున్న విద్యార్థుల కోసం పలువురు దాతలు తమకు తోచిన సహాయాన్ని విరాళంగా అందజేస్తున్నారు. ఆ క్రమంలో మంగళవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని మహేంద్రహిల్స్ గల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాలికలు) పేరెంట్స్ కమిటీ ఉపాధ్యక్షులు కాటూరి రమేష్ డస్ట్ బిన్‌లను విరాళంగా అందజేశారు. వాటిని ప్రిన్సిపాల్ వినోలా స్వీకరించి అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మానవీయత కలిగిన ఎంతో మంది ముందుకొచ్చి విరాళంగా విద్యకు అవసరమైన వస్తువులను అందిస్తున్నారని తెలిపారు. పాఠశాల కమిటీ అధ్యక్షులు భూపతి మోహన్ మాట్లాడుతూ తల్లిదండ్రులందరి సహకారంతో పాఠశాలను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుకుంటామని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర నాయకులు సామగళ్ల నరేష్, మద్దెల రమేష్, ఉపాధ్యక్షులు నర్రా ప్రవీణ్ పాల్గొన్నారు. రమేశ్ స్ఫూర్తితో మరి కొంతమంది తల్లిదండ్రులు తమ వంతుగా విద్యాలయానికి అవసరమైన వస్తువులను విరాళంగా అందించేందుకు ఆసక్తి కనబరిచారు.



వెయ్యి మంది పేదలకు ఆహారం పంపిణీ

నవతెలంగాణ-అంబర్‌పేట

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ట్రైన్ థీమ్డ్ రెస్టారెంట్ 1000 మంది పేదలకు ఆహారం పంపిణీ చేసింది. వారి సొంత చెఫ్ తయారు చేసిన ఆహారాన్ని అందించి, ఈ డ్రైవ్‌ను నిర్వహించారు. ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించాలన్న ఆలోచనతో "సెలబ్రేటింగ్ యూనిటీ, న్యూరిషింగ్ కమ్యూనిటీ" చొరవ తీసుకుని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో నిరాశ్రయులకి దగ్గరకు అనాథాశ్రమాలకు వెళ్లి అక్కడి ఆశ్రయులకు ఆహారం అందజేస్తారు. "సమాజాన్ని మెరుగుపరిచడానికి వచ్చే ప్రతి అవకాశాన్నీ వినియోగించుకోవాలనేదే మా ధ్యేయం. పేదలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఇవ్వాలన్నదే మా కోరిక. ఈ ఆలోచనలతో గొలుసును ప్రారంభించడం, పోషకాహార లోపాన్ని నిర్మూలించడంపై దృష్టి పెట్టడమే మా ఈ చిన్న ప్రయత్నం. దీని ద్వారా దేశంలో చాలా మంది ప్రజల్లో మార్పు వచ్చి పేదలకు సహాయం చేస్తారని ఆశిస్తున్నాం. ఇతరులకు సహాయం చేయగలిగినప్పుడే మనలో నిజమైన ఆనందం కలుగుతుంది. అందుకే ఈ గణతంత్ర దినోత్సవాన్ని ప్రత్యేకంగా జరుపుకోవాలని మేం నిర్ణయించుకున్నాం" అని ప్లాట్‌ఫాం 65 మేనేజింగ్ డైరెక్టర్, వ్యవస్థాపకుడు సద్గుణ్ పాథా అన్నారు. ఇతరులకు సహాయం చేసేలా ప్రజలను ప్రోత్సాహించడమే "సెలబ్రేటింగ్ యూనిటీ, నోరిషింగ్ కమ్యూనిటీ' ప్రాథమిక లక్ష్యం. ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలన్న ఆలోచనతో పాటు వారి పై ప్రేమ కలిగేలా చేస్తుంది. మేం మా సహకారం ప్రపంచంలో సానుకూల మార్పునకు దారితీస్తుందని ఆశిస్తున్నాను" అని సద్గుణ్ పాథా అన్నారు.

కార్మికులకు చెత్త తరలింపు డబ్బాలు పంపిణీ

నవతెలంగాణ-ఓయూ

నగర మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డితో కలిసి తార్నాకలోని తమ క్యాంపు కార్యాలయంలో రాంకీ సంస్థ ద్వారా సమకూర్చిన కొత్త చెత్త తరలింపు డబ్బా (వీల్ బీన్స్) లను పారిశుధ్య కార్మికులకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ హైదరబాద్ నగరాన్ని పరిశుభ్రంగా, చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దాలన్నారు. అధికారులు చొరవ తీసుకుని ప్రజలను చైతన్యవంతులని చేయాలన్నారు. పరిసరాల్లో శుభ్రత ఉంచి, ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలన్నారు. పారిశుధ్య కార్మికులకు సహకరిస్తూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా అధికారులకు ప్రజలు సహకరించాలని వారు కోరారు. ఈ కొత్త వీల్ తరలింపు బండ్ల వల్ల పారిశుభ్ర కార్మికులకు కొంతమేర శ్రమ తగ్గి చెత్త తరలింపు సులభతరం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ, రాంకీ సంస్థ అధికారులు, ఎస్ఎఫ్ఏ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



కేంద్రమంత్రి అయ్యాక ఎన్ని నిధులు తెచ్చారో శ్వేత పత్రం విడుల చేయాలి



నవతెలంగాణ-బంజారాహిల్స్

కేంద్ర మంత్రి అయ్యాక కిషన్ రెడ్డి ఇప్పటివరకు ఆయన ఎన్నికైన పార్లమెంటు పరిధిలో నిధులు తెచ్చారో శ్వేత పడతరం విడుదల చేసి చెప్పగలరా అంటూ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నించారు. మంగళవారం నియోజకవర్గం పరిధిలోని వెంకటేశ్వర కాలనీ డివిజన్ పరిధిలో మంచినీటి, మురుగునీటి పైప్లైన్ పనుల కోసం శంకుస్థాపన చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్ని నిధులు తెచ్చారో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలవేళ కిషన్ రెడ్డి బస్తీ పర్యటనలకు వచ్చారే తప్పా అభివృద్ధి చేసినది శూన్యమన్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి, కేంద్ర మంత్రి అయ్యి ఉండి ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన బీజేపీ నాయకులు బస్తీ బాట చేపట్టి ప్రజలకు ఏం సమాధానం చెప్తారో అర్థం కావడం లేదన్నారు. ప్రజలు బీజేపీ నాయకులను నిలదీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, వాటర్ బోర్డు జీఎం హరీష్ శంకర్, మేనేజర్ శివకుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ అశోక్, శివరాజ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ నర్సింగ్, ఏఎంహెచ్ఓ ప్రావీణ్య, డివిజన్ అధ్యక్షులు రాములు చౌహన్, ప్రధాన కార్యదర్శి ఆనంద్, వివిధ బస్తీ వాసులు, కాంట్రాక్టర్లులు గోవర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాలేజీ విద్యార్థినులకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-అంబర్‌పేట

శ్యామల దేవి జూనియర్ కాలేజ్ లో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న జానకి, యోగినిలకు వివేకానంద హాస్పిటల్ డైరెక్టర్ కరాటే ప్రపంచ రికార్డుల గ్రహీత డాక్టర్ ఎద్దుల కృష్ణారెడ్డి జీవిఆర్ కరాటే అకాడమీలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు జీవిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్ రెడ్డి సమక్షంలో ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలంలో ఆడపిల్లలకు చదువు ఎంతో అవసరం అనీ, అమ్మాయిలు చదువుకుంటే వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడవచ్చు అని తెలిపారు. నేటి ప్రపంచం ముందుకు పోవాలంటే మహిళా శక్తి ఎంతో అవసరం అనీ, నేటి మహిళలు రేపటి దేశ వెన్నుముక అన్నారు. ఇద్దరు బాలికలకు సాయం చేసే అవకాశం తనకు దొరికినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ బ్లాక్ బెల్ట్ సర్వర్, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-ఓయూ

నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు తన వంతు కృషిలో భాగంగా డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావుగౌడ్ మంగళవారం లాలాపేట్ ప్రాంతానికి చెందిన సునీత రూ.లక్ష, హమాలీ బస్తీకి చెందిన శారదకు రూ.లక్ష సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను సీతాఫల్‌మండిలోని తన కార్యాలయంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే మంచినీటి సమస్యకు పరిష్కారం

నవతెలంగాణ-అంబర్‌పేట

త్వరలోనే మంచినీటి సమస్య డ్రయినేజీ సమస్య పరిష్కారం దిశగా చొరవ తీసుకుంటున్నామని వాటర్ వరకు ఎండీ దాన కిషోర్ ఓఎస్డీ మాజీద్ అఫ్జల్ తెలిపారు. గోల్నాక డివిజన్ పరిధిలోని ఖాద్రిబాగ్, జైస్వాల్ గార్డెన్‌లో కొన్ని నెలలుగా ఉన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని శ్రీ భవానీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు సంప్రదించగా వారు వాటర్ వర్క్స్ ఎండీ దాన కిషోర్‌కు సమస్యను తెలియజేశారు. స్పందించిన వాటర్ వర్క్ ఎండీ సూచన మేరకు మాజీద్ అఫ్జల్ స్థానిక అధికారులతో కలిసి డివిజన్‌లో పరిశీలించి దానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్థానిక అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మూల రవీందర్ గౌడ్, వాటర్ వర్క్స్ మేనేజర్ రోహిత్, వేణుగోపాల్, బసవరాజ్, అరుణ్ కుమార్, ఎం.శంకర్, జి.వంశీకృష్ణ, రాజు యాదవ్, బాలరాజు గౌడ్, మహేష్, గణేష్, శ్రీనివాస్, ప్రభాకర్ యాదవ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మార్కండేయ మహర్షి జయంతి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మంగళ వారం మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గడి మైసమ్మ ఆలయ ప్రాంగణంలో మార్కండేయ మహర్షి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రుద్ర జనార్దన్, నాగ బలరాం, కవి రాజు, కర్ధస్ రమేష్, నారా నగేష్, దేవానంద్ భాస్కర్, అనిల్, నాగరాజు, ఆంజనేయులు, రామాంజనేయులు, మహేష్, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా చర్యలు

కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ కోసం ఫ్లింత్ నిర్మాణ పనుల కోసం మంగళవారం గౌతమ్ నగర్‌లో కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ప్రజలకు మెరుగైన విద్యుత్తు సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్య కర్తలు, నాయకులతో పాటు విద్యుత్ శాఖ అధికారులు పులి సూర్యప్రకాష్ ఏడీఈ కుమారి, మౌనిక, ఏఈ రమేష్‌రెడ్డి, సబ్ ఇంజినీర్, సిబ్బంది నాగరాజు, లైన్ ఇన్‌స్పెక్టర్ యాదయ్య, సారయ్య, నాగేష్ మరియు గీత కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

డెక్కన్ మాల్ కూల్చివేతకు సిద్ధం?

టెండర్ల ఆహ్వానం

నవతెలంగాణ-సిటీబ్యూరో

సికింద్రాబాద్‌లోని రాంగోపాల్‌పేట డెక్కన్ మాల్ అగ్నిప్ర మాద ఘటనలో అగ్నిమాపక సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్ ముగిసింది. ఈనెల 19న డెక్కన్ మాల్‌లో అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో బిల్డింగ్ పూర్తిగా దెబ్బతింది. దాంతో భవనం కూల్చివేతకు ముందస్తుగా జీహెచ్ఎంసీ ప్రముఖ నిపుణులతో చర్చలు జరిపారు. స్థానిక నివాసాలకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా కూల్చివేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో డెక్కన్ భవనాన్ని కూల్చేందుకు జీహెచ్ ఎంసీ సిద్ధమైంది. భవనాన్ని కూల్చేందుకు టెండర్లను అధికారులు ఆహ్వానించారు. 1,890 అడుగుల్లో ఉన్న నిర్మాణాన్ని కూల్చాలని, 33,86,268 రూపాయలతో టెండర్‌ను అధికారులు పిలిచారు.



ఆచూకీ తెలిసేంత వరకు కూల్చొద్దు

అగ్నిప్రమాదం జరిగిన రోజు డెక్కన్ నిట్‌వేర్‌లో పనిచేసే జునైద్, జహీర్, వాసీం భవనంలోకి వెళ్లినట్టు సమాచారం ఉన్నా వారి ఆచూకీ ఇప్పటి వరకు తెలియలేదు. ప్రమాదం జరిగినప్పటి నుంచి వారి కోసం పోలీసులు, ఫైర్, డీఆర్ఎఫ్ ప్రత్యేక బృందాలే కాకుండా డ్రోన్ కెమెరాలతో గాలించారు. 21న భవనంలో మొదటి అంతస్తులో ఒకరి మృతదేహం ఆనవాళ్లు మాత్రమే బయటపడ్డాయి. కానీ మిగితా వారి మతదేహాల ఆచూకి మాత్రం లభ్యం కాలేదు. దాంతో వారి బంధువులు తమ వారి ఆచూకీ తెలిసేంత వకు భవనం కూల్చివేయవద్దని అధికారులను కోరుతున్నారు.

వైన్స్ షాపులో కాల్పుల కలకలం



- పిస్టల్‌తో గుర్తు తెలియని వ్యక్తుల హల్‌చల్
- రెండు లక్షల రుపాయలు అపహరణ

నవతెలంగాణ-శామీర్‌పేట

శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉద్దెమర్రి గ్రామంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు ఫిస్టల్‌తో కలకలం సృష్టించారు. ఉద్దెమర్రిలోని వైన్స్ సిబ్బందిపై దాడి చేసి రెండు లక్షల రుపాయలు అపహరించుకుపోయారు. ఎదురు తిరిగిన సిబ్బందిపై పిస్టల్‌తో దాడికి పాల్పడగా తృటిలో ప్రమాదం తప్పింది. కాగా ఈ ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, బాధితులు తెలిపి కథనం ప్రకారం ఉమ్మడి శామీర్‌పేట మండలానికి చెందిన జైపాల్‌రెడ్డి, బాలక్రిష్ణలు ఉద్దెమర్రిలోని వినాయక వైన్స్‌లో పనిచేస్తున్నారు. కాగా రోజువారిగా సోమవారం రాత్రి 10గంటల సమయంలో వైన్స్ మూసివేశారు. సోమవారం వచ్చిన కలెక్షన్ రు.208500 తీసుకుని రాత్రి దాదాపు 10:23గంటలకు షట్టర్లకు బాలక్రిష్ణ తాళం వేస్తుండగా జైపాల్‌రెడ్డి నగదు సంచిని చేతిలో పట్టుకున్నాడు. ఒక్కసారిగా ముగ్గురు వ్యక్తులు బైకుపై వచ్చి దాడికి పాల్పడ్డారు. మని దేవో అంటూ పెనుగులాడుతూ పక్కనే ఉన్న క్రరలతో ఇద్దరిపై దాడిచేశారు. ఆ దాడిలో ఒకడు పిస్టల్‌తో బాలక్రిష్ణపై దాడి చేయగా చాకచక్యంగా తప్పించుకున్నారు. మరో రెండు రౌండ్లు గాలిలో పేల్చి బైక్‌పై అక్కడి నుంచి మూడుచింతల పల్లి వైపు పారిపోయారు. కాగా దుండగులు కాల్చిన తూట వైన్స్ షట్టర్‌ను చీల్చుకుంటూ షాపులోకి వెళ్ళగా మద్యం బాటిళ్ళు ధ్వంసమయ్యాయి.

ఈ విషయాన్ని వెంటనే తన యజమానికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థనానికి చేరుకుని పరిసర ప్రాంతాలను వేతికి చూశారు. బాలానగర్ డీసీపీ, పేట్ బషీర్‌బాగ్ ఏసీపీ, శామీర్‌పేట సీఐ సుధీర్‌కుమార్ సిబ్బందితో కలిసి సీసీ టీవీల ఫుటేజీలను పరిశీలించారు. దుండగుల కోసం పరిసర ప్రాంతాలు, సీసీ కెమెరాలను జల్లెడపడుతున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా దుండగులు దాదాపు 25 నుంచి 30 సంవత్సరాల వయస్సు ఉంటారని, ప్యాసన్‌లాంటి బైక్‌పై వచ్చినట్లు బాధితులు తెలిపారు. ముగ్గురిలో ఒకరు ముఖానికి కట్టుకోగా, మరో ఇద్దరు మంకీ క్యాపులు ధరించారని తెలిపారు.

అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్



- మంత్రి చామకూర మల్లారెడ్డి
- సర్వే నంబర్ 38లో ఫంక్షనల్ ఏర్పాటుకు సహకరించాలి : గ్రామస్థులు

నవతెలంగాణ-మేడ్చల్

తెలంగాణ రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాల్లోకెల్లా అభివృద్ధి పథంలో నెంబర్ వన్ రాష్ట్రంగా దూసుకెళ్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మండల పరిధిలోని రాజబొల్లారం గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామాలైన ఘనపూర్, అక్బర్‌పేట్ గ్రామాల్లో పర్యటించి రూ.50 లక్షల నిధుల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత భూగర్భ డ్రైనేజీ, సీసీ నిర్మాణ పనులకు జిల్లాపరిషత్ చైర్మెన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి కనీసం కాపీ కొట్టయిన అమలు చేయాలని హితవు పలికారు. రాజ బొల్లారం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 38లోని 13గుంటల ప్రభుత్వ స్థలంలో ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు భూమి పూజ చేయకపోవడం పట్ల గ్రామస్తులు తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. అనంతరం గ్రామస్తులు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్ మాట్లాడుతూ సర్వే నంబర్ 38లోని రెండు ఎకరాల ప్రభుత్వ స్థలంలో 2006లో గ్యాస్ ప్రసాద్ అనే వ్యక్తి కబ్జా చేసి ప్రైవేట్ వెంచర్ ఏర్పాటు చేసి విక్రయించడానికి ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుకొని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని చెప్పారు. కాగా గతంలో విధులు నిర్వహించిన తహసీల్దార్ గీత, ప్రస్తుత అధికారి సరిత విచారణ చేపట్టి సర్వే చేయించి ప్రభుత్వ స్థలంగా గుర్తించి బోర్డు ఏర్పాటు చేశారని అన్నారు. ఇప్పటికే అందులోని కొంత భాగం కబ్జాదారులు విక్రయాలు చేసేశారని, మిగిలిన 13గంటల స్థలంలో ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు మంత్రి మల్లారెడ్డి, అధికారులు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ శరత్ చంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, రైతు బంధు జిల్లా అధ్యక్షులు నందారెడ్డి, ఎంపీపీ రజిత, రాజమల్లారెడ్డి, జడ్పీటీసీ శైలజ, విజయానందరెడ్డి, వైస్ ఎంపీపీ గోపని వెంకటేష్, ఎంపీడీవో పద్మావతి, సొసైటీ చైర్మెన్‌లు సుధాకర్‌రెడ్డి, రణదీప్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పదవీ బాధ్యతలను చేపట్టిన ప్రొఫెసర్లకు శుభాకాంక్షలు





నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జెఎన్‌టీయూహెచ్ విశ్వవిద్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ పదవులు పొందిన పలువురు ప్రొఫెసర్లకు మంగళవారం జెఎన్‌టీయూ హెచ్‌జేఏసీ నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు. జేఎన్టీయూహెచ్ విశ్వవిద్యాలయంలో నూతనంగా పదవీ బాధ్యతలను స్వీకరించిన ప్రొఫెసర్ యం.చంద్రమోహన్, డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ అండ్ ప్లానింగ్, ప్రొఫెసర్ కె.వెంకటేశ్వరరావు, డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యూషన్, ప్రొఫెసర్ ఎ.అరుణకుమారి, ప్రొఫెసర్ సమ్మలాల్ ఇంటర్నేషనల్ హాస్టల్ వార్డెన్‌లను జేఏసీ చైర్మెన్ బొట్ల బిక్షపతి అధ్యక్షులు మంద రంజిత్ కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యూనివర్సిటీలో మెరుగైన సేవలను అందించి యూనివర్సిటీకి పేరు ప్రఖ్యాతులను తెచ్చి భవిష్యత్తులో మరిన్ని పదవులను అధిరోహించాలన్నారు. జేఏసీ తరపున తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ ధరమ్ సోతు శ్రీనివాస్ నాయక్, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ బల్గర్ సందీప్, జేఏసీ కమిటీ సభ్యులు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేయించండి

గ్రేటర్ కమిషనర్‌కి సీపీఐ నాయకుల వినతి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామరం డివిజన్ రావినారాయణరెడ్డి నగర్‌లోని రోడ్డు పాడై నెలలు గడుస్తున్నా పట్టించు కునే నాధుడే కరువయ్యారని, సర్కిల్ అధికారులకు ఎన్నిసార్లు సమస్య చెప్పినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని కుత్బుల్లాపూర్ మండల సీపీఐ కార్యదర్శి ఈ.ఉమా మహేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేకసార్లు స్థానిక డిప్యూటీ కమిషనర్, ఎమ్మెల్యే, కార్పొరేటర్, జోనల్ కమిషనర్, కలెక్టరేట్‌లో ప్రజావాణిలో వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ చేస్తాం అని చెప్పడమే కానీ చెయ్యట్లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా స్పందించి కనీసం కొత్త రోడ్డు కాకున్నా వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేయించి ప్రజల ఇబ్బందులు తీర్చాలని కోరారు. ఈ మేరకు మంగళవారం నగరంలోని గ్రేటర్ కార్యాలయంలో కమిషనర్ లేకపోవడంతో వ్యక్తిగత కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఇక ఇక్కడ కూడా సమస్య తీర్చకుంటే కోర్టులో అన్ని వినతిపత్రాలతో ప్రజావాజ్యం వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR : NIZAMABAD
ARB No. 214 of 2022

Between:
Kapil Chits (Kakatiya) Pvt. Ltd., Nizamabad-3 Branch.
...Disputant
And
Mujeeb Md & Others
...Opponents

TO,
3. Mohammed Qudeer, S/o. Jaffar, Age: 38yrs, Occ: Head Constable-241, O/o. Intelligence Department at Hyderabad, R/o. H. No: 2-24, Vill: Advi Venkatapur, Mdl: Venkatapur, Dist: Mahabubnagar-550900.
4. Jannu Suman Kumar, S/o. Devadas, Age: 38yrs, Occ: Head Constable-1726, O/o. Intelligence Department at Hyderabad, R/o. H.No: 11-6-5/8, Bandline quarters, Near DGP Office, Lakdikapool, Hyderabad-500004.
5. Mootala Srinivas, S/o. Sailu, Age: 41yrs, Occ: Police Constable-1918, O/o. Intelligence Department at Hyderabad, R/o. H. No: 5-11-563, R.T.C. Colony, Near Hanuman Temple, Nizamabad-503003.
6. Mohammad Meharajuddin, S/o. Mazaroddin, Age: 33yrs, Occ: Police Constable-3784, O/o. Intelligence Department at Hyderabad, R/o. H. No: 1-90/1, Vill: Muppanapalle, Mdl: Etur Nagaram, Dist: Warangal-506165.
...Opponent No. 3 to 6

Take notice that the above dispute filed against you and others for recovery of amount, the notice was issued to you, but you have failed to receive the same, the above dispute is posted on 15-02-2023 at 11-00 A.M. for your appearance on that day,you have to appear in person before the Deputy Registrar of chits referred above,other wise the case will be decided exparte.

// BY ORDER OF THIS OFFICE //
Sd/-
DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD

కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శం

కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని వార్డు కార్యాలయంలో జరుగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భం గా కార్పొరేటర్ మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాల్లో ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు, కంటి అద్దాలతో పాటు వారికి అవసరమైన వారికి కంటి ఆపరేషన్‌లను చేస్తారని తెలిపారు.

అదేవిధంగా ఈ కేంద్రాలను ఒక చోట కాకుండా ప్రజల అవసరాలను బట్టి కాలనీలు, బస్తీలలో కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నీరజ్, డాక్టర్ విజయ్‌రెడ్డి, సూపర్‌వైజర్ ప్రేమసుందరి, ఏఎన్ఎంలు పద్మ, మంజుల, ఆశావర్కర్లు మౌనిక, వినోద, కనకమ్మ, జీహెచ్ఎంసీ సిబ్బంది, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



- ట్రాఫిక్ సీఐ నర్సింహారెడ్డి
- సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ట్రాఫిక్ పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-మేడ్చల్

ట్రాఫిక్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మేడ్చల్ సీఐ బీఎన్ఎస్ రెడ్డి వాహనాదారులకు సూచించారు. మంగళవారం సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్‌లో విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ బీఎన్ఎస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ద్విచక్ర వాహనాలను నడిపే టప్పుడు హెల్మెట్లు, కార్లలో వెళ్లేప్పుడు సీట్ బెల్టు తప్పని సరిగా పెట్టుకోవాలని సూచించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. రోడ్లపై ఇష్టం వచ్చినట్లు వాహనాలు నడపకుండా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలను నడపాలని విద్యార్థులకు తెలియజేశారు. వాహనాలు నడిపేవారు మద్యం సేవించరాదని, ఎవరైనా ట్రాఫిక్ రూల్స్‌కు విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ లింగం, సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ చైర్మెన్ గోపాల్ రెడ్డి, సీఎంఆర్ సీఈఓ అభినవ్ రెడ్డి, డైరెక్టర్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏళ్ళుగా పరిష్కారం కాని సమస్యలు పరిష్కరించాం



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని పాండురంగనగర్, అవంతినగర్ తోట, యాదవ బస్తీలోని సీసీ రోడ్ల పునరుద్ధరణ కోసం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్‌తో కలిసి సుమారు 90 లక్షల రూపాయల నిధులతో పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ శ్రీదేవి, సీనియర్ నాయకులు సీ.హెచ్.సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, నాగుల సత్యం, జిల్లా గోపాల్, తిరుపతి, ఉదయ్, మోహన్‌రెడ్డి, రుద్రగౌడ్, లక్ష్మారెడ్డి, రమేష్ యాదవ్, తుకారాం, మాజీద్, జోసెఫ్, రవీందర్, వెంకటేష్, సుందర్, అబ్బులు, రాజు, శివశంకర్, జైరాజ్, అరుణ్, నర్సింగ్, వీరాచారి, భానుమతి, హరిత, సుజాత, శాంత తదితరులు పాల్గొన్నారు.

వేముల నితిన్‌ను సన్మానించిన డాక్టర్ ముజీబ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

పర్వతారోహణ పాల్గొనడానికి ఎంపికైన వేముల నితిన్‌ను టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు సేవారత్న, సేవాభూషణ్, ప్రజారత్న డాక్టర్ ఎస్.ఎమ్.హుస్సేని (ముజీబ్) మంగళవారం ఘనంగా సన్మానించారు. అతను మన రాష్ట్రం నుంచి పర్వతారోహణలో ప్రాతినిధ్యం వహించడానికి దక్షిణ అమెరికా, అర్జెంటీనా మౌంట్ అకాన్‌కాగువాకు బయలుదేరి 18 రోజుల పాటు ఉంటాడు. ఉద్యోగులందరూ అతనిని చూసి గర్వపడుతున్నారని, ఇది జిల్లాకు గర్వకారణం అని ముజీబ్ తెలిపారు. నితిన్ మాట్లాడుతూ అర్జెంటీనాలోని పర్వతారోహణంపై జాతీయ పతాకం తో పాటు టీఎన్జీవోస్ యూనియన్ జెండా ఎగుర వేస్తానని గర్వంగా చెప్పారు.



మహారాష్ట్ర గుడివాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇఏ నెం. 187/2022
ఇ.పి.నెం. 67/2018 ఇన్
ఓఎస్ నెం. 135/2016

బిట్వీన్ :
పర్వతనేని ప్రమీల భారతి, తండ్రి : గంగయ్య చౌదరి, హిందువు, వయస్సు 17 సం॥లు విద్యార్థిని, గుడివాడ, కృష్ణా జిల్లా.
... పిటీషనర్
మరియు
అకుల స్వరాజ్యలక్ష్మీ వగైరాలు
...రెస్పాండెంట్లు

3వ రెస్పాండెంట్ అడ్రస్ :
పర్వతనేని శ్రీణా వెంకట్ చౌదరి, తండ్రి : గంగయ్య చౌదరి, హిందువు, వయస్సు 17 సం॥లు, విద్యార్థిని, మైనర్ అయినందున గార్డియన్-తల్లి పర్వతనేని లావణ్య, భర్త : గంగయ్య చౌదరి, హిందువు, వయస్సు: 44 సం॥లు, ఉద్యోగం, ఫ్లాట్ నెం. 301, సాయి రెసిడెన్సీ, హైదర్‌నగర్, మియాపూర్, హైదరాబాద్.

పై నెంబరు గల పిటిషన్‌లో 3వ రెస్పాండెంట్‌కు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా ఇందుమూలముగా తెలియజేయటమైనది. కావున ది. 06-02-2023వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గానీ, మీ తరపున న్యాయవాది గాని హాజరై అక్షేపణలు వున్న యెడల తెలుపవలెను. లేని పక్షమున పరోక్షమున తీర్మానము చేయబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఇట్లు
పి. వెంకట రాజు
అడ్వకేట్,
గుడివాడ, కృష్ణాజిల్లా
గుడివాడ
తేదీ : 23-01-2023

In the Court of the Principal District Judge (MACT), E.G.Dist., Rajahmundry
M.V.O.P. No. 475/2021

Between:
1. పాలెపు మంగయమ్మ -పిటీషనర్
AND
1. పి.ఎస్.బాబు and Others
-రెస్పాండెంట్స్

2వ రెస్పాండెంట్: డెటా ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్, రిప్రెజెంట్ బై పల్నాటి నాగభూషణం, ఓనర్ ఆఫ్ కార్ నెంబర్: TS 07 FK 9755, R/o. 5th ఫ్లోర్, ఓరియన్ బ్లాక్, PH-III, V-ఎసెన్స్, IT పార్క్, ప్లాట్ నెంబర్ 17, సాఫ్ట్‌వేర్ యూనిట్స్ లేఅవుట్, మాదాపూర్, హైదరాబాద్, పిన్: 500081.

పై నెంబరు ఒ.పి.లో శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక తప్పుదారి పట్టిస్తూ కాలయాపన చేయుచున్నారు. కాబట్టి సదరు రెస్పాండెంట్ వాయిదా రోజు అనగా ది. 31-1-2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టుకు హాజరై అక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

పిటీషనర్ తరపు న్యాయవాది
రాజమండ్రి డి.వి.వి.సత్యనారాయణ
18-1-23 అడ్వకేట్, రాజమండ్రి

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Boduppal Branch, Medchal-Malkajgiri District is dealing with financing business. In the course of business, Sri K. Yadaiah, S/o. K. Durgaiah, aged about 68 years, Occupation: Govt. Employee, R/o. H.No.12-1-677/1, Shanti Nagar, North Lalaguda, Secunderabad, has approached our client for trade finance and accepted to deposit his title deeds in the respect of the property SCHEDUE OF PROPERTY:- All that the portioin of House No.12-1677/1 (Old No.12-1-677), consisting of one room in first floor, admeasuring 54 square yards or its equivalent to 45.14 square meters, Situated at Shanthinagar, North Lalaguda, Secunderabad and bounded by:-North : Neighbor's House, South : Main Road, East : Portion of H.No.12-1-677, West : H.No.12-1-677/1 (Portion), as security for the loan availed by him. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE, HYDERABAD
Mobile No.9963874156

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT:: KARIMNAGAR
A.R.B. NO. 1448 OF 2021

Between
SHRIRAM CHITS PVT. LTD, Branch;Karimnagar I.
......Disputant
AND
Pothuraju Shyam Sunder, & OTHERS
......Opponents

TO
1. Pothuraju Shyam Sunder, S/o.Ramulu, Age: 29 Yrs, Occ: Pvt. Employee, R/o H.No.1-38-3102, Indiramma Nagar, Rasoolpur, Dist. Secundrabad.
2. Rasumalla Santhosh Kumar, S/o Narsimha, Age: 38 years, Occ: Mechanic, Emp.No.217685, 0/0 TSRTC, Ranjgunj, Dist. Secundrabad, R/o H.No.1-38-1312, Indiramma Nagar, Rasoolpura, Dist. Secundrabad.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 15 FEB 2023** for your appearance. On that day you have you appear in person **at 11-00** A.M. before the Deputy Registrar referred above other-wise the case will be decided ex- parte.

Sd/-
CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
KARIMNAGAR.

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Boduppal Branch, Medchal-Malkajgiri District is dealing with financing business. In the course of business, Smt. Kammari Shoba, W/o. Brahmaiah, aged about 34 years, Occupation: Housewife, R/o. H.No.12-2-394, Opp: GSI Gate, Ayyappa Colony, Bandlaguda, Ranga Reddy District, has approached our client for trade finance and accepted to deposit her title deeds in the respect of the property SCHEDUE OF PROPERTY:- All that the part and parcel of the semi finished House on Plot No.108, in Survey No.533, admeasuring 200 square yards or its equivalent to 167.23 square meters, having plinth area 425 square feet in RCC, Situated at Anajipur Village, Abdullapurmet Revenue Mandal, under Anajpur Grampanchayat, Ranga Reddy District and bounded by:-North : Plot No.109, South : Plot No.107, East : 30" Wide Road, West : Plot No.98, as security for the loan availed by her. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE, HYDERABAD
Mobile No.9963874156

IN THE COURT OF THE HON'BLE IX ADDL, DISTRICT JUDGE : R.R.DISTRICT : AT: L.B.NAGAR
I.A.NO. 132 OF 2022
IN
I.A.NO. 1323 OF 2022
IN
A.S. NO. 61 OF 2022

Between:
Smt. Mandada Vijayammma @ Jayamma
...Petitioner/Appellant
AND
Smt. Balamani and others
...Respondents/Respondents
AND
Smt. Tippani Janaki and others
...Respondents/Proposed Respondents No.14 to 16

To
Smt. P. Bhagya Laxmi W/o PVS Rajeshwar Kumar, (R-13)
R/o H.No.22-105, Saraswathinagar Colony, Dilsukhnagar, Hyderabad.

NOTICE

Whereas the above named Petitioner/ Appellant has filed the above appeal against the judgment and decree passed in OS NO. 33 of 2006 Dt. 28-06-2016, passed by the Junior civil Judge, Chevella, R.R. District, along with the above I.A.No. 1323 of 2022 for temporary Ad-interim injunction orders. That the petitioner/ Appellant filed the above I.A.No. 132 of 2022 U/O 1 Rule 10 of CPC for impleading the respondents No. 14 to 16 in the above I.A.No. 1323 of 2022 and the same is posted on 07-02-2023 for your appearance. You are hereby directed to appear before the Hon'ble court either in person or through an Advocate duly instructed on 07-02-2023 at 10-30 A.M., failing which the matter will be heard and decided exparte.

(BY ORDER OF THE COURT)
P.MADHUSUDHAN REDDY
B.Com., L.L.B., (CS) Advocate
Flat No. G-6, Om Chaitanya Samrudhi Apartments, beside Bhavani Brothers Cloth Show Room, Langer House, Hyderabad, Langer House, Hyderabad
Cell No. 9849564092

విజయం పరిపూర్ణం. న్యూజిలాండ్‌ను వరుసగా మూడో వన్డేలో చిత్తు చేసిన భారత్ 3-0తో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. రోహిత్ శర్మ (101), శుభ్‌మన్ గిల్ (112) శతకాల పండుగ చేయగా భారత్ తొలుత 385 పరుగుల భారీ స్కోరు సాధించింది. బౌలర్లు సమిష్టిగా రాణించటంతో ఛేదనలో న్యూజిలాండ్ 295 పరుగులకే కుప్పకూలింది. 90 పరుగుల తేడాతో భారీ విజయం సాధించిన భారత్.. ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం కైవసం చేసుకుంది. 2023 వన్డే వరల్డ్‌కప్ ఏడాదిలో భారత్ వరుసగా రెండో ద్వైపాక్షిక వన్డే సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయటం విశేషం.

గిల్, రోహిత్ శతకోత్సవం

ఐసీసీ నం.1 వన్డే జట్టుగా టీమ్ ఇండియా



ధనాధన్ శతకాలతో హోల్కర్ స్టేడియాన్ని హోరెత్తించిన శుభ్‌మన్ గిల్ (112), రోహిత్ శర్మ (101)
వన్డే సిరీస్ ట్రోఫీతో భారత క్రికెటర్లు

- మూడో వన్డేలో భారత్ భారీ విజయం
- 3-0తో కివీస్‌పై వన్డే సిరీస్ క్లీన్‌స్వీప్

నవతెలంగాణ-ఇండోర్

శుభ్‌మన్ గిల్ (112, 78 బంతుల్లో 13 ఫోర్లు, 5 సిక్స్‌లు), రోహిత్ శర్మ (101, 85 బంతుల్లో 9 ఫోర్లు, 6 సిక్స్‌లు) శతక మోత మోగించటంతో మూడో వన్డేలో న్యూజిలాండ్‌పై భారత్ 90 పరుగుల తేడాతో భారీ విజయం నమోదు చేసింది. 3-0తో వన్డే సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన భారత్.. న్యూజిలాండ్‌పై ఈ ఘనతను మూడోసారి సాధించింది. గిల్, రోహిత్‌లకు తోడు హార్దిక్ పాండ్య (54, 38 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్థ సెంచరీతో కదం తొక్కటంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 385 పరుగుల భారీ స్కోరు చేసింది. ఛేదనలో ఓపెనర్ డెవాన్ కాన్వే (138, 100 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్స్‌లు) శతకంతో మెరిసినా.. న్యూజిలాండ్ 41.2 ఓవర్లలో 295 పరుగులకు కుప్పకూలింది. పేసర్ శార్దుల్ ఠాకూర్ (3/52), స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ (3/62) మూడు వికెట్ల ప్రదర్శనతో కివీస్ పతనాన్ని శాసించారు. శార్దుల్ ఠాకూర్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలువగా, శుభ్‌మన్ గిల్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్నాడు. భారత్, న్యూజిలాండ్ టీ20 సిరీస్ శుక్రవారం రాంచి తొలి టీ20లో ఆరంభం కానుంది.

ఓపెనర్ల శతక జోరు : టాస్ నెగ్గిన కివీస్ తొలుత భారత్‌కు బ్యాటింగ్ అప్పగించింది. హోల్కర్ స్టేడియంలో భారత ఓపెనర్లు పరుగుల సునామీతో దండెత్తారు. కెప్టెన్ రోహిత్ (101) పూర్వ వైభవం చాటాడు. ఆరంభంలో నెమ్మదిగా పరుగులు సాధించినా, క్రీజులో కుదురుకున్నాక బౌలర్లపై విరుచుకు పడ్డాడు. ఇన్నింగ్స్ పదో ఓవర్లో జాకబ్ డఫ్ఫీపై రెండు సిక్సర్లు, ఓ ఫోర్‌తో చెలరేగిన రోహిత్ శర్మ.. అక్కడ్నుంచి దూకుడు తగ్గలేదు. మరో ఎండ్‌లో భీకర ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్ (112) మరో శతకం సాధించాడు. నాలుగు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 41 బంతుల్లో అర్థ సెంచరీ కొట్టిన రోహిత్.. 9 ఫోర్లు, ఆరు సిక్సర్లతో 83 బంతుల్లోనే వంద మార్క్ అందుకున్నాడు. 8 ఫోర్లు, రెండు సిక్సర్లతో 33 బంతుల్లో అర్థ సెంచరీ బాదిన గిల్.. 13 ఫోర్లు, 4 సిక్సర్లతో 72 బంతుల్లోనే సిరీస్‌లో రెండో సెంచరీ సాధించాడు. ఓపెనర్లు 212 పరుగుల భాగస్వామ్యం నమోదు చేయటంతో భారీ స్కోరుకు గట్టి పునాది పడింది. హార్దిక్ పాండ్య (54), విరాట్ కోహ్లి (36) విలువైన ఇన్నింగ్స్‌లతో భారత్ ధనాధన్ ముగింపు అందుకుంది. కివీస్ బౌలర్లలో జాకబ్, టిక్నర్ చెరో మూడు వికెట్లు పడగొట్టారు.

శార్దుల్, కుల్దీప్ షో : 386 పరుగుల భారీ ఛేదనలో ఆరంభంలోనే ఓపనర్ ఫిన్ అలెన్ (0)ను కోల్పోయింది కివీస్. డెవాన్ కాన్వే (138), హెన్రీ నికోల్స్ (42) రెండో వికెట్‌కు 106 పరుగుల భాగస్వామ్యంతో న్యూజిలాండ్‌ను రేసులో నిలిపారు. పేసర్ శార్దుల్, స్పిన్నర్ కుల్దీప్ మ్యాజిక్‌తో న్యూజిలాండ్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. 7 ఫోర్లు, 7 సిక్సర్లతో 71 బంతుల్లోనే సెంచరీ బాదిన డెవాన్ కాన్వే ఛేదనపై ఆసక్తి నిలబెట్టాడు. కాన్వే నిష్క్రమణతో 230 పరుగులకే ఆరు వికెట్లు చేజార్చుకున్న న్యూజిలాండ్ ఓటమి అంచున నిలిచింది. బ్రాస్‌వెల్ (26), శాంట్నర్ (34) కాసేపు ఆశలు నిలబెట్టే ప్రయత్నం చేసినా ప్రయోజనం లేకపోయింది. 41.2 ఓవర్లలోనే న్యూజిలాండ్ కుప్పకూలగా భారత్ 90 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది.

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్ : రోహిత్ (బి) బ్రాస్‌వెల్ 101, గిల్ (సి) కాన్వే (బి) టిక్నర్ 112, కోహ్లి (సి) అలెన్ (బి) జాకబ్ 36, కిషన్ (రనౌట్) 17, సూర్య (సి) కాన్వే (బి) జాకబ్ 14, పాండ్య (సి) కాన్వే (బి) జాకబ్ 54, వాషింగ్టన్ (సి) డార్లీ (బి) టిక్నర్ 9, ఠాకూర్ (సి) లేథమ్ (బి) టిక్నర్ 25, కుల్దీప్ (రనౌట్) 3, మాలిక్ నాటౌట్ 2, ఎక్స్‌ట్రాలు :12, మొత్తం : (50 ఓవర్లలో 9 వికెట్లకు) 385.

వికెట్ల పతనం : 1-212, 2-230, 3-268, 4-284, 5-293, 6-313, 7-367, 8-379, 9-385.

బౌలింగ్ : జాకబ్ 10-0-100-3, ఫెర్గుసన్ 10-1-53-0, టిక్నర్ 10-0-76-3, శాంట్నర్ 10-0-58-0, డార్లీ 4-0-41-0, బ్రాస్‌వెల్ 6-0-51-1.

న్యూజిలాండ్ ఇన్నింగ్స్ : అలెన్ (బి) పాండ్య 0, కాన్వే (సి) రోహిత్ (బి) మాలిక్ 138, నికోల్స్ (ఎల్బీ) కుల్దీప్ 42, డార్లీ (సి) కిషన్ (బి) ఠాకూర్ 24, లేథమ్ (సి) పాండ్య (బి) ఠాకూర్ 0, ఫిలిప్స్ (సి) కోహ్లి (బి) ఠాకూర్ 5, బ్రాస్‌వెల్ (స్టంప్డ్) కిషన్ (బి) కుల్దీప్ 26, శాంట్నర్ (సి) కోహ్లి (బి) చాహల్ 34, ఫెర్గుసన్ (సి) రోహిత్ (బి) కుల్దీప్ 7, జాకబ్ (ఎల్బీ) చాహల్ 0, టిక్నర్ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు : 19, మొత్తం : (41.2 ఓవర్లలో ఆలౌట్) 295.

వికెట్ల పతనం : 1-0, 2-106, 3-184, 4-184, 5-200, 6-230, 7-269, 8-279, 9-280, 10-295.

బౌలింగ్ : పాండ్య 6-0-36-1, వాషింగ్టన్ 6-0-49-0, ఠాకూర్ 6-0-45-3, మాలిక్ 7-0-52-1, కుల్దీప్ 9-0-62-3, చాహల్ 7.2-0-43-2.



క్రీడాశాఖ కమిటీపై రెజ్లర్ల అసంతృప్తి

- ఏర్పాటు ప్రక్రియలో సంప్రదించలేదు
- రెజ్లర్లు వినేశ్, సాక్షి, బజరంగ్ ట్వీట్లు

నవతెలంగాణ-న్యూఢిల్లీ

భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ), బిజెపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై లైంగిక ఆరోపణలు, ఆర్థిక అవకతవకల ఆరోపణలను విచారణ చేసేందుకు కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ నియమించిన కమిటీ పట్ల రెజ్లింగ్ క్రీడాకారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ నియంతృత్వ విధానాలతో దశాబ్దకాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రెజ్లింగ్ క్రీడాకారులు, బిజెపీ ఎంపీపై చట్టపర చర్యలు తీసుకోవాలని మూడు రోజుల పాటు జంతర్‌మంతర్ వద్ద నిరసన దీక్ష చేపట్టిన సంగతి తెలిసిందే. జంతర్ మంతర్ ఆందోళనలో భారత్‌కు ఒలింపిక్, వరల్డ్ చాంపియన్‌షిప్ పతకాలు సాధించిన వినేశ్ ఫోగట్, సాక్షి మాలిక్, అన్షు మాలిక్, బజరంగ్ పూనియా, దీపక్ పూనియాలు ఉన్నారు. రెజ్లర్ల ఆందోళనకు దిగి వచ్చిన కేంద్ర ప్రభుత్వం డబ్ల్యూఎఫ్ఐ బాధ్యతల నుంచి బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌ను తాత్కాలికంగా తప్పిస్తూ, విచారణ కమిటీ ఏర్పాటు అంగీకారం తెలిపింది. కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ హామీతో రెజ్లర్లు మూడు రోజుల ఆందోళనను విరమించారు.

సంప్రదించలేదు! : డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ సహా ఆఫీస్ బేరర్లను బాధ్యతలకు దూరంగా ఉండమని ఆదేశిస్తూ క్రీడాశాఖ సర్క్యూలర్ జారీ చేసింది. బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై ఆరోపణలను విచారణ చేసే కమిటీని ఏర్పాటు చేసే ప్రక్రియలో రెజ్లింగ్ క్రీడాకారులతో భాగం చేస్తామని మంత్రి అనురాగ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. దిగ్గజ బాక్సర్ ఎంసీ మేరీకోమ్ అధ్యక్షతన ఐదుగురు సభ్యుల విచారణ, పర్యవేక్షణ కమిటీని క్రీడాశాఖ సోమవారం ప్రకటించింది. మంత్రి హామీ మేరకు విచారణ కమిటీ ఏర్పాటు అంశంలో ఎటువంటి సంప్రదింపులు జరుపలేదని రెజ్లర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒలింపిక్ మెడలిస్ట్, దిగ్గజ రెజ్లర్ యోగేశ్వర్ దత్, మిషన్ ఒలింపిక్ సభ్యురాలు, మాజీ షట్లర్ తృప్తి, సాయ్ మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాధికా శ్రీమాన్, టాప్స్ మాజీ సీఈవో రాజేశ్ రాజగోపాలన్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. నాలుగు వారాల్లో ఈ కమిటీ విచారణ నివేదికను క్రీడాశాఖకు అందజేయాల్సి ఉంది. కమిటీ నివేదికపై క్రీడాశాఖ తదుపరి నిర్ణయం తీసుకునే వరకు మేరీకోమ్ సారథ్యంలోని పర్యవేక్షణ కమిటీ డబ్ల్యూఎఫ్ఐ వ్యవహారాలను చూడనుంది. భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) సైతం ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీని నియమించిన సంగతి తెలిసిందే. మేరీకోమ్ సారథ్యంలోని పర్యవేక్షణ కమిటీతో కలిసి ఐఓఏ కమిటీ సైతం సమాంతర విచారణ జరుపనుంది. ఆర్థిక అవకతవకల ఆరోపణలు ఎదుర్కొన్న భారత రెజ్లింగ్ సమాఖ్య సహాయ కార్యదర్శి వినోద్ తోమర్ (ప్రభుత్వ ఉద్యోగి)ను సస్పెండ్ చేస్తూ క్రీడాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ మాట తప్పడంపై రెజ్లర్లు ట్విట్టర్ వేదికగా అసంతృప్తి వ్యక్తం చేశారు. 'డబ్ల్యూఎఫ్ఐపై విచారణ, పర్యవేక్షణ కమిటీ ఏర్పాటుకు ముందు మమ్మల్ని (రెజ్లర్లు) సంప్రదిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. కమిటీ ఏర్పాటు ప్రక్రియలో ఎవరూ సంప్రదించే ప్రయత్నం చేయకపోవటం అత్యంత విచారకరం' అంటూ వినేశ్ ఫోగట్, బజరంగ్ పూనియా, సాక్షి మాలిక్ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌కు ప్రధాని నరెంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, క్రీడామంత్రి అనురాగ్ ఠాకూర్‌లను ట్యాగ్ చేశారు.



రాణించిన రాయుడు


ఢిల్లీతో రంజీ ట్రోఫీ మ్యాచ్

నవతెలంగాణ, హైదరాబాద్ : రంజీ ట్రోఫీ చివరి మ్యాచ్‌లో హైదరాబాద్ ఆకట్టుకునే ప్రదర్శన చేస్తుంది. ఎలైట్ గ్రూప్-బి చివరి రౌండ్ పోరులో ఢిల్లీపై భారీ స్కోరు దిశగా సాగుతుంది. తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన హైదరాబాద్ తొలి రోజు 247/4తో మంచి స్థితిలో నిలిచింది. చందన్ సహని (67, 126 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు)తో కలిసి నాల్గో వికెట్‌కు రోహిత్ రాయుడు (90 నాటౌట్, 197 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్) విలువైన 132 పరుగుల భాగస్వామ్యం నమోదు చేశాడు. రోహిత్ రాయుడు, చందన్ సహని రాణించటంతో ఢిల్లీ బౌలర్లు వికెట్ల వేటలో వెనుకంజ వేశారు. కెప్టెన్ తన్మయ్ (23), నితీశ్ (0) నిరాశపరిచారు. రాహుల్ (41) ఫర్వాలేదనిపించాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి సంతోశ్ గౌడ్ (10 నాటౌట్)తో కలిసి రోహిత్ అజేయంగా నిలిచాడు.

ఇక రంజీ ట్రోఫీ రీ ఎంట్రీలో జడేజాకు వికెట్ దక్కలేదు. తమిళనాడుతో మ్యాచ్‌లో 17 ఓవర్లు సంధించిన జడేజా 36 పరుగులకు ఒక్క వికెట్ కూడా పడగొట్టలేదు. సాయి సుదర్శన్ (45), బాబ అపరాజిత్ (45), బాబ ఇంద్రజిత్ (45 నాటౌట్) రాణించగా తొలి రోజు తమిళనాడు 183/4తో కొనసాగుతోంది.

ఫిబ్రవరి 1న రానున్న ఆసీస్

- భారత్‌తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ



మెల్‌బోర్న్ : బోర్డర్-గవాస్కర్ టెస్టు సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్టు ఫిబ్రవరి 1న భారత పర్యటనకు బయల్దేరనుంది. నాలుగు టెస్టుల సిరీస్ ముంగిట సిడ్నీలో ఆప్షనల్ సన్నాహక శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. శిక్షణ శిబిరం అనంతరం ఆస్ట్రేలియా క్రికెటర్లు నేరుగా భారత్‌కు చేరుకోనున్నారు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో తొలి టెస్టు ఫిబ్రవరి 9 నుంచి నాగ్‌పూర్‌లో ఆరంభం కానుండగా.. రెండో టెస్టు న్యూఢిల్లీ (ఫిబ్రవరి 17), మూడో టెస్టు ధర్మశాల (మార్చి 1), నాల్గో టెస్టు అహ్మదాబాద్ (మార్చి 9)లో జరుగనున్నాయి. ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకునే క్రమంలో భారత్‌కు ఈ నాలుగు టెస్టులు అత్యంత కీలకం. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఇదే చివరి నాలుగు టెస్టుల సిరీస్ కానుంది. తర్వాతి బోర్డర్-గవాస్కర్ సిరీస్ నుంచి ఐదు టెస్టులు ఉండనున్నాయి. టెస్టు సిరీస్ అనంతరం ఆసీస్‌తో భారత్ మూడు వన్డేలు ఆడనుంది. ముంబయి (మార్చి 17), విశాఖపట్నం (మార్చి 19), చెన్నై (మార్చి 22) వన్డేలకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి.

నవచిత్రం


ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది


సుధీర్‌బాబు

సుధీర్ బాబు కథానాయకుడిగా నటించిన తాజా సినిమా 'హంట్'. భవ్య క్రియేషన్స్ పతాకంపై నిర్మాత వి.ఆనంద ప్రసాద్ నిర్మించారు. మహేష్ దర్శకత్వం వహించారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఈనెల 26న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా సుధీర్ బాబు మీడియాతో ముచ్చటించారు.

'ఈ సినిమాలో నేను ఎవరిని 'హంట్' చేస్తున్నాననే సస్పెన్స్ అంతా ఉంటుంది. ప్రతి పాత్రను అనుమానిస్తూ ఉంటాను. ప్రేక్షకులు కూడా నా పాత్రతో పాటు ప్రయాణిస్తూ కొత్త కొత్త విషయాలు తెలుసుకుంటూ ఉంటారు. కబీర్ సింగ్ దుహన్, మైమ్ గోపి... ఇలా చాలా మంది ఉన్నారు. వెరీ ఎంగేజింగ్ థ్రిల్లర్ ఇది. ఇందులో శ్రీకాంత్, భరత్ ఛాయిస్ దర్శకుడు మహేష్‌దే. యాక్టర్ కావాలనుకున్న ప్రతి ఒక్కరూ ఒక్కసారైనా పోలీస్ క్యారెక్టర్ చేయాలనుకుంటారు. అర్జున్ ఎ, బి... నా పాత్రలో రెండు వేరియేషన్స్ చూస్తారు. అలాగే యాక్షన్ సీక్వెన్సులు ఉన్నా ఎంత వరకు ఉండాలో, అంతే ఉంటాయి. సినిమా కోర్ పాయింట్ ఎమోషనే. అయితే : సినిమాలో ప్రేమకథ లేదు. ఫ్రెండ్షిప్ మీద ఎక్కువ ఎమోషన్ ఉంటుంది. గతం మర్చిపోవడానికి ముందు... అర్జున్ ఎ క్యారెక్టర్ ఎలా ఉండాలో క్లియర్‌గా ఉంది. గతం మర్చిపోయిన తర్వాత... అర్జున్ బి క్యారెక్టర్ కొంచెం కష్టం అయ్యింది. మెమరీ లాస్ మీద వచ్చిన 'గజినీ' లాంటి క్యారెక్టర్లకు పోలిక ఉండకూడదని ట్రై చేశాం. అందుకే ఇది ప్రతి హీరో అటెంప్ట్ చేసే స్టోరీ కాదు. నేను ఈ విధంగా చేయడం వాళ్ళు (ఫ్యాన్స్) యాక్సెప్ట్ చేస్తారా? లేదా? అనేది చూడాలని ఉంది. మనం సినిమా ఎంత బాగా చేసినా... రిజల్ట్ మీద చాలా ప్రభావాలు ఉంటాయి. ఒక్క మాటలో చెప్పాలంటే సినిమా మొత్తం రిస్క్ చేశాం. ఇందులో హీరోయిన్ లేదు. మేం అక్కడే రూల్ బ్రేక్ చేశాం. రెండు నిమిషాల్లో కథలోకి వెళ్ళిపోతారు. లాంగ్ యాక్షన్ సీక్వెన్సులు ఉంటాయి. పేపర్ మీద కథ ఉన్నప్పుడు రిస్క్. అయితే, నేను సినిమా చూశా. వందల మంది చూశారు.

మా ఫ్యామిలీ చూశారు. అందరికీ నచ్చింది. ఇప్పుడు ప్రేక్షకులు కొత్త కాన్సెప్ట్, కథలు చూడటానికి సిద్ధంగా ఉన్నారు. సినిమా విజయం మీద నాకు కాన్ఫిడెన్స్ ఉంది. ఈ సినిమాకు కృష్ణగారి రియాక్షన్ తెలుసుకోవాలని అనుకున్నాను. ప్రతిసారీ నా సినిమా విడుదలైనప్పుడు ఆయన ఫోన్ చేయడం లేదంటే ఇంటికి పిలిచి మాట్లాడటం చేసేవారు. ఈ సినిమాకి కూడా ఆయన అప్రిషియేట్ చేస్తారని అనుకున్నాను. ఇప్పుడు ఆయన మన మధ్యలో లేకపోవడంతో వెలితిగా ఉంది' అని అన్నారు.



హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్


షణ్ముఖ ప్రశాంత్

సుహాస్ నటించిన నూతన చిత్రం రైటర్ పద్మభూషణ్. నూతన దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో టీనా శిల్పరాజ్ కథానాయిక.

ఛాయ్ బిస్కెట్ ఫిల్మ్స్, లహరి ఫిల్మ్స్ బ్యానర్స్ పై అనురాగ్ రెడ్డి, శరత్ చంద్ర, చంద్రు మనోహర్ నిర్మించిన ఈ చిత్రాన్ని జి.మనో హర్ సమర్పిస్తున్నారు. ఫిబ్రవరి 3న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న నేపథ్యంలో దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ మీడియాతో మాట్లాడుతూ, 'మాది విజయవాడ. అక్కడే బిటెక్ పూర్తి చేసి హైదరాబాద్ వచ్చాను. హైదరాబాద్ వచ్చాక సినిమా ప్రయత్నాలు మొదలుపెట్టాను. ఇక్కడ కొందరి దగ్గర రాశాను. బాగా రాస్తున్నానని వారు చెప్పే మాట నాకు ధైర్యాన్ని, స్ఫూర్తిని ఇచ్చేది. సుహాస్‌తో షార్ట్ ఫిల్మ్ నుండి పరిచయం. నా మొదటి సినిమా సుహాస్‌తో రావడం అదృష్టం. ఇది ఫ్యామిలీ మూవీ అని మొదటి నుండి చెబుతున్నాం. ఇది మన ఇంట్లో జరిగే కథ. ప్రతి పాత్రలో అల్లరి ఉంటుంది. రైటర్ పద్మభూషణ్ హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఇందులో హీరో పాత్ర పేరు పద్మభూషణ్. తను ఒక రైటర్ కావాలని అనుకుంటాడు. మరి రచయిత అయ్యాడా లేదా తన ప్రయాణం ఎలా సాగింది .. అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

ఇందులో ఆశిష్ విద్యార్థి, రోహిణి, గోపరాజు రమణ ఇలా చాలా మంచి నటులు నటించారు. హీరోయిన్ శిల్పా రాజ్ ఓటీటీ స్టార్. అలాగే గౌరీ ప్రియ చాలా అద్భుతంగా చేశారు. నిర్మాతలు నిర్మాణ పరంగా ఎంతో అద్భుతంగా సహకరించారు. దీంతో మంచి అవుట్ పుట్ వచ్చింది' అని తెలిపారు.

ఆస్కార్ రేసులో నాటు నాటు పాట..

మూడు విభాగాల్లో పోటీ పడుతున్న భారతీయ సినిమాలు

మొత్తం విభాగాల్లో ఆస్కార్ రేసులో అమీతుమీ తేల్చుకునేందుకు పోటీ పడిన భారతీయ సినిమా మూడు విభాగాల్లో స్థానాన్ని సొంతం చేసుకుంది. వీటిల్లో తెలుగు సినిమా 'ఆర్‌ఆర్‌ఆర్'లోని 'నాటు నాటు' పాట బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో స్థానం దక్కించుకోవడం విశేషమైతే, 'లాగాన్' తర్వాత మరో భారతీయ చిత్రం ఆస్కార్‌కి నామినేట్ కావడం మరో విశేషం. అలాగే ఉత్తమ డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో 'ఆల్ దట్ బ్రెత్స్', డాక్యుమెంటరీ షార్ట్ సబ్జెక్ట్ విభాగంలో 'ది ఎలిఫెంట్ విష్పర్స్' నామినేషన్లు సొంతం చేసుకున్నాయి. యావత్ భారతీయ సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన 95వ అకాడమీ అవార్డుల (ఆస్కార్) ఫైనల్ నామినేషన్ల జాబితాను మంగళవారం ఆస్కార్ కమిటీ ప్రకటించింది. వివిధ భాషల నుంచి దాదాపు 300 చిత్రాలు షార్ట్ లిస్ట్ కాగా, వీటిల్లో అత్యుత్తమ ప్రమాణాలను కలిగిన చిత్రాలను ఓటింగ్ ద్వారా ఆస్కార్ సభ్యులు తుది జాబితాకు ఎంపిక చేశారు.


ఎన్టీఆర్, రామ్‌చరణ్ కథానాయకులుగా రాజమౌళి దర్శకత్వం వహించిన చిత్రం 'ఆర్‌ఆర్‌ఆర్'. ఈ చిత్రానికి కీరవాణి సంగీతం అందించారు. ఇప్పటికే ఈ పాటతోపాట ఉత్తమ సంగీత దర్శకుడిగా కీరవాణి 'గోల్డెన్‌గ్లోబ్ అవార్డు', 'ఫిల్మ్ క్రిటిక్స్ ఛాయిస్' అవార్డులను సొంతం చేసుకున్నారు.

ఉత్తమ చిత్రం

అవతార్ : ది వే ఆఫ్ వాటర్, టాప్‌గన్ : మావెరిక్, ఆల్ క్వైట్ ఆన్ ది వెస్ట్రన్ ఫ్రంట్, ది బన్షీస్ ఆఫ్ ఇనిషెరిన్, ఎల్విస్, ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్, ది ఫేబుల్ మ్యాన్స్, టార్, ట్రయాంగిల్ ఆఫ్ సాడ్‌నెస్ వంటి చిత్రాలు పోటీ పడుతున్నాయి.

ఉత్తమ దర్శకుడు

మార్టిన్ మెక్‌డొనాగ్ (ది బన్షీస్ ఆఫ్ ఇనిషెరిన్), డానియెల్ క్వాన్, డానియెల్ స్కీనెర్ట్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్), స్టీవెన్ స్పీల్‌బర్గ్ (ది ఫేబుల్‌మ్యాన్స్), టడ్ ఫీల్డ్ (టార్), రూబెన్ ఆస్టాండ్ (ట్రియాంగిల్ ఆఫ్ సాడ్‌నెస్).

ఉత్తమ నటుడు

ఆస్టిన్ బట్లర్ (ఎల్విస్), కొలిన్ ఫారెల్ (ది బన్షీష్ ఆఫ్ ఇనిషెరిన్), బ్రెండన్ ఫ్రాసెల్ (ది వేల్), పాల్ మెస్కల్ (ఆఫ్టర్‌సన్), బిల్ నిగీ (లివింగ్).

ఉత్తమ నటి

కేట్ బ్లాంచెట్ (టార్), అన్నా దె ఆర్మాస్ (బ్లాండ్), ఆండ్రియా రైజ్‌బరో (టు లెస్లీ), మిషెల్ విలియమ్స్ (ది ఫేబుల్‌మ్యాన్స్), మిషెల్ యో (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్).

ఒరిజినల్ సాంగ్

నాటు నాటు (ఆర్‌ఆర్‌ఆర్), అప్లాజ్ (టెల్ ఇట్ లైక్ ఏ ఉమెన్), హోల్డ్ మై హ్యాండ్ (టాప్‌గన్ : మార్వెరిక్), లిఫ్ట్ మీ అప్ (బ్లాక్ పాంథర్), ది ఈజ్ ఏ లైఫ్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్).

ఉత్తమ సహాయ నటుడు

బ్రెన్డాన్ గ్లెసన్ (ది బన్షీస్ ఆఫ్ ఇనిషెరిన్), బ్రెయిన్ టైరీ హెన్రీ (కాజ్‌వే), జడ్ హిర్చ్ (ది ఫేబుల్ మ్యాన్స్), బేరీ కియోఘాన్ (ది బన్షీస్ ఆఫ్ ఇనిషెరిస్), కి హుయ్ క్వాన్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్).

ఉత్తమ సహాయనటి

ఆంజెలా బాస్సెట్ (బ్లాక్ పాంథర్ : వకండ ఫరెవర్), హాంగ్ చ్యూ (ది వేల్), కెర్రీ కాండన్ (ది బన్షీస్ ఆఫ్ ఇనిషెరిన్), జామీలీ కర్టిస్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్), స్టెఫానీ (ఎవ్రీ థింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్).

అత్యధికంగా 11 నామినేషన్లు దక్కించుకున్న ఎవ్రీ థింగ్ ఎవ్రీ వేర్ ఆల్ ఎట్ వన్స్

95వ అకాడమీ అవార్డుల్లో ఈ ఏడాది అత్యధికంగా 11 నామినేషన్లను దక్కించుకుని 'ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్' చిత్రం ప్రథమ స్థానంలో నిలిచింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ స్క్రీన్‌ప్లే, ఉత్తమ నటి, ఉత్తమ ఎడిటర్, బెస్ట్ ఒరిజినల్ సాంగ్, ఉత్తమ సహాయ నటుడు, ఉత్తమ సహాయ నటి (ఇద్దరు), బెస్ట్ కాస్ట్యూమ్స్ విభాగాల్లో ఈ సినిమా తుది జాబితాలో చోటు సొంతం చేసుకుని సత్తా చాటింది. దీని తర్వాత ది బన్షీస్ ఆఫ ఇనిషిరిన్, ది ఫేబుల్ మ్యాన్స్, టాప్ గన్, టార్, బ్లాక్‌పాంథర్ తదితర చిత్రాలు సైతం చెప్పుకోదగ్గ నామినేషన్లతో బరిలో అమీతుమీ తేల్చుకోబోతున్నాయి. మార్చి 12 (భారతీయ కాలమానం ప్రకారం మార్చి 13)న లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగే వేడుకలో విజేతలకు ఈ ప్రతిష్టాత్మక ఆస్కార్ పురస్కారాలను అందజేయనున్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.